ప్రభాత
# నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | TGTEL/25/A0100 | వాస్తవాలే వార్తలుగా..

20.6.2025 శుక్రవారం Friday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 22 | పేజీలు : 8 Pages : 8 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana






### మూడు రాష్ట్రాల్లో రెండు రోజుల పర్యటన

ప్రధాని పర్యటన షెడ్యూల్ ఖరారు
21న విశాఖలో అంతర్జాతీయ యోగాకు హాజరు

03



# బనకచర్ల ప్రాజెక్టు చట్ట విరుద్ధం

## రాష్ట్ర ప్రయోజనాల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడబోం

- రాష్ట్ర ప్రయోజనాల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడబోం
- తెలంగాణ ప్రయోజనాలకు విరుద్ధంగా ప్రాజెక్టు ప్రతిపాదన
- జీడబ్ల్యూడీటీ, పునర్విభజన చట్టం ఉల్లంఘనకు పాల్పడుతోన్న ఏపీ
- గోదావరిలో 1000, కృష్ణాలో 500 టీఎంసీల జలాల వినియోగానికి బ్లాంకెట్ ఎన్‌వోసీ ఇవ్వండి
- పాలమూరు, రంగారెడ్డి, సమ్మక్క సారక్క, తుమ్మిడిహెట్టి ప్రాజెక్టులకు అన్ని అనుమతులు ఇవ్వండి
- జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వినతి



### మెట్రో రెండోదశకు అనుమతించండి

02

- హైదరాబాద్ ట్రాఫిక్ సమస్యకు ఇదే పరిష్కారం
- 76.4 కిలోమీటర్ల పొడవైన మెట్రో ఫేజ్-2 డిపిఆర్ అందించాం
- కేంద్రమంత్రి ఖట్టర్‌తో భేటీలో సిఎం రేవంత్ రెడ్డి వినతి
- బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్‌తోనూ చర్చలు

### బేసిన్ల మీద అవగాహన లేకుంటే ఎలా

- దేవాదుల ఏ బేసిన్ కింద ఉందో కూడా తెలీదా
- బనకచర్లపై పక్కదోవ పట్టించేలా మాట్లాడుతారా
- సీఎం తీరుపై మండిపడ్డ హరీష్ రావు



**హైదరాబాద్,జూన్ 19 :** ఆంధ్రా జల దోపిడీని అడ్డుకుని.. తెలంగాణ పొలాలకు నీళ్లు పారియ్యమని, అక్రమ ప్రాజెక్టును ఆపమని అడిగితే.. అది చేతగాక అడ్డుఅదుపు లేకుండా అబద్దాల ప్రవాహాన్ని నిన్న సీఎం పారించే ప్రయత్నం చేశారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. అసలు విషయం

మిగతా 2 లో



### భారత్, పాక్ కాల్పుల విరమణలో నా జోక్యం లేదు

మోడీ వ్యాఖ్యలతో ట్రంప్ యూ టర్న్

04



03

### సెల్‌ఫోన్ వ్యవహారంపై పట్టుదలగా ఏసీబీ

- సెల్‌ఫోన్ ఇవ్వాల్సిందేనంటున్న ఏసీబీ
- కుదరదంటున్న మాజీమంత్రి కేటీఆర్



03

### వేగంగా రైతు భరోసా నిధుల బదిలీ

రైతు ఖాతాల్లో నేరుగా నగదు జమ

62.47 లక్షల మంది రైతుల ఖాతాల్లో నిధులు

### నిధులు జమ కాకుంటే అధికారులను కలవండి

రైతులకు మంత్రి తుమ్మల సూచన



అర్హత ఉండి.. బ్యాంకు అంకౌట్లలో డబ్బులు పడని రైతులు స్థానిక వ్యవసాయ అధికారులను సంప్రదించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు.



### జస్టిస్ వర్మ నివాసంలో నోట్ల కట్టలు

నిజమేనని తేల్చిన ముగ్గురు సభ్యుల ప్యానెల్

.. వివరాలు 4లో



### నాలుగోసారి సిట్ ముందుకు ప్రభాకర్ రావు

ట్యాపింగ్ సమాచారం ఆధారంగా వరుస ప్రశ్నలు

.. వివరాలు 4లో



03

### ఎల్బీ స్టేడియంలో నేడు యోగా

ఏర్పాట్లను పరిశీలించిన కిషన్ రెడ్డి

అంతర్జాతీయ యోగా దినోత్సవం-2025ను పురస్కరించుకుని ఎల్బీ స్టేడియంలో ఉక్కు మరియు బొగ్గు, గనుల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 5:30 గంటలకు ప్రారంభమయ్యే 24 గంటల కౌంట్‌డౌన్ వేడుకలకు భారీ ఏర్పాట్లు సాగుతున్నాయి.



03

### కేబినేట్ నిర్ణయించకుండా పనులు చేపడతారా

రేవంత్ రెడ్డికి ఈ విషయం తెలియదా


- కాళేశ్వరం కూడా కేబినేట్ నిర్ణయం మేరకే జరిగింది
- ప్రాజెక్టులు కట్టడం వేరు..అవినీతి చోటు చేసుకోవడం వేరు
- అందుకే కాళేశ్వరం అవినీతిపై సిబిఐ విచారణను కోరుతున్నాం
- సీఎం రేవంత్ వ్యాఖ్యలపై ఎంపీ ఈటెల రాజేందర్ వ్యాఖ్య

### చైల్డ్ పోర్న్ వీడియోలు డౌన్‌లోడ్

ఐపి అడ్రస్‌ల ఆధారంగా నిందితుల అరెస్ట్

చైల్డ్ పోర్న్ వీడియోలు డౌన్‌లోడ్ చేసి సామాజిక మాధ్యమాల్లో షేర్ చేస్తోన్న పలువురిని సైబర్ సెక్యూరిటీ బ్యూరో పోలీసులు అరెస్ట్ చేశారు.

03



నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలు...



# బేసిన్ల మీద అవగాహన లేకుంటే ఎలా

మొదటి పేజీ తరువాయి

మాట్లాడకుండా.. విషయాన్ని పక్కదోవ పట్టించారు. మా ఎంపీ రవిచంద్ర బాగా ఆర్గ్యూ చేశారు. బనచకర్ల ప్రాజెక్టును ఆపేందుకు ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా సహకరిస్తుంది. దీన్ని గాంధీ భవన్‌గా, రాజకీయ వేదికగా మార్చకు. అసెంబ్లీ ఏర్పాటు చేసి ఏకగ్రీవ తీర్మానం చేయ్. అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లు అని మా ఎంపీ స్పష్టంగా చెప్తే సీఎం మాత్రం రాజకీయ వేదికగా మార్చారు అని హరీశ్‌రావు మండిపడ్డారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సెటైర్లు వేశారు. బహుషా బ్యాగుల మీద ఉన్న నాలెడ్జ్.. బేసిన్ల మీద లేదని రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు విమర్శించారు. బేసిన్ల మీద బేసిక్ నాలెడ్జ్ లేకుండా మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. గోదావరి–బనకచర్ల ప్రాజెక్టు మీద నిన్న రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు రాష్ట్ర ప్రజలు చూశారు. గత కొతకాలంగా బనకచర్లను అడ్డుకోండని మేం మాట్లాడితే.. బొడిగుండుకు, మోకాలికి ముడిపెట్టినట్టుగా నిన్న రేవంత్ రెడ్డి మాట్లాడారు. అసలు విషయాన్ని పక్కనపెట్టి సొల్లు వాగుడు వాగారు ముఖ్యమంత్రి. బేసిన్ల గురించి బేసిక్ నాలెడ్జ్ లేకుండా మాట్లాడారు. ఆయనకు బహుషా బ్యాగుల మీద మంచి నాలెడ్జ్ ఉన్నట్టుంది కానీ బేసిన్ల మీద నాలెడ్జ్ లేదని నిన్నటి పీపీటీతో స్పష్టమైపోయింది. పీపీటీ పెట్టి మరి రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి తమ అజ్ఞానాన్ని బయటపెట్టుకున్నారు. దీంతో రాష్ట్రం పరువు పోయింది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి కనీసం బేసిక్ నాలెడ్జ్ లేకుండా ఉంటారా..? అని రాష్ట్ర ప్రజలు నవ్వుకునే పరిస్థితి ఏర్పడింది. సీఎం ఇంత అజ్ఞానంగా ఉంటాడా..? అని దేశం ముందు పరువు పోయే పరిస్థితి వచ్చింది. సీఎంకు, ఉత్తమ్‌కు కనీస జ్ఞానం లేకపోవడం ఈ రాష్ట్రానికి పట్టిన దౌర్భాగ్యం. రేవంత్ రెడ్డి అంతులేనటువంటి అజ్ఞానంతో, మూర్తీభవించిన మూర్ఖత్వంతో నిన్న మాట్లాడారు. విషాదం ఏంటంటే.. దేవాదుల ఏ బేసిన్‌లో ఉందని రేవంత్ రెడ్డి అడుగుతాడు. దేవాదుల ఏ బేసిన్‌లో ఉందో తెలియదు.. బనకచర్ల ఏ బేసిన్‌లో కడుతున్నారో ఆయనకు తెలియదు. అసలు సీఎం రేవంత్ ఏం చేస్తున్నట్లు.? బనకచర్ల మీద ఏపీ ఆరు నెలల నుంచి పని చేస్తూ.. కేంద్ర ఆర్థిక మంత్రికి ఉత్తరాలు రాస్తూ.. కేంద్ర జలవనరుల శాఖ మంత్రిని కలుస్తూ ముందుకు పోతుంటే.. సీఎం అమాయకంగా బనకచర్ల ఏ బేసిన్‌లో ఉంది అని అడుగుతున్నాడు. దీని బట్టి తెలంగాణ సాగునీటి ప్రాజెక్టుల విషయంలో రేవంత్ రెడ్డికి ఉన్న చిత్తశుద్ధి ఏంటో అర్థమైపోతోంది అని హరీశ్‌రావు అన్నారు. ÷శివంత్ రెడ్డి లాగా నేను విజ్ఞతను పొగొట్టుకునే వ్యక్తిని కాదు. రేవంత్ రెడ్డి కుసంస్కారి. సంస్కారం లేని వ్యక్తి. మాట్లాడితే సొల్లు.. ఎదుటి వారిమీద బురద జల్లడం, నోటికొచ్చినట్టు వదరుబోతు తనంతో మాట్లాడడం. మాకేమో కొన్ని ఎథిక్స్ ఉన్నాయి. క్యారెక్టర్‌తో ఉన్నాం. ఉద్యమాలు, పోరాటాల నుంచి వచ్చినోళ్లం.. నీలాగా అడ్డమైన తొక్కుళ్లు తొక్కుకుంటూ వచ్చినోళ్లం కాదు. ఈయనకు బేసిక్స్ తెలియవు.. బేసిన్స్ తెలియవు అని నేను ఉట్టిగా అనలేదు. దేవాదుల ఏ బేసిన్‌లో ఉందని సామాన్య రైతును అడిగినా, స్కూల్ పిల్లగాడిని అడిగినా.. గోదావరి మీద కట్టింద్రు అని చెప్తరు. సీఎం రేవంత్‌కు దాని మీద జ్ఞానం లేకపోవడం శోచనీయం. రేవంత్ రెడ్డి తెలుసుకోవాల్సింది ఏందంటే.. బూతులు తెలుసుకున్నంత సులువు కాదు.. బేసిన్ల గురించి తెలుసుకోవడం. బూతులు మాట్లాడినంత సులువు కాదు.. బేసిన్ల గురించి అర్థం చేసుకోవడం రేవంత్ రెడ్డి గారు. నీ చిల్లర రాజకీయాలతో నీ అజ్ఞానాన్ని బయట పెట్టుకుని రాష్ట్రం పరువు తీశావు అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు.

# నాలుగోసారి సిట్ ముందుకు ప్రభాకర్ రావు

## ట్యాపింగ్ సమాచారం ఆధారంగా వరుస ప్రశ్నలు



**హైదరాబాద్,జూన్ 19 :** ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు సిట్ ముందు విచారణకు హాజరయ్యారు. నాలుగోసారి ప్రభాకర్ రావును సిట్ అధికారులు ప్రశ్నిస్తున్నారు. 2023 నవంబర్ 15న 600 మంది ఫోన్లు ట్యాప్‌పై ప్రభాకర్ రావును సిట్ ఆఫీసర్లు విచారించారు. ఇప్పటి వరకు ఎవరెవరి ఫోన్లు ట్యాప్ జరిగిందనే దానిపై ప్రణీత్ రావు, తిరుపతన్న, భుజంగరావు, రాధాకిషన్‌రావు ఇచ్చిన స్టేట్‌మెంట్లపై సుదీర్ఘంగా మూడు సార్లు విచారణ జరిపి ప్రభాకర్ రావు స్టేట్‌మెంట్‌ను సిట్ అధికారులు రికార్డు చేశారు. నాలుగో సారి విచారణలో భాగంగా వ్యక్తిగతంగా చేసిన ట్యాపింగ్ వ్యవహారంపై విచారణ జరుపనున్నట్లు తెలుస్తోంది. ఇందులో ప్రధానంగా 2023, నవంబర్ 15న ఏకంగా 600 మంది ఫోన్లు ట్యాప్ అయ్యాయి. వీరి ఫోన్ ట్యాప్‌కు సంబంధించి కచ్చితంగా నిబంధనలకు విరుద్ధంగా నడిచిందని గుర్తించిన సిట్.. దీనిపై ప్రభాకర్ రావును ప్రశ్నిస్తున్నారు. మావోయిస్టుల సానుభూతిపరుల పేరుతో రాజకీయ నేతలు ఫోన్లు ట్యాపింగ్ జరిగినట్లు సిట్ గుర్తించింది. టెలికాం సర్వీస్ నుంచి సిట్ బృందం కీలక సమాచారాన్ని సేకరించింది. పదవీ విరమణ పొందిన తరువాత ప్రభాకర్ రావు ఓఎస్డీగా ఉన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఫోన్ లీగల్ ఇంటర్ ఇంటర్ సెప్షన్‌కు డిజిగ్నెటెడ్ అథారిటీగా నియమించడంపై సిట్ విచారణ చేస్తోంది. డిజిగ్నెటెడ్ అథారిటీ హోదాలో 7 రోజులు మాత్రమే అనుమానిత ఫోన్‌లు నిఘా పెట్టాల్సి ఉంటుంది. అయితే చట్ట విరుద్ధంగా గడువు ముగిసిన ఫోన్స్‌పై నిఘా, ట్యాపింగ్‌కు పాల్పడినట్లు సిట్ అధికారులు గుర్తించారు. ఏడు రోజులు తరువాత అనుమతి ఫోన్స్‌పై నిఘా పెట్టాలంటే రివ్యూ కమిటీ అనుమతి ఉండాల్సి ఉంది.

**8గంటలపాటు ప్రభాకర్ రావు విచారణ**

ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడు, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావును జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో సిట్ బృందం నాలుగో సారి సుదీర్ఘంగా ప్రశ్నించింది. ఎవరెవరి ఫోన్లు ఎందుకు ట్యాప్ చేశారన్నదానిపై కూపీ లాగారు. అయితే ప్రభాకర్ రావు సరైన సమాధానం ఇవ్వలేదని తెలుస్తోంది. దాదాపు 8 గంటలుగా ఆయన్ను సిట్ అధికారులు విచారించారు. ప్రధానంగా టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్‌తో పాటు అధికార ప్రతినిధి జైపాల్‌రెడ్డి, మరికొందరు రాజకీయ నేతలు ఇచ్చిన వాంగ్మూలాల ఆధారంగా ప్రభాకర్‌రావును పశ్చిమ మండలం డీసీపీ విజయ్‌కుమార్ లోతుగా ప్రశ్నించారు. 618 మంది ఫోన్లను ప్రభాకర్‌రావు బృందం ట్యాప్ చేసినట్టు ఇప్పటికే సిట్ గుర్తించింది. బాధితులను పిలిపించి వారి వాంగ్మూలాలను పోలీసులు నమోదు చేస్తున్నారు. వారిచ్చిన వాంగ్మూలాల ఆధారంగానే సిట్ అధికారులు ప్రభాకర్‌రావును ప్రశ్నించినట్టు సమాచారం. మరో వైపు నిన్న ప్రణీత్‌రావును కూడా సుదీర్ఘంగా ప్రశ్నించిన అధికారులు అతని వాంగ్మూలం ఆధారంగా కూడా ప్రభాకర్‌రావును విచారించినట్టు తెలుస్తోంది. ప్రణీత్‌రావుకు ప్రభాకర్‌రావు ఇచ్చిన ఆదేశాలేంటి? ఎంత మంది ఫోన్లు ట్యాపింగ్ చేయాలని చెప్పారు, ఎవరి ఆదేశాలతో ట్యాపింగ్ వ్యవహారం మొత్తం కొనసాగింది? అనే కోణాల్లో విచారణ సాగింది.

# బనకచర్ల చట్ట విరుద్ధం

**రాష్ట్ర ప్రయోజనాల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడబోం**

**జీడబ్ల్యూడీటీ, పునర్విభజన చట్టం ఉల్లంఘనకు పాల్పడుతోన్న ఏపీ**

**గోదావరిలో 1000, కృష్ణాలో 500 టీఎంసీల జలాల వినియోగానికి బ్లాంకెట్ ఎన్‌వోసీ ఇవ్వండి**

**పాలమూరు, రంగారెడ్డి, సమ్మ క్క, సారక్క, తుమ్మిడిహెట్టి ప్రాజెక్టులకు అన్ని అనుమతులు ఇవ్వండి**

**మూసీ పునరుజ్జీవనానికి నిధులు కేటాయించండి**

**జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వినతి**



న్యూ ఢిల్లీ: తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదిస్తు న్న గోదావరి–బనకచర్ల ప్రాజెక్టు ప్రీ ఫీజుబిలిటీ రిపోర్ట్‌ను తిరస్కరించా లని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్ కు ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. బనకచర్ల ప్రాజెక్టు విషయంలో గో దావరి జల వివాదాల ట్రైబ్యునల్ 1980 (జీడబ్ల్యూడీటీ), ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం–2014లకు వి రుద్ధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని కేంద్ర మంత్రికి వారు తెలియజేశారు. ఢిల్లీలోని శ్రమశక్తి భవన్‌లో జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్, ఆ శాఖ కార్యదర్శి దేబశ్రీ ము ఖర్జీ, ఇతర ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, మం త్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం సమావేశమయ్యారు. బనకచర్ల ప్రాజెక్టు అనుమతుల వి షయంలో కేంద్ర ఆర్థిక శాఖ, పర్యా వరణ శాఖ వ్యవహరిస్తున్న తీరుతో తెలంగాణ ప్రజలు, రైతుల్లో ఆందోళ నలు నెలకొన్నాయని కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. గోదావరి వరద జలాల ఆధారంగా బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదిస్తున్నామని ఏపీ చెబుతోందని, జీడబ్ల్యూడీటీ– 198 0లో వరద జలాలు, మిగులు జలా ల ప్రస్తావనే లేదన్నారు. 2014 ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ఏ రా ష్ట్రంలోనైనా నూతన ప్రాజెక్ట్ నిర్మిం చాలనుకుంటే ముందు ఆ నదీ యా జమాన్య బోర్డు, కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ), జల్‌శక్తి మంత్రి అ ధ్య క్షతన రాష్ట్రాల ముఖ్యమంత్రులు సభ్యులుగా ఉండే ఎపెక్స్ కౌన్సి ల్‌లో చర్చించి అనుమతి పొందాల ని బనకచర్ల విషయంలో ఏపీ వీట న్నింటిని ఉల్లంఘిస్తోందని కేంద్ర మంత్రికి తెలియజేశారు. బనకచర్ల విషయంలో ఏ నిబంధనలు పా టించని ఆంధ్రప్రదేశ్ వరద జలాల ఆధారంగా ప్రాజెక్ట్ చేపడుతున్నా మని చెబుతుండడం తీవ్ర అభ్యంతరకరమని జల్ శక్తి మంత్రితో సీ ఎం పేర్కొన్నారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం, జల్‌శక్తి మంత్రిత్వ శాఖ తక్షణమే జోక్యం చేసుకొని బ నకచర్ల ప్రాజెక్ట్ ముందుకెళ్లకుండా చూడాలని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉ త్తమ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. సీడబ్ల్యూసీ పరిధిలోని సాంకేతిక సలహా మండలి నుంచి అనుమతు లు పొందకుండానే వరద జలాల పేరుతో పోలవరం కింద పురుషోత్త పట్నం, వెంకటనగరం, పట్టిసీమ, చింతలపూడి ఎత్తిపోతల పథకాల ను ఏపీ చేపట్టిందని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలియజేశారు. జీడబ్ల్యూడీ టీ–1980 నిబంధనల ప్రకారం పోల వరం డిజైన్లు మార్పు చేసిందని, పర్యావరణ అనుమతులకు విరుద్ధం గా పనులు చేపడుతోందని, తాము అభ్యంతరాలు లేవనెత్తినా పనులు మాత్రం కొనసాగిస్తూనే ఉందని కేం ద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు సీఎం వి వరించారు. జాతీయప్రాజెక్టు అయి న పోలవరం విషయంలో ఎటువం టి నిబంధనలు ఉల్లంఘించకుండా కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. గోదా వరిలో వరద జలాలున్నాయని ని జంగా ఏపీ భావిస్తుంటే పోలవ రం–బనకచర్లకు బదులు కేంద్రం నిధులు ఇచ్చే ఇచ్చంపల్లి–నాగార్జున సాగర్ అనుసంధానం ద్వారా పె న్నా బేసిన్‌కు నీళ్లు తీసుకెళ్లే విష యంలో చర్చకు తాము సిద్ధమని కేంద్ర మంత్రికి సీఎం, రాష్ట్ర మంత్రి తెలిపారు. కృష్ణా జల వివాదాల ట్రైబ్యునల్–2 తీర్పు త్వరగా వెలు వడేలా చూడాలని కేంద్ర మంత్రికి సీ ఎం, రాష్ట్ర మంత్రి విజ్ఞప్తి చేశారు. తె లంగాణ ప్రయోజనాల విషయంలో తాము ఎట్టిపరిస్థితుల్లోనూ రాజీ ప డబోమని, అన్ని వేదికల ద్వారా స మస్యలు సామరస్యపూర్వకంగా పరిష్కారానికి ప్రయత్నిస్తామని సీ ఎం కేంద్ర మంత్రి పాటిల్ కు తెలియజేశారు. కేంద్ర స్పందన అను కూలంగా లేకపోతే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని కేంద్ర మంత్రికి సీ ఎం స్పష్టం చేశారు. 1500 టీఎంసీలకు వాడుకునే లా అనుమతులివ్వండి .. తెలం గాణకు గోదావరి నదిలో 1000 టీ ఎంసీలు, కృష్ణా నదిలో 500 టీఎం సీలు మె–ుత్తంగా 1500 టీఎంసీల నీ టి వినియోగానికి కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వ శాఖ, ఆంధ్రప్రదేశ్ నిర భ్యంతర పత్రం (ఎన్‌వోసీ) జారీ చే యాలని, దానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపాలని జల్ శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రే వంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. 1500 టీఎంసీల నీటితో కోటిన్నర ఎకరాలకు నీరు అందుతుందని, ఆ తర్వాత ఏ పీ చేప్టటే ప్రాజెక్టుల అనుమతుల ప్రక్రియను పరిశీలిస్తే తమకు ఎటు వంటి అభ్యంతరం లేదన్నారు. ఆం ధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న ప్రా జెక్టులకు అనుమతుల ప్రక్రియలో సత్వరం స్పందిస్తూ తెలంగాణ ప్రా జెక్టుల విషయంలో మాత్రం అలస త్వం ప్రదర్శించడం తగదని జల్ శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో సీఎం రే వంత్ రెడ్డి అన్నారు. ఈ వైఖరితో ఇరు రాష్ట్రాల మధ్య పలు అపోహ లు, ఇబ్బందికర పరిస్థితులు తలెత్తుతున్నాయన్నారు. పాలమూరు రంగారెడ్డి, సమ్మక్క–సారక్క, తు మ్మిడిహెట్టి ప్రాజెక్టులకు నీటి కేటాయింపులతో పాటు అన్ని రకాల అ నుమతులు వెంటనే మంజూరు చే యాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. గంగా, యమునా నదుల ప్రక్షాళన కు నిధులిచ్చినట్లే మూసీ పునరుజ్జీ వనానికి నిధులు కేటాయించాలని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రితో సమావేశం అనంతరం రా ష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వి లేకరులతో మాట్లాడారు. సుదీ ర్ఘం గా సాగిన సమావేశంలో తమ విజ్ఞ ప్తులకు కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని వెల్లడించారు. బనక చర్లకు సంబంధించిన డీపీఆర్ తమ కు అందలేదని కేంద్ర మంత్రి తెలిపా రని, త్వరలోనే ఎపెక్స్ కౌన్సిల్ స మావేశం నిర్వహిస్తామని హామీ ఇ చ్చారని రాష్ట్ర మంత్రి ఉత్తమ్ తెలి పారు. సమావేశంలో రాష్ట్ర ప్రభు త్వ నీటి పారుదల శాఖ సలహా దారు ఆదిత్యనాథ్ దాస్, ముఖ్య మంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్, రాష్ట్ర నీటి పారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, కేంద్ర ప్రాయోజిత ప్రాజెక్టుల సమ న్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉ ప్పల్ తదితరులు పాల్గొన్నారు.

# మెట్రో రెండోదశకు అనుమతించండి

**హైదరాబాద్ ట్రాఫిక్ సమస్యకు ఇదే పరిష్కారం**

**76.4 కిలోమీటర్ల పొడవైన మెట్రో ఫేజ్-2 డిపిఆర్ అందించాం**

**కేంద్రమంత్రి ఖట్టర్‌తో భేటీలో సిఎం రేవంత్ రెడ్డి వినతి**


**బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్‌తోనూ చర్చలు**

**న్యూఢిల్లీ,జూన్19 :** మెట్రో రెండోదశకు వెంటనే అనుమతులు ఇవ్వాలని సిఎం రేవంత్ రెడ్డి కేంద్రాన్ని కోరారు. ఢిల్లీలో కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ తో ఆయన నివాసంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు సమావేశం అయ్యారు. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరంలో 76.4 కిలోమీటర్ల పొడవైన మెట్రో ఫేజ్–2 అవసరం ఎంతో ఉందని కేంద్ర మంత్రికి దృష్టికి తీసుకెళ్లారు సీఎం. రూ.24,269 కోట్ల విలువైన ఈ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వంతో కలిసి ఉమ్మడి ప్రాజెక్టుగా చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని వివరించారు. మెట్రో ఫేజ్–2 సాకారమైతే నగరంలో రాకపోకలు వేగంగా కొనసాగడంతో పాటు రహదారులపై రద్దీ కూడా తగ్గుతుందని వెల్లడించారు. అలాగే, సుస్థిరాభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని కేంద్ర మంత్రి ఖట్టర్ కు సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఇక, పట్టణ వ్యవహారాల శాఖ సూచన మేరకు అవసరమైన సవరణలు చేసి ప్రాజెక్టు డీపీఆర్ సమర్పించిన విషయాన్ని కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ కి సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చినట్లు గుర్తు చేశారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్–ఎఎ ఆవశ్యకతను దృష్టిలో పెట్టుకుని ఇతర శాఖల నుంచి అవసరమైన అనుమతులు ఇప్పించాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎంపీలు మల్లు రవి, రఘువీర్ రెడ్డి, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపి జితేందర్ రెడ్డి, మెట్రో ఎండీ ఎన్‌వీఎస్ రెడ్డి, కేంద్ర ప్రాయోజిత ప్రాజెక్టుల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుంటే బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్‌తో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్ భేటీ అయ్యారు. గంటపాటు వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ 2వ వార్షికోత్సవం సందర్భంగా ఆవిష్కరించే 'తెలంగాణ రైజింగ్ 2027' కార్యక్రమం వివరాలను సీఎం టోనీ బ్లెయిర్‌కు అందించారు. రైతులు, యువత, మహిళలు ఇలా అన్ని వర్గాల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి, మానవ అభివృద్ధి సూచికల మెరుగుదలకు ఇస్తున్న ప్రాధాన్యతను వివరించారు. కోర్ అర్బన్, పెరి–అర్బన్, గ్రామీణ మండలలాతో మైక్రోప్లానింగ్‌కి సంబంధించిన విషయాలను టోనీతో పంచుకున్నారు. అనంతరం టోనీ బ్లెయిర్ మాట్లాడుతూ.. అభివృద్ధి అజెండా స్థిరత్వ సూత్రాల ద్వారానే సాధించవచ్చన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీ, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ వంటి అంశాలపై టోనీ లబెయిర్ ప్రత్యేక ఆసక్తి కనబరిచారని సీఎం కార్యాలయం పేర్కొంది. తెలంగాణ రైజింగ్ విజన్ డెవలప్‌మెంట్ అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం, టోనీ లబెయిర్ ఇన్‌స్టిట్యూట్ మధ్య అవగాహన ఒప్పందం కుదిరినట్లు ప్రకటించింది.



# వృధా నీటి వినయోగంపై ఎందుకీ రాద్ధాంతం

**కాళేశ్వరానికి నేనెప్పడైనా అడ్డుపడ్డానా : ఎపి సిఎం చంద్రబాబు నాయుడు**



**అమరావతి :** సముద్రంలో కలిసే వృధా నీటి వాడకంపై సమస్య సృష్టించడం ఎంత వరకు సమంజసమని ఏపీ సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. బనకచర్లపై తెలంగాణ వివాదం చేయడం సరికాదని అన్నారు. అమరావతిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గోదావరి నీళ్లను ఇరు రాష్ట్రాలు వాడుకుంటున్నాయని, పోలవరం తప్ప మిగతావన్నీ అనుమతి రాని ప్రాజెక్టులేనని చెప్పారు.'మనం మనం కొట్లాడుకుంటే ఎవరికి లాభం? తెలంగాణపై ఎప్పుడైనా గొడవ పడ్డానా? కృష్ణాలో తక్కువ నీటిపై గొడవ పడితే లాభం లేదు. కొత్త ట్రైబ్యునల్ వచ్చాక కేటాయింపుల మేరకు ముందుకెళ్లాలి. ఏపీ, తెలంగాణ ఎవరి శక్తి మేరకు వాళ్లు ప్రాజెక్టులు కట్టుకుందాం. ఎవరూ ఎవరిపైనా పోరాడాల్సిన అవసరం లేదు. కూర్చుని మాట్లాడుకుంటే సమస్యలు పరిష్కారమవుతాయని సూచించారు. గోదావరిలో నీళ్లు పుష్కలంగా ఉన్నాయి. కృష్ణానదిలో మాత్రమే నీళ్లు తక్కువగా ఉన్నాయి. కొత్త అథారిటీ ఎలా కేటాయిస్తే అలా తీసుకుందాం. కాళేశ్వరం ప్రాజెక్టుకు నేను ఎప్పుడూ అభ్యంతరం చెప్పలేదని చంద్రబాబు అన్నారు. వృధా నీటి విషయంలో గొడవ పడడం ద్వారా ప్రయోజనాలు ఉండవన్నారు.

**CHANGE OF NAME**

I, BARROLLA ANURADHA W/O B RAJESH, H.No. 1-7-147/A1/3, HANUMAN NAGAR, METPALLY Town & Mdl. JAGITYAL Dist. TG. - 505325. I have changed my name as **BAIRI ANURADHA** for all purposes

(NS_ 18820)

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం 20 జూన్ 2025 హైదరాబాద్


# సెల్‌ఫోన్ వ్యవహారంపై పట్టుదలగా ఏసీబీ

## సెల్‌ఫోన్ ఇవ్వాల్సిందే అంటున్న ఏసీబీ

## కుదరదంటున్న మాజీ మంత్రి కేటీఆర్




**హైదరాబాద్,జూన్19 :** ఫార్ములా ఈ కార్ రేస్ కేసు ఇప్పుడు సెల్ ఫోన్ చుట్టూనే తిరుగుతుంది.. కేటీఆర్ సెల్‌ఫోనే ఏసీబీ అధికారులకు కీలకంగా మారింది.. సెల్‌ఫోను ఇచ్చేది లేదని కేటీఆర్ ఏసీబీకి కరాకండిగా తేల్చి చెప్పారు.. గతంలో వాడిన సెల్ ఫోను ఇప్పుడు తన దగ్గర లేదని, ఇప్పుడు కొత్త ఫోన్ వాడుతున్నానని చెప్పారు.. ఇందుకు సంబంధించి లిఖిత పుర్వకంగా ఏసీబీ అధికారులకు కేటీఆర్ సమాధానం పంపాడు.. అయితే ఫోన్ ఇవ్వకపోతే తదుపరి చర్యలకు తాము సిద్ధమని ఏసీబీ అధికారులు అంటున్నారు.. ఎలాంటి చర్యలు తీసుకుంటారనీ ఏసీబీ మాత్రం చెప్పడం లేదు. మరోవైపు వ్యక్తిగత గోప్యత భంగం కలిగించే విధంగా ఫోన్ అడగడం చట్ట వ్యతిరేకమని కేటీఆర్ వాదిస్తున్నాడు.. సెల్ ఫోనుకు సంబంధించిన వ్యవహారంలో సుప్రీంకోర్టు తీర్పులు ఉన్నాయని, దాని ప్రకారం ఎవరు కూడా వ్యక్తిగత సమాచారం సెల్ఫోన్ లాంటివి అడగవద్దని అంటున్నారు.. అంతే కాదు.. అసలు తన సెల్ ఫోన్ ఏసీబీ వాళ్లకు ఎందుకు అవసరం ఉందో అనే విషయాన్ని చెప్పడం లేదని అంటున్నారు.. దానికి తోడు తన సెల్ ఫోన్‌తో వాళ్లకు ఏమీ పని అని ప్రశ్నిస్తున్నారు.. ఏది ఏమైనా తాను మాత్రం సెల్ఫోన్ ఇచ్చేది లేదని అంటూనే, మరొకవైపు ఈ ఏడాది నుంచి తాను కొత్త సెల్ ఫోన్ వాడుతున్నట్లు తెలిపారు.. 2021-2023 మధ్యకాలంలో కేటీఆర్ వాడిన సెల్ఫోన్ ఇవ్వాలని ఏసీబీ అధికారులు ఆదేశించారు.. అయితే ఆ కాలంలో వాడిన సెల్ ఫోన్ తన దగ్గర లేదని ఇప్పుడు కొత్త సెల్ ఫోన్ వాడుతున్నానని చెప్పారు.. సెల్ ఫోన్ ఇవ్వడానికి అసలు కేటీఆర్ ఎందుకు వెనుక ముందు ఆడుతున్నాడో అర్థం కావడం లేదని ఏసీబీ అధికారులు చెప్తున్నారు.. సెల్ఫోన్ ఇస్తే తమకు కావాల్సిన సమాచారాన్ని తీసుకుంటామని వాళ్లు వాదిస్తున్నారు..ఫార్ములా ఈ కార్ రేస్ సంబంధించిన వ్యవహారాలు అన్నీ కూడా విచారించాలంటే సెల్ ఫోను ఒక సాక్ష్యంగా తమకు ఉపయోగపడుతుందని తప్పనిసరిగా కేటీఆర్ దానిని తెచ్చి ఇవ్వాల్సిందేనని ఎసిబి అధికారులు వాదిస్తున్నారు.. ఈ సెల్ ఫోన్ ద్వారానే ఫార్ములా ఈ కార్ రేస్ అధికారులతో సంప్రదింపులు జరిపారని, అంతే కాకుండా డబ్బులు మొత్తం కూడా ట్రాన్స్ఫర్ వ్యవహారం సంబంధించిందానే జరిగిందని, హెచ్ఎండిఏ అధికారులు కూడా ఈ సెల్ఫోన్ ద్వారానే ఆదేశాలు ఇచ్చారని, కాబట్టి ఈ సెల్ ఫోన్లో కొంత సమాచారం దొరుకుతుందని కావున సెల్ఫోన్ మాకు ఇవ్వాలని ఏసిబి పట్టు పడుతుంది.. కేటీఆర్ ఇచ్చిన సమాధానంతో ఏసీబీ ఏం చేయాలో ఇప్పుడు లీగల్‌తీవ్తో సమావేశమైంది ..లీగల్ టీం ఇచ్చే సూచన సలహాలతోటి ఏసీబీ ముందుకు వెళుతుంది.. అంతేకాదు ఎవిడెన్స్ అడిగితే ఇవ్వకపోతే దానికి సంబంధించి తదుపరి చర్యలు తీసుకునే అవకాశం కూడా ఉంటుంది .. మరోవైపు ఈ కేసులో ఏసీబీకి పూర్తిస్థాయిలో సహకరించాలని విచారణ ఎదుర్కోవాలని ఇప్పటికే హైకోర్టు చెప్పింది.. చారణ సమయంలో ఏసీబీ అధికారులు అడిగిన ప్రతి దానికి సమాధానం చెప్పవలసి ఉంటుంది.. అంతేకాదు వాళ్లు అడిగిన సాక్ష్యాలను కూడా అందజేయవలసి ఉంటుంది.. కానీ ఇప్పుడు కేటీఆర్ ను అడిగిన సెల్ఫోన్లు లేవని చెప్పడంతో తదుపరిగా ఏసీబీ ఏం చేస్తుందనేది అందరూ ఉత్కంఠతో ఎదురు చూస్తున్నారు. రెండు సార్లు ఏసీబీ అధికారులు కేటీఆర్ ను విచారించారు.. అయితే ఈ సమయంలో తమకు సహకరించలేదని ఏసీబీ అధికారులు కోర్టుని ఆశ్రయించే అవకాశం ఉంది..

# కేబినేట్ నిర్ణయించకుండా పనులు చేపడతారా

### సిఎం రేవంత్ రెడ్డికి ఈ విషయం తెలియదా

### ప్రాజెక్టులు కట్టడం వేరు..అవినీతి చోటు చేసుకోవడం వేరు

### అందుకే కాళేశ్వరం అవినీతిపై సిబిఐ విచారణను కోరుతున్నాం

### సిఎం రేవంత్ వ్యాఖ్యలపై ఎంపి ఈటెల రాజేందర్ వ్యాఖ్య

**హైదరాబాద్,జూన్19 :** సుందిళ్ళ, అన్నారం, మేడిగడ్డ ప్రాజెక్టులు రీ డిజైన్ లో కేసీఆర్ చేర్చారు.. అవినీతి జరిగితే విచారణ జరపండి, విచారణ జరిగినా చర్యలు తీసుకుంటారాని నమ్మకం లేదు, అందుకే సీబీఐ విచారణ చేయాలని డిమాండ్ చేస్తునామని బిజెపి ఎంపి ఈటెల రాజేందర్ అన్నారు. ప్రాజెక్టులు రాజకీయ పార్టీలకు ఏటిఎంలుగా మారాయని ఎంపీ ఈటల తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ స్పందించారు. ఈ సందర్భంగా కేబినెట్‌లో ఆమోదం లేకుండా ఏమి జరగదు.. ఆయన మంత్రి వర్గంలో ఉన్నవారే ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు, ఈ విషయం వారిని అడగవచ్చని సూచించారు. కేసీఆర్ మొదలు పెట్టిన ప్రాజెక్ట్ అని నేను చెప్పాను, అది ఎప్పుడు మొదలయ్యిందో తెలుసుకోవాలని పేర్కొన్నారు. అయితే, మొదట పిల్లర్లు రిపేర్ చేసి నీళ్లు ఇచ్చే పని పెట్టుకోండని రాష్ట్ర ప్రభుత్వానికి ఎంపీ ఈటల రాజేందర్ సూచించారు. ప్రాజెక్టులు కట్టడం తప్పు కాదు, వాటి పేరుతో అక్రమాలు చేయడం తప్పు అన్నారు. కేబినెట్ ఆమోదం లేకుండా ఇంత పెద్ద ప్రాజెక్ట్ నిర్మాణం జరుగుతుందా అని ప్రశ్నించారు. ప్రతి నిర్ణయం కేబినెట్ రాటిఫికేషన్ జరుగుతుంది.. కాళేశ్వరం ప్రాజెక్టుకు అన్ని డాక్యుమెంట్స్ మీకు పంపిస్తాను అని చెప్పుకొచ్చారు. మీ డిపార్ట్‌మెంట్‌తో ఏ నిర్ణయం తీసుకోవాలి అనుకున్నా.. కేబినెట్ లో పెట్టండి అని కేసీఆర్ చెప్పే వారు ఇది నిజం కాదంటే నేను దేనికైనా సిద్ధం అని పేర్కొన్నారు. ప్రాజెక్టు నిర్మించడం, అవినీతి వేరువేరుగా చూడాలి.. ప్రాజెక్ట్ నిర్మించాలి కానీ వాటిని అడ్డం పెట్టుకొని సంపాదించడాన్ని మా పార్టీ వ్యతిరేకిస్తుందని బీజేపీ ఎంపీ ఈటల చెప్పారు.ఇక, తెలంగాణ ఉద్యమం నీళ్లు, నిధులు, నియామకాల కోసం సాగిందని ఈటల రాజేందర్ తెలిపారు. నేను జైళ్లకు పోయిన, నా రక్తం చిందిది, పెట్రోల్ మంటల్లో యువత కాలిపోయింది, ఫలితంగా వచ్చిన తెలంగాణలో ప్రాజెక్ట్ కట్టాలా వద్దా? అని ప్రశ్నించారు. అనేక ప్రాజెక్టులు కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే మొదలు పెట్టారు కానీ పూర్తిచేయలేదు.. జలయజ్ఞంలో భాగంగా ప్రాణహిత- చేవెళ్ల ఐదేళ్లలో పూర్తి చేసే ప్రాజెక్టేనా కదా?.. ఎందుకు పూర్తి చేయలేదన్నారు. కమిషన్ త్వరగా పూర్తి చేయాలి అవినీతి నిగ్గు తేల్చాలి.. బీజేపీ అయితే సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తుంది.. బీజేపీ ప్రాజెక్ట్స్ కట్టడానికి వ్యతిరేకం కాదు.. అధికారం అడ్డం పెట్టుకొని టెండర్లు లేకుండా పనులు పంచుకోవడం తప్పు అని ఎంపీ ఈటల పేర్కొన్నారు.



# భద్రాద్రి ఎస్పీ ముందు మావోల లొంగుబాటు

**భద్రాద్రి కొత్తగూడెం :** జిల్లా పోలీసులు, 81 అండ్ 141 సీఆర్పీఎఫ్ బెటాలియన్ అధికారులు ఆదివాసీ ప్రజల అభివృద్ధిసంక్షేమం కోసం నిర్వహిస్తున్న ఆపరేషన్ చేయూత సత్ఫలితాలను ఇస్తోంది. ఈ కార్యక్రమం ద్వారా లొంగిపోయిన సభ్యులకు తెలంగాణ ప్రభుత్వం, పోలీస్ శాఖ కల్పిస్తున్న సదుపాయాలను గురించి తెలుసుకొని నక్సలిజాన్ని విడనాడి ఇకపై తాము కూడా కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంతమైన జీవితం గడపాలని, నిర్ణయించుకొని వివిధ క్యాడర్లలో పనిచేస్తున్న 12 మంది నిషేదిత మావోయిస్టు పార్టీ సభ్యులు గురువారం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ఎదుట లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిశారు. జిల్లాలో ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు వీరితో కలిపి మొత్తం 294 మంది దళ సభ్యులు వివిధ హోదాల్లో డీవీసీఎంలు3, ఏసీఎంలు 17, పీఎంఎస్ 34, మిలీషియం మెంబర్లు 107, పీఆర్‌సీ మెంబర్లు 35, డీఏకేఎంఎస్, కేఏఎంఎస్ 47, సీఎన్ఎం మెంబర్లు 30, జీఆర్‌డీ మెంబర్లు 21 మంది జనజీవన స్రవంతిలో కలిసి తగిన పునరావాస సౌకర్యాలను పొందారు. ప్రస్తుతం సీపీఐ మావోయిస్టు సాయుధ దళాల సంచారం తెలంగాణ ఛత్తీస్‌గఢ్ రాష్టా ల సరిహద్దు ప్రాంతాల్లో ఉంది. ఈ సరిహద్దు గ్రామాల ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో మావోయిస్టు దళాలకు సహకరించకూడదని, మావోయిస్టుల సమాచారం తెలిసినట్లైతే వెంటనే దగ్గరలో ఉన్న పోలీస్‌స్టేషన్లలో కానీ లేదా జిల్లా ఉన్నతాధికారులకు కానీ తెలియజేయాలని, ఇలా ప్రజలు అందించిన సమాచారం ద్వారానే ఇటీవల ములుగు జిల్లాలో 20 మంది సాయుధ దళ సభ్యులను అరెస్టు చేయడం జరిగిందని, 12 ఆయుధాలను కూడా జప్తు చేశారన్నారు. లొంగిపోయిన వారిలో మడకం రమ అలియాస్ మడా అలియాస్ రఘు, మడకం భీమ అలియాస్ శ్రీకాంత్, పున్నం కవిత, ఓయం లక్క అలియాస్ దినేష్, తాటి భీమ, పొడియం దేవి అలియాస్ చిలుక, ముచాకి మాసా అలియాస్ సుధీర్, సోడి హుంగి, కోడి దేవ, మడకం కోసా, మడవి పాండు, సోడి ఊర ఉన్నారు.

# ఎల్‌బి స్టేడియంలో నేడు యోగా

### ఏర్పాట్లను పరిశీలించిన కిషన్ రెడ్డి

**హైదరాబాద్,జూన్ 19 :** అంతర్జాతీయ యోగా దినోత్సవం-2025ను పురస్కరించుకుని ఎల్బీ స్టేడియంలో ఉక్కు, బొగ్గు, గనుల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 5:30 గంటలకు ప్రారంభమయ్యే 24 గంటల కౌంట్‌డౌన్ వేడుకలకు భారీ ఏర్పాట్లు సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎల్బీ స్టేడియంలో జరుగుతున్న ఏర్పాట్లను కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వహణ, భద్రత, సదుపాయాలు, వేదిక ఏర్పాట్లపై అవసరమైన సూచనలు చేశారు. 21వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా ఘనంగా యోగ దినోత్సవ వేడుకలు జరగబోతున్నాయని తెలిపారు. భారత ప్రభుత్వం తరపున, రాష్ట్ర ప్రభుత్వాల తరపున దేశంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నాం.. విశాఖపట్నం వేదికగా యోగా కార్యక్రమాల్లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పాల్గొంటారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. అయితే, 24 గంటల కౌన్ డౌన్ పేరుతో శుక్రవారం ఉదయం యోగ పండుగ నిర్వహిస్తున్నామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, మాజీ ఉప రాష్ట్ర పతి వెంకయ్య నాయుడు, కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ, ఎంపీలు,



ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కేంద్ర ప్రభుత్వ అధికారులు, ప్రముఖులు, సినీ హీరోలు, సినీ తారలు, యోగ గురువులు పాల్గొంటారని చెప్పుకొచ్చారు. మైదానంలో యోగా ఎగ్జిబిషన్ ఉంటుంది.. ఉదయం 5:30 నుంచి 7:30 గంటల వరకు యోగా కార్యక్రమం ఉంటుంది.. నగర ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యాక్రమంలో పాల్గొనాలని కోరారు. మన దైనందిన జీవితంలో యోగా చాలా ముఖ్యమైంది అని కిషన్ రెడ్డి వెల్లడించారు.




# వేగంగా రైతుభరోసా నిధుల బదిలీ

### రైతు ఖాతాల్లో నేరుగా నగదు జమ

### 62.47 లక్షల మంది రైతుల ఖాతాల్లో నిధులు

**హైదరాబాద్,జూన్ 19 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం వానాకాలం పంటల పెట్టుబడి సాయంగా అందిస్తున్న రైతు భరోసాను రికార్డు వేగంతో పంపిణీ చేస్తోంది. కేవలం తొమ్మిది రోజుల్లో రూ. 9 వేల కోట్లు జమ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన మేరకు ఆర్థిక శాఖ ఏ రోజుకారోజు నిధులను విడుదల చేస్తుంది. వ్యవసాయ శాఖ అందించిన జాబితాల ప్రకారం రైతుల ఖాతాల్లో నగదును జమ చేస్తోంది. అయితే, 16వ తేదీన రైతు నేస్తం వేదికగా స్వయంగా సీఎం రైతు భరోసా చెల్లింపులను ప్రారంభించారు. నాలుగు రోజుల్లోనే రికార్డు వేగంతో 6,405 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు ప్రకటించింది. గురువారం సాయంత్రం నాటి వరకు రాష్ట్రంలో ఐదు ఎకరాల్లోపు భూములున్న రైతులందరి ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమయ్యాయి. ఇక, ఇప్పటి వరకు మొత్తం 62.47 లక్షల మంది రైతుల ఖాతాల్లో నిధులు జమైనట్లు వ్యవసాయ శాఖ ప్రకటించింది. మొత్తం ఒక కోటి ఆరు లక్షల (1.06 కోట్లు) ఎకరాల భూములకు పెట్టుబడి సాయం అందింది. ఒక ఎకరంలోపు 24.22 లక్షల మంది రైతులు, రెండెకరాల లోపు 17.02 లక్షల మంది, మూడు ఎకరాల లోపు 10.45 లక్షల మంది, 4 ఎకరాల లోపు 6.33 లక్షల మంది, 5 ఎకరాల లోపు 4.43 లక్షల మంది ఇప్పటి వరకు రైతు భరోసా పథకం ద్వారా లబి&థ పొందారు. వానాకాలం పంటలకు సరైన అదునులో ఎకరానికి రూ.6 వేల చొప్పున పెట్టుబడి సాయం తమ ఖాతాల్లో జమ కావటంతో రాష్ట్రవ్యాప్తంగా రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం రైతు భరోసా నిధులను వేగంగా చెల్లింపులు చేస్తున్న తీరు కొత్త రికార్డు నెలకొల్పింది.

# నిధులు జమ కాకుంటే అధికారులను కలవండి

### రైతులకు మంత్రి తుమ్మల సూచన



**హైదరాబాద్, జూన్19 :** రైతు భరోసా నిధులు జమకాని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హత ఉండి.. బ్యాంకు అంకౌట్లలో డబ్బులు పడని రైతులు స్థానిక వ్యవసాయ అధికారులను సంప్రదించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. మరోవైపు.. రాష్ట్రంలో కొత్తగా భూముల యాజమాన్యం పొందిన రైతులకు కూడా రైతు భరోసాకు అర్హులవుతారని ప్రభుత్వం తెలిపిన విషయం విధితమే. జూన్ 5వ తేదీ వరకు భూమి యాజమాన్య హక్కులు పొందిన రైతులు కూడా ఈ పథకానికి అర్హులుగా ప్రభుత్వం పరిగణిస్తుంది. క్రమంలో ప్రభుత్వం నిర్ణయించిన జూన్ 20వ తేదీ వరకు రైతు భరోసా పథకం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు చేసుకోవాలని భావించిన వారు సంబంధిత ఏఈవో దగ్గరకు వెళ్లి అవసరమైన డాక్యుమెంట్లు సమర్పించాల్సి ఉంటుందనీ తెలిపారు.. జూన్ 20వ తేదీ వరకు అలా అప్లయ్ చేసుకున్న వారికి మాత్రమే రైతు భరోసా సాయం అందుతుందని అధికారులు తెలిపారు. తెలంగాణ రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రైతు భరోసా నిధులను విడుదల చేస్తోంది. తాజాగా మరో రూ. 1189.43 కోట్లను విడుదల చేసింది. ఐదు ఎకరాల వరకు రైతు భరోసా నిధులు జమ చేసిన సర్కార్.. గురువారం నాడు మరికొంత మంది రైతుల ఖాతాల్లో నిధులు జమ చేసింది. అధికారిక సమాచారం ప్రకారం.. గురువారం నాడు 4,43,167 మంది రైతుల ఖాతాల్లోకి రైతు భరోసా నిధులు జమ చేసింది. ఇప్పటి వరకు 62.47 లక్షల మంది రైతుల ఖతాల్లో రూ. 6404.7 కోట్లను ప్రభుత్వం జమ చేసింది. ఇక భూమి పరంగా చూసుకుంటే.. 106 లక్షల ఎకరాకు పంట సహాయం అందించినట్లు ప్రభుత్వం ప్రకటించింది.

# మూడు రాష్ట్రాల్లో రెండు రోజుల పర్యటన

**న్యూఢిల్లీ,జూన్19 :** భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈనెల20, 21వ తేదీల్లో మూడు రాష్టాల్లో్ పర్యటించనున్నారు. బీహార్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రల్లో పర్యటించనున్నట్లు అధికారికంగా ప్రధాని కార్యాలయం ప్రకటించింది. బీహార్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని మోదీ ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేయనున్నారు. ఒడిశాలో కొత్త ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న కార్యక్రమానికి ప్రధానమంత్రి హాజరవుతున్నారు. 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖపట్నంలో నిర్వహించే కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాలుపంచుకోనున్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవానికి విశాఖ కేంద్రంగా ప్రధాని మోదీ నేతృత్వం వహించనున్నారు. 21వ తేదీన ఉదయం 6.30గంటలకు యోగా అనంతరం మోదీ ప్రసంగించనున్నారు. విశాఖ బీచ్ రోడ్డులో నిర్వహించే యోగా కార్యక్రమానికి సామాన్య ప్రజలతో కలిసి మోదీ పాల్గొంటారని ప్రధాని కార్యాలయం ప్రకటించింది. ఈ కార్యక్రమానికి సుమారు 5 లక్షల మంది హాజరవుతారని ప్రధాని కార్యాలయం తెలిపింది.

# జస్టిస్ వర్మ నివాసంలో నోట్ల కట్టలు నిజమే!

## ముగ్గురు సభ్యుల ప్యానెల్ సంచలన నివేదిక



**న్యూఢిల్లీ, జూన్ 19:** జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో డబ్బు బయటపడిన మాట నిజమేనని తేలింది. ఇల్లు కాలిన సమయంలో డబ్బుల కట్టలను గుర్తించారు. ఈ క్రమంలో ఇది వాస్తమే అని ముగ్గురు న్యాయమూర్తుల ప్యానెల్ నిర్ధారించింది. ఆయన ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేస్తున్న వేళ అధికారిక నివాసంలో పెద్ద సంఖ్యలో కాలిపోయిన నోట్ల కట్టలను గుర్తించారు. దీనిపై ప్యానెల్ తాజాగా 60 పేజీల నివేదిక ఇచ్చింది. ఈ ఏడాది మార్చి 14న ఢిల్లీలోని జస్టిస్ యశ్వంత్‌వర్మ అధికారిక నివాసంలో అగ్నిప్రమాదం చోటుచేసుకోగా.. ఈ ఘటనలో భారీ మొత్తంలో కాలిన నోట్ల కట్టలు బయటపడటం కలకలం రేపింది. ఈ ఘటన అనంతరం మార్చి 28న సుప్రీంకోర్టు కొలీజియం జస్టిస్ యశ్వంత్‌వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేసి.. ఆయనకు ఎలాంటి న్యాయపరమైన బాధ్యతలు అప్పగించొద్దని సూచించింది. నోట్ల కట్టల ఘటనపై సుప్రీంకోర్టు ముగ్గురు న్యాయమూర్తులతో విచారణ కమిటీని నియమించింది. ఇది నిజమేనని ధ్రువీకరించిన త్రిసభ్య కమిటీ సంబంధిత నివేదికను సుప్రీంకోర్టుకు అందించింది. ఇందులో 30 తుగ్లక్ క్రిసెంట్ రోడ్డులోని న్యాయమూర్తి అధికారిక నివాసంలో అగ్నిప్రమాదం జరిగిన సమయంలో నోట్ల కట్టలను గుర్తించడం వాస్తవమేనని పేర్కొంది. దీనికి ఆ సొమ్ములున్న స్టోరూమ్ నియంత్రణ ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా జస్టిస్ వర్మ లేదా అతని కుటుంబసభ్యుల అధీనంలోనే ఉందని అభిప్రాయపడింది. దీనికి సంబంధించి బలమైన ఆధారాలు ఉన్నట్లు వెల్లడించింది. అక్కడ అగ్నిప్రమాదంలో దగ్ధమైన నోట్లను మార్చి 15వ తేదీ తెల్లవారుజామున అక్కడినుంచి తొలగించడమే దీనికి బలమైన సాక్ష్యమని వెల్లడించింది. అసలు ఈ నోట్లను జస్టిస్ వర్మ లేదా ఆయన కుటుంబసభ్యుల స్టోరూమ్‌లో ఉంచడం అనుమానాస్పదంగా ఉందని అభిప్రాయపడింది. కాలిపోయిన నోట్లు చిన్న నోట్లు లేదా తక్కువ మొత్తం కాదని వెల్లడించింది. తమకు లభించిన ఎలక్ట్రానిక్, ప్రత్యక్ష ఆధారాలను దృష్టిలో ఉంచుకొని సీజేఐ ఆరోపణలు నిజమేనని తేలుతోందని నివేదిక వెల్లడించింది. అలహాబాద్ హైకోర్టు జస్టిస్‌గా ఉన్న వర్మను విధుల నుంచి తొలగించడానికి ఈ ఆధారాలు సరిపోతాయని అభిప్రాయపడింది. జస్టిస్ వర్మపై దర్యాప్తులో భాగంగా 10 రోజులపాటు 55 మంది సాక్షులను విచారించారు. వారి వాంగ్మూలాలను వీడియోలో చిత్రీకరించారు. ఈ వ్యవహారంలో జస్టిస్ వర్మ కుమార్తె దియా, ఆయన ప్రైవేటు కార్యదర్శి రాజేందర్‌సింగ్ కార్కి తదితరులను కూడా ప్యానెల్ విచారించింది. అగ్నిమాపక సిబ్బంది తమ నివేదికలో నోట్ల వివరాలు నమోదు చేయకుండా రాజేందర్‌సింగ్ అడ్డుకొన్నట్లు తెలిసింది. కానీ, ఆ ఆరోపణలను ఆయన తిరస్కరించారు.



# బనకచర్లపై బీఆర్ఎస్ రాజకీయ చిచ్చు!

బనకచర్ల ప్రాజెక్టుపై రాజకీయ నాయకులు మళ్లీ వివాదం రేపి పబ్బం గడుపుకునే ప్రయత్నంలో ఉన్నారు. గతంలో ఉమ్మడి ఎపిలో బాబ్లీ గొడవ చేశారు. అది సమిసిపోయింది. తాజాగా బనకచర్ల దొరికింది. ఇప్పుడు దీనిని సాగదీస్తూ, సమస్యలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేసే యత్నాలు మొదలయ్యాయి. రాయల సీమకు నీరందిస్తామని జగన్‌తో లంచ్ మీటింగ్‌లో ప్రకటించిన కేసీఆర్ పార్టీ బీఆర్ఎస్ ఇప్పుడు బనకచర్లపై విమర్శలు అందుకుంది. బనకచర్ల అనేది వృధాగా పోతున్న గోదావరి నీళ్లను మాత్రమే నిల్వచేసే ప్రాజెక్ట్. దీని నిర్మాణంతో ఎగువన ఉన్న తెలంగాణలో నీటిని తరలించుకునే అవకాశం లేదు. పైన నీళ్లు లేకుంటే గోదావరి ఎండిపోతుంది. అప్పుడు బనకచర్లకు నీరు వెళ్లడం అసాధ్యం కూడా. మొన్నటి వరకు తెలుగు రాష్ట్రాలు ఒక్కటే. ఉమ్మడి ఎపి అయినా, విడిపోయి రెండు రాష్ట్రాలుగా వేరయినా రైతులు, ప్రజలు ప్రయోజనాలు పొందాల్సిందే. నిజానికి గోదావరిలో ఏటా వందల టిఎంసిల నీరు వృధాగా సముద్రంలో కలుస్తున్నాయి. ఇలా మనం ఏటా వర్షాకాలంలో వృధాగా పోతున్న నీటిని చూసి చింతిస్తున్నాం తప్ప అడ్డుకట్ట వేయడానికి ప్రయత్నించడం లేదు. కాళేశ్వరం పేరుతో కట్టిన ఆనకట్ట వృధాగా పోయింది. కేవలం కమిషన్ల కోసం కట్టి ఇంజనీరింగ్ ప్రతిభ అని చెప్పుకున్న కెసిఆర్, ఇప్పుడేమో, దానిపై విచారణ సాగగానే మాటమారుస్తున్నారు. కాళేశ్వరం సరిగా కట్టివుంటే, సరైన ప్రాంతంలో డిజైన్ చేసివుంటే గోదావరి నీళ్లను మనం ఉపయోగించుకునే వీలుండేది. కానీ ఇప్పుడది తెల్ల ఏనుగులా మారింది. రాజకీయ నాయకులు తమ పబ్బం గడుపుకోవడానికి ఎలా వ్యవహరిస్తారన్న దానికి కాళేశ్వరం ప్రత్యేక ఉదాహరణ. బిబిసి సహా అనేక చోట్ల దీనిని మానవనిర్మిత అద్భుతంగా ప్రచారం చేసుకున్న కెసిఆర్, ఆయన బృందం ఇప్పుడు కేబినేట్ అనుమతితోనే నిర్మించామని మాటమార్చారు. నిజానికి గోదావరి జలాలను ఎంతగా వినియోగించుకుంటే అంతమంచిది. చుక్కనీరు కూడా సముద్రంలో కలిసి పోకుండా తెలంగాణ, ఎపిలు ఉమ్మడిగా ప్రణాళికలు సిద్దం చేయాలి. అంతేగాని వివాదాలు కాదు. దీనికోసం కేంద్రాన్ని కలవడం, సుప్రీం కోర్టుకు వెళ్లడం సరికాదు. ఈ వ్యయహారంలో చిచ్చురాజేసి చలి కాచుకోవాలన్న బిఆర్ఎస్ ప్రయత్నాలు కూడా ఆమోద యోగ్యం కాదు. నిజానికి బనకచర్ల అనుసంధానంపై రగడను బీఆర్ఎస్ పార్టీ ప్రముఖంగా లేవదీసింది. ఆ పార్టీ అధికార మీడియాలో ప్రతిరోజూ వరసబెట్టి ఈ అనుసంధానానికి, ఆంధ్రప్రదేశ్‌కు వ్యతిరేక కథనాలు వస్తున్నాయి. ఎగువ రాష్ట్రమైన తెలంగాణ ఉపయోగిం చుకోగా మిగిలిన నీరే కిందకు పోతుందనే స్పృహ లేకుండా బీఆర్ఎస్ తీరు ఉంది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ కుంభ కోణం బీఆ రెఎస్ మెడకు చుట్టుకోవడంతో దాన్ని పక్కదారి పట్టించేందుకు బనకచర్ల వ్యవహారాన్ని బీఆర్ఎస్ ప్రచారం చేసుకుంటోంది. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీలో పిల్లర్లు దెబ్బ తిని నీటిని నిల్వ చేయక పోవడానికి, అవినీతిపై కమిషన్ విచారణ చేయడంతో వ్యూహాత్మకంగా బీఆర్ఎస్ బరి తెగింపు రాజకీయం చేస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై న్యాయ వి చారణ జరుపుతున్న ఘోష్ కమిషన్ ముందు కేసీఆర్ విచారణకు హాజరై ప్రశ్నలకు సమాధానమిచ్చారు. అయితే కాళేశ్వరం ఎపిసోడ్ నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు బీఆర్ఎస్ బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టుపై దుమ్మె త్తి పోస్తోందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇలాంటి వాదనలు తీసు కుని వచ్చే వారి రాజకీయ దురుద్దేశ్యాలను ఎండగట్టాల్సిందే. బనకచర్ల ద్వారా వృధానీటి తరలింపు సఫలమైతే నదుల అనుసంధానానికి అడుగు వేసిన వారం అవుతాం. కేంద్రం కూడా ఇలాంటి సమస్యలపై సత్వరంగా స్పందించి, ఇరు రాష్ట్రాల ప్రతినిధులతో చర్చించాలి. అంతేతప్ప తాత్సారం చేయరాదు. చోద్యం చూడరాదు. రాష్ట్రాల మధ్య నీటివాటాల వివాదం అపరిష్కృతంగా ఉంది. కృష్ణా విషయంలో తరచూ కీచులాటలు తప్పడం లేదు. ఒకవేళ బనకచర్ల సాకారం అయితే కృష్ణాపై ఒత్తడి తగ్గు తుంది. గోదావరి ట్రిబ్యునల్ కేటాయించిన 1486.85 టీఎంసీల్లో 957.85 టీఎంసీల నీళ్లు తమవని తెలంగాణ చెబుతున్నది. ఇదే నిజమైతే...ఈ నీటిని నిలవచేయడానికి అవసరమైన ప్రాజెక్టులు నిర్మించాలి. ట్రిబ్యునల్ నియామకమైతే దాని ముందు తన వాటాను గురించి వాదించవచ్చు. ప్రస్తుతం తను చెబుతున్న వాటా మేరకు కొన్ని ప్రాజెక్టుల డీపీఆర్‌లు ఆమోదం కోసం కృషి చేస్తున్నది. తెలంగాణ కూడా గోదావరి జలాలను ఒడిసిపట్టే ప్రయత్నం చేయడంలో తప్పు లేదు. అయితే దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ ఎన్ని ప్రాజెక్టులు కట్టుకున్నా, ఇక్కడి నుంచి నీరు కిందికి పోతేనే వారి ప్రయత్నం ఫలిస్తుంది. ఎగువ రాష్ట్రాలు నిర్మించే ప్రాజెక్టులపై సాధారణంగా దిగువ రాష్ట్రాలు అభ్యంతరాలు చెబుతాయి. ఎందుకంటే దిగువన ఉన్న తమకు నీరు వస్తుందో రాదో అన్న భయం ఉంటుంది. ఆల్మట్టి, నారాయణపూర్ , బాబ్లీ ప్రాజెక్టులు ఇలా కట్టినవే. దీంతో కృష్ణా గోదవరుల్లో సకాలంలో నీరు రావడం లేదు. ఎగువన భారీ వర్షాలు పడి, ప్రాజెక్టుల్లోకి నీరు వస్తేనే కృష్ణమ్మ గలగలలు వినిపిస్తాయి. ఇదే క్రమంలో తెలంగాణ ప్రాజెక్టులు కడితే ఎపికి నష్టం తప్ప, ఎపి ప్రాజెక్టులు కడితే తెలంగాణకు నష్టం ఉండబోదు. పోలవరం వల్ల వరద ముంపు ఉందంటున్న తెలంగాణ నేతలు, దానినీరు మరింతగా రాకుండా కిందకు వెళితే మంచిదే అన్న విషయం ఆలోచించడం లేదు. దిగువన ఉండే ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టులు కట్టుకొంటే ఎగువన వుండే తెలంగాణకు ఏ విధంగా నష్టం కలుగుతుందో బిఆర్ఎస్ నేత హరీష్ రావు చెప్పాలి. రాయలసీమకు నీళ్లు పారిద్దామన్న కెసిఆర్ ఈ పంచాయితీపై ఎందుకు నోరు మెదపడం లేదో చెప్పాలి. తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఉన్న ప్రాజెక్టులకు వాడుకోగా ఏటా అపారమైన వరదనీరు వెల్లువెత్తుతుంది. ఈ వరదనీటిని వాడుకొనేందుకే గోదావరిపై బనకచర్ల అనుసంధానం రూపకల్పన చేస్తున్నారు. ఈ వివాదం జటిలం కావడానికి బిఆర్ఎస్ కారణం తప్ప మరొకరు కాదు. దీంతో పాటు జగన్మోహన్‌రెడ్డి కూడా బాధ్యులే. 2020లో జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో కృష్ణ జలాలు పంపకానికి తోడు, గోదావరి జలాల వాటాలు తేల్చేందుకు ట్రిబ్యునల్ వేయాలని తీర్మానం చేశారు. అయితే కృష్ణ జలాల ట్రిబ్యునల్ కోసమే కేసీఆర్ పట్టుబట్టారు. దానితో బీజేపీ 2023 ఎన్నికల్లో రాజకీయ లబ్ధి కోసం కృష్ణా ట్రిబ్యునల్ వేసింది. కానీ గోదావరి ట్రిబ్యునల్ ఇంతవరకు వేయలేదు. కేసీఆర్ లాగా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం గోదావరి ట్రిబ్యునల్ కోసం కేంద్రం వెంట పడలేదు. సంవత్సరం గడచిపోయినా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కూడా గోదావరి ట్రిబ్యునల్‌పై అంత పట్టుదలగా లేదు. గోదావరి ట్రిబ్యునల్ నియామకమై ఎవరి వాటాలు ఎంతో తేలిపోయి ఉంటే, ఇప్పుడు గోదావరి బనకచర్ల అనుసంధానంపై తెలంగాణ వ్యతిరేకించే అవకాశం ఉండేది కాదు. పైగా ఏ నదీ పరీవాహక ప్రాంతంలోనైనా చిట్టచివరన వుండే రాష్ట్రానికి మిగులుతో పాటు వరద జలాలపై హక్కులు లభిస్తాయి. ఇది గుర్తిస్తే మంచిది

# అమెరికా వీసోదయం

## విదేశీ విద్యార్థులకు అగ్రరాజ్యం గుడ్‌న్యూస్
## వీసా ఇంటర్వ్యూలను పునరుద్ధరిస్తున్నట్లు ప్రకటన
## సోషల్ మీడియా ఖాతాలను పరిశీలిస్తామని వెల్లడి




**వాషింగ్టన్, జూన్ 19:** అమెరికాలో చదువుల కోసం ఎదురుచూస్తున్న విదేశీ విద్యార్థులకు అగ్రరాజ్యం గుడ్‌న్యూస్ చెప్పింది. ఇటీవల తాత్కాలికంగా నిలిపివేసిన విద్యార్థి వీసా ఇంటర్వ్యూల షెడ్యూలింగ్‌ను మళ్లీ ప్రారంభించింది. అయితే, వీసా కోసం దరఖాస్తు చేసుకునే విద్యార్థుల సోషల్ మీడియా ఖాతాలను తప్పనిసరిగా తనిఖీ చేస్తామని వెల్లడించింది. ఈమేరకు అమెరికా విదేశాంగ శాఖ తాజాగా మార్గదర్శకాలు విడుదల చేసింది. ఈ ఏడాది మే చివరి వారం నుంచి ప్రపంచవ్యాప్తం గా ఉన్న అమెరికా రాయబార కార్యాలయాల్లో కొత్తగా దరఖాస్తు చేసుకునే విద్యార్థుల వీసా ఇంటర్వ్యూల షె డ్యూలింగును తాత్కాలికంగా నిలిపివేసిన సంగతి తెలిసిందే. వీసా జారీకి అవసరమైన సామాజిక మాధ్యమ ఖాతాల పరిశీలనకు సన్నాహాలు చేస్తున్నామని, అందుకే వీసాల జారీని నిలిపివేశామని అప్పట్లో విదేశాంగ శాఖ వెల్లడించింది. ఈ క్రమంలోనే తాజాగా సోషల్ మీడియా వెట్టింగ్‌ను తప్పనిసరి చేస్తూ వీసా అపాయింట్‌మెంట్ల ప్రక్రియను పునరుద్ధరించింది. ఈ సోషల్ మీడియా వెట్టింగ్‌తో తమ దేశంలోకి వచ్చేందుకు ప్రయత్నించే ప్రతి వ్యక్తిని పూర్తిగా పరిశీలించేందుకు వీలు లభిస్తుంది. వీసా దరఖాస్తుదారులకు అనుమతి ఇవ్వొచ్చా.. లేదా అనే దాన్ని అంచనా వేయడం కోసం వారి ఆన్‌లైన్ యాక్టివిటీని అధికారులు తనిఖీ చేయనున్నారు. దీన్నే 'సోషల్ మీడియా వెట్టింగ్' అంటారు. సంబంధిత విద్యార్థుల సోషల్ మీడియా ప్రొఫైళ్లను పరిశీలించిన తర్వాతే వీసా మంజూరు చేస్తారు. ఉదాహరణకు.. ఎవరైనా విద్యార్థి తమ సామాజిక మాధ్యమ ఖాతాలో పాలస్తీనా జెండాను పోస్ట్ చేసినట్లయితే ఆ వ్యక్తిని క్షుణ్ణంగా పరిశీలించనున్నారు. వారి వల్ల దేశ భద్రతకు ఏ ప్రమాదం లేదని నిర్ధరించుకున్న తర్వాతే వారిని అమెరికా విద్యాసంస్థల్లో చదువుకునేందుకు అనుమతినిస్తారు. అప్పుడే వారికి విద్యార్థి వీసా లభిస్తుంది. వీసా కోసం దరఖాస్తు చేసుకునే విద్యార్థుల సామాజిక మాధ్యమ ఖాతాలను యూఎస్ కాన్సులర్ అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేస్తారు. ఇందుకోసం దరఖాస్తుదారులు తమతమ సోషల్ మీడియా ప్రొఫైళ్ల ప్రైవేటు సెట్టింగ్స్‌ను మార్చుకుని 'పబ్లిక్' ఆప్షన్ పెట్టుకోవాలి' అని విదేశాంగ శాఖ సీనియర్ అధికారి ఒకరు వెల్లడించారు.

# భారత్, పాక్ కాల్పుల విరమణలో నా జోక్యం లేదు



## మోదీ వ్యాఖ్యలతో ట్రంప్ యూ టర్న్

**వాషింగ్టన్,జూన్19:** భారత్-పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందాన్ని కుదిర్చింది తానేనంటూ ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదేపదే పాట పాడిన ట్రంప్ నాలుక మడతేశారు. తూచ్ నేను కాదంటూ ప్రకటించారు. ట్రంప్ వ్యాఖ్యలపై స్పందించిన భారత ప్రధాని మోదీ ఈ ఒప్పందంలో అమెరికా ప్రమేయమేదీ లేదని తేల్చిచెప్పారు. ఈ క్రమంలో దీనిపై మరోసారి మాట్లాడిన ట్రంప్.. ఎట్టకేలకు వాస్తవాన్ని అంగీకరించారు. ఇందులో తన జోక్యమేమీ లేదని.. భారత్-పాక్ దేశాలే ఉద్రిక్తతలను పరిష్కరించుకున్నాయని అన్నారు. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌కు ట్రంప్ విందు ఇచ్చిన అనంతరం ఓవల్ ఆఫీసులో వీరిద్దరూ మీడియా ముందుకువచ్చారు. ఈసందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ.. 'చాలా తెలివైన ఇద్దరు వ్యక్తులు యుద్ధాన్ని కొనసాగించకూడదని నిర్ణయించారు. లేదంటే ఆ పరిస్థితులు అణుయుద్ధానికి దారితీసేవే. ఆ రెండూ అణుశక్తి కలిగిన దేశాలు. అందుకే ఉద్రిక్తతలను పరిష్కరించుకున్నాయని పేర్కొన్నారు. అంతేగాక.. భారత్, పాకిస్థాన్‌తో అమెరికా వాణిజ్య ఒప్పందాలపై తాము పనిచేస్తున్నట్లు వెల్లడించారు. భారత్, పాకిస్థాన్ మధ్య గత నెలలో జరిగిన కాల్పుల విరమణ ఒప్పందంలో అమెరికా ప్రమేయమేమీ లేదని మోదీ తేల్చి చెప్పిన సంగతి తెలిసిందే. ఇది రెండు దేశాల సైన్యం చర్చలు జరిపి తీసుకున్న నిర్ణయమని, మధ్యవర్తి ఎవరూ లేరని స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని తాను స్వయంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకే ఫోన్‌లో చెప్పానని మోదీ తెలిపారు. తమ వ్యవహారాల్లో ఇతరుల జోక్యాన్ని భారత్ ఎన్నటికీ అంగీకరించబోదని స్పష్టం చేశారు. మోదీతో ఫోన్‌లో చర్చల అనంతరం కూడా ట్రంప్ తొలుత పాత పాటే పాడారు. 'మంచిది. నేను యుద్ధాన్ని ఆపా. పాకిస్థాన్‌పై నాకు ప్రేమ ఉంది. మోదీ అత్యద్భుత వ్యక్తి అని భావిస్తున్నా' అని పేర్కొన్నారు. ఆ తర్వాత 24 గంటలు గడవకముందే అమెరికా అధ్యక్షుడు దీనిపై వెనక్కి తగ్గడం గమనార్హం.



# మన సంస్కృతిని మన భాషలోనే అర్థం చేసుకోగలం

## విదేశీ బాషలను దూరం పెట్టే రోజులూ వస్తాయి

## పుస్తకావిష్కరణ కార్యక్రమంలో అమిత్ షా వ్యాఖ్య

**న్యూఢిల్లీ, జూన్ 19:** మన దేశాన్ని, మన సంస్కృతిని, మన మతాన్ని అర్థం చేసుకునేందుకు ఏ పరాయి భాష సరిపోదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. మాతృభాషలోనే దీనిని అర్థం చేసుకోగలమని అన్నారు. విదేశీ భాషలతో సంపూర్ణ భారతీయ భావనను ఊహించుకోలేమన్నారు. విదేశీ భాషలకు సంబంధించి కేంద్ర మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. ఇంగ్లీష్‌లో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయని, అలాంటి సమాజం ఏర్పడే రోజులు ఎంతో దూరంలో లేవన్నారు. మన దేశ భాషలే మన సంస్కృతికి రత్నాలని పేర్కొన్నారు ఆయన.. అవి మనుగడలో లేకుంటే నిజమైన భారతీయులుగా ఉండలేమని వ్యాఖ్యానించారు. మాజీ ఐఏఎస్ అశుతోష్ అగ్నిహోత్రి రాసిన ఓ పుస్తకాన్ని ఆవిష్కరించిన సందర్భంగా అమిత్ షా ఈ విధంగా మాట్లాడారు. ఈ దేశంలో ఇంగ్లీషులో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయి. అటువంటి సమాజం ఏర్పడే రోజులు ఎంతో దూరంలో లేవు. మన దేశ భాషలే మన సంస్కృతికి మూలాలు. మన భాషలు లేకుంటే మనం నిజమైన భారతీయులుగా ఉండలేం. దేశ భాషా వారసత్వాన్ని పునరుద్ధరించే సమయం ఆసన్నమైంది. ఇందుకోసం ప్రయత్నం చేయాలని అమిత్ షా పిలుపునిచ్చారు. అయితే, ఇది ఎంత కష్టమో తనకు తెలుసని, అయినప్పటికీ ఇందులో భారత సమాజం విజయం సాధిస్తుందన్న విశ్వాసం ఉందన్నారు. మన దేశాన్ని ప్రపంచాన్ని కూడా మన సొంత భాషలతోనే నడిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఐఏఎస్ అగ్నిహోత్రి మాట్లాడుతూ.. కేంద్ర సర్వీసు ఉద్యోగులకు ఇచ్చే శిక్షణలో మార్పు ఎంతో అవసరమని అన్నారు.

# చెరువులో దూకి యువతి ఆత్మహత్య

**హైదరాబాద్, జూన్ 19:** నగరంలోని మాదాపూర్ దుర్గంచెరువు కేబుల్ బ్రిడ్జి పైనుంచి సుష్మ(27) దూకి ఆత్మహత్యకు పాల్పడింది. మాదాపూర్ పోలీసుల వివరాల ప్రకారం.. సికింద్రాబాద్ అడ్డగుట్టలో సుష్మ నివాసముంటోంది. బుధవారం హైటెక్ సిటీలోని ఆఫీస్‌కి పని నిమిత్తం ఆమె వెళ్లింది. రాత్రి తిరిగి ఇంటికి రాకపోవడంతో ఆఫీస్ మేనేజర్‌కు తండ్రి అంజయ్య కాల్ చేశారు. రాత్రి 10.30 గంటలకే ఆమె బయల్దేరినట్లు మేనేజర్ తెలిపారు. ఈ క్రమంలో దుర్గం చెరువులో ఓ యువతి మృతదేహం లభ్యమైంది. సుష్మ అత్త, మామలు అదనపు కట్నం కోసం వేధించారని, ఇటీవల ఆమె శారీరకంగా, మానసికంగా తీవ్రంగా బాధపడుతోందని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. మాదాపూర్ సీఐ కృష్ణ మోహన్ మీడియాతో మాట్లాడుతూ, 'కేసు నమోదు చేశాం. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం. విచారణ కొనసాగుతోంది' అని తెలిపారు.

# మరుగుదొడ్ల నిర్వహణను మున్సిపల్ సిబ్బంది పర్యవేక్షించాలి

## ఓ పక్క 100 రోజుల ప్రణాళిక.. మరోపక్క ప్రజా మరుగుదొడ్ల నిర్వహణ గాలికి పట్టించుకోని సంబంధిత అధికారులు




**నేటి సాక్షి, కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి జూన్ 19 :** ఒక మార్పు అభివృద్ధికి మలుపు అనే నినాదంతో 100రోజుల ప్రణాళిక చేపడుతుంది. కానీ కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా. కాగజ్ నగర్ పట్టణం 100రోజుల ప్రణాళిక పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదు. పట్టణంలోని సర్ సిల్క్ కాలని ప్రధాన చౌరస్తా ఆటో స్టాండ్ వెనుకాల గతంలో లక్షల రూపాయలు పెట్టి ప్రజా మరుగుదొడ్డి, మూత్రశాల కట్టడం జరిగింది. మరుగుదొడ్ల నిర్వహణను మున్సిపల్ సిబ్బంది పర్యవేక్షించాల్సి ఉంది. కానీ సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వలన కింది స్థాయి సిబ్బంది గాలికి వదిలేయడంతో గత ప్రభుత్వం నిర్వహించిన ప్రజా మరుగుదొడ్లు నిరుపయోగంగా తయార య్యాయి. మరోపక్క నీరు లేక, నిర్వహణ సరిగ్గా లేక, తలుపులు కూడా పాడయ్యాయి. దీంతో ప్రజా మరుగుదొడ్లు అధ్వానంగా తయారయ్యాయి. దీంతో స్థానికులు బహిరంగ ప్రదేశాల్లో మూత్రవిసర్జన చేస్తున్నారు. వర్షాకాలం కావడం వలన పరిశుద్ధం అధ్వానంగా మారి ప్రజలు ఆరోగ్యాలకు గురయ్యే అవకాశం ఉంది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ. ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో మూత్రవిసర్జన చేయడం వలన అంటువ్యాధులు వ్యాపించే అవకాశాలు ఉంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, మరుగుదొడ్లను శుభ్రం చేసి వాటి నిర్వహణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# అక్రమ కట్టడాలు కూల్చివేస్తున్న మున్సిపల్ అధికారులు

## అక్రమ కట్టడాలు కూల్చివేస్తున్న మున్సిపల్ అధికారులు, నాలా ఆక్రమణ అరికట్టాలి



**నేటి సాక్షి, కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి జూన్ 19 :** కాగజ్ నగర్ పట్టణంలోని వసుంధర డిగ్రీ కళాశాల వద్ద చర్చ్ పక్కనగల వీఐపీ విద్యాసంస్థల వారు అక్రమంగా నాలాను కబ్జా చేసి నిర్మించిన నిర్మాణాలను ఈరోజు గురువారం తెల్లవారుజామున నుండి కాగజ్ నగర్ మున్సిపల్ కమిషనర్ అంజయ్య ఆధ్వర్యంలో జెసిబి తో కూల్చుతున్నారు. ఈ కూల్చివేత కార్యక్రమంలో టిపిఓ, మరియు మున్సిపల్ సిబ్బంది, పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కాగజ్నగర్ పట్టణ ఎస్ హెచ్ ఓ ప్రేమ్ కుమార్ రూరల్ సీఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కానీ మరోపక్క వార్డ్ నెంబర్ 22 లో కాగజ్ నగర్ పట్టణంలోని ప్రధాన నాలాను ఆక్రమించి అక్రమ నిర్మాణాలను విఐపి స్కూల్ భవనాలను కూల్చివేసిన మున్సిపల్ అధికారులను , సిబ్బందిని అభినంది ంచాల్సిందే. కానీ పట్టణంలోని 22వ వార్డులో తీరం దాస్ థియేటర్ వెనక భాగంలో ప్రధాన నాలాను ఆక్రమించుకొని ఒక వ్యక్తి అక్రమంగా భవన నిర్మాణం చేపడుతున్నారు. మురుగునీటి కాలువను పూర్తిగా ఆక్రమించుకొని కాల్వలో నే బేస్మెంట్ నిర్మాణం చేపడుతున్నారు. పట్టపగలే అక్రమ అక్రమ నిర్మాణం చేపడుతున్నప్పటికీ మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. మున్సిపల్ అధికారులు సిబ్బంది ఈ విషయాన్ని గమనించి అక్రమ నిర్మాణాన్ని నిలిపివేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు

# సిపిఐ జిల్లా మహాసభలు విజయవంతం చేయాలి

## సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు రేగుంట చంద్రశేఖర్




**నేటి సాక్షి,వేమనపల్లి :** జిల్లా కేంద్రంలో జరిగే 2వ సిపిఐ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు రేగుంట చంద్రశేఖర్ కోరారు.గురువారం వేమనపల్లి మండల కేంద్రంలో సిపిఐ రెండో మహాసభ మండల కార్యదర్శి అందె పురుషోత్తం అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు.ముందుగా సీనియర్ కార్యకర్త దేవర బోయిన శంకర్ జెండా ఆవిష్కరణ చేయగా భవిష్యత్తులో మండలంలో పార్టీ నిర్మాణం కోసం పాటుపడాలని ఈ నెల 21,22వ తేదీన మంచిర్యాలలో జరిగే జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని, మండలంలో పోడు వ్యవసాయం చేసుకుంటున్న వారికి పట్టాలు ఇవ్వాలని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు పరచాలని,ముఖ్యంగా అర్హులైన వారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఈ మహాసభలో మండల కార్యదర్శిగా అందె పురుషోత్తం,సహాయ కార్యదర్శిగా బద్దంపల్లి శంకర్,కోశాధికారిగా బాపు 11 మంది సమితి సభ్యులుగా ఐదుగురు కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది.

# రాయికల్ లో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**నేటిసాక్షి, రాయికల్ :** రాహుల్గాంధీ జన్మదిన సందర్భంగా రాయికల్ పట్టణంలో గాంధీ చౌక్ వద్ద కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారతదేశానికి మార్గదర్శనం చేయగలిన యువ తేజం రాహుల్ గాంధీ అని ఆయన దెబ్బకు బిజెపి ఇతర పార్టీలతో జట్టు కట్ట వలసి దుస్థితి వచ్చిందని అన్నారు.దేశ స్వతంత్ర అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వాలు రక్షణ రంగంలో భారత్ ను ఒక అజేయశక్తి గా నిలిపాయన్నారు.యువతకు ఉద్యోగాలు కల్పించల్సిన కేంద్ర ప్రభుత్వం యువతను నిరాశకు గురిచేస్తోందని



ఆరోపించారు.నిరుద్యోగ సమస్యను గుర్తిచడంలో కేంద్రం ప్రభుత్వం విఫలమైందన్నారు. దేశంలో సుస్థిరమైన ప్రజా పాలన అందించగల ఏకైక వ్యక్తి రాహుల్ గాంధీ అని మత చాందస వాదులు మతాల పేరు చెప్పి ఎంత గెలిచే ప్రయత్నం చేసిన బడుగు బలహీనవర్గాల సంక్షేమం పట్ల ఆలోచన గలిగిన రాహుల్ గాంధీ దేశంలోనే అత్యున్నతమైన నాయకుడిగా పేరుపొందిరని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ,మండల అధ్యక్షులు మ్యాకల రమేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి మహేందర్ గౌడ్,జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి షాకీర్,హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్, యూత్ కాంగ్రెస్ మండల,పట్టణ అధ్యక్షులు ఏలేటి జలంధర్ రెడ్డి,బత్తిని నాగరాజు,నాయకులు ఎద్దండి భూమారెడ్డి,కొయ్యేడి మహిపాల్ రెడ్డి,బాపురపు నర్సయ్య,బత్తిని భూమయ్య,వాసం దిలీప్,కొమ్ముల ఆదిరెడ్డి,కడకుంట్ల నరేష్,అశోక్,మోబిన్,మండ రమేష్, రాకేష్ నాయక్,తలారి రాజేష్,బాపురపు రాజీవ్,జక్కుల సాగర్,రాజేష్,నరసింహారెడ్డి,ఆనంద్,పానం భూమయ్య,పల్లికొండ రమేష్,కాటి పెల్లి రాజశేఖర్, రాజేందర్,రవీందర్,తదితరులు పాల్గొన్నారు.

**యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో....**

రాయికల్ ప్రభుత్వ ఆసుపత్రిలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా గురువారం పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, నాయకులు గంగధర్, నరేష్, యూత్ మండల్ అధ్యక్షులు ఏలేటి జలంధర్ రెడ్డి, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని నాగరాజు, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రాకేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి షాకీర్, అసెంబ్లీ ఉ పాధ్యక్షులు రాజీవ్,మండల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సాగర్,శివ, శేఖర్, రాంకీ, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మ సమాజ్ పార్టీ నూతన కన్వీనర్ గా గువ్వల శివరాజ్ నియామకం



**నేటి సాక్షి, నారాయణపేట,జూన్ 19 :** ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర వ్యవస్థపాక అధ్యక్షులు డాక్టర్ విశారాధన్ మహారాజ్ నారాయణ పేట్ జిల్లా కన్వీనర్ గా శివరాజ్ ను నియమిస్తున్నట్టు ప్రకటించారు... ఈ సందర్భంగా గువ్వల శివరాజ్ మాట్లాడుతూ నారాయణపేట జిల్లా లలోని ప్రజలకు ధర్మ సమాజ్ పార్టీ తరపున నాయకత్వం వహించే భాద్యతను తన పై ఉంచినందుకు ఇంత గొప్ప అవకాశాన్ని కల్పించినందుకు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు లకు నారాయణపేట జిల్లా ధర్మ సమాజ్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభినందనలు తెలియజేసారు పార్టీ సిద్ధాంతాలను మహనీయుల ఆశయాసాధనకోసం నిరంతరం కృషి చేస్తానని రాబోయే కాలాలంలో పార్టీ ని ప్రజాలోనికి తీసుకెళ్తానని పార్టీ ప్రజల మేలుకోసం ఎల్లప్పుడు అండగా ఉంటుందని ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థపాక అధ్యక్షులు తన పైన నమ్మకం ఉ ంచి బాధ్యతలు ఇచ్చినందుకు ప్రత్యేకమైన అభినందనలు తెలియజేసారు

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మహేశ్వరం ఏఈ

## ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేసిన జర్నలిస్ట్ శ్రీకాంత్



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో... ఏడ వార్డు ఆరోవ వార్డు మధ్యలో మూడు స్తంభాలకు గాను గత మూడు సంవత్సరాల నుండి సమస్య ఉందని మహేశ్వరం ఏ ఈ చక్రపాణి దృష్టికి సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ తెలియజేయడం జరిగింది వెంటనే స్పందించిన ఏ ఈ చక్రపాణి తన సిబ్బందితో... ఒకరోజు ముందు లైన్ మెన్ శ్రీనివాస్ ని మరియు బిల్ కలెక్టర్ వెంకటేష్ ని పంపించి అక్కడ ఉన్న సమస్యను గమనించి వెంటనే జూన్ 19 2025 గురువారం రోజున ఆ యొక్క సమస్యకు విముక్తి కల్పించడం జరిగింది వెంటనే స్పందించి కరెంటు సమస్యను తీర్చినందుకు సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది మరియు బస్తీవాసులు హర్షం వ్యక్తం చేయడం జరిగింది

# అంతగిరి పోచమ్మ తల్లిని దర్శించుకున్న టియుడబ్ల్యూజె (ఐజేయు) ప్రెస్ క్లబ్



**నేటి సాక్షి, గన్నేరువరం, బుర్ర అంజయ్య గౌడ్):** గన్నేరువరం : గన్నేరువరం టియుడబ్ల్యూజె (ఐజేయు) ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షుడు మ్యాదరి శ్రీనివాసు ఆధ్వర్యంలో ఇల్లంతకుంట మండలం అనంతగిరి పోచమ్మ దేవాలయంలో ప్రెస్ క్లబ్ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేసి అనంతరం సంయుక్త భోజనాలు చేశారు. అమ్మవారు చల్లగా చూడాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు బుర్ర రాజ్ కోటి గౌడ్, ప్రధాన కార్యదర్శి ఎలుక రాజు,కార్యదర్శి తుమ్మ సతీష్, కోశాధికారి తేళ్ల రవీందర్, ప్రెస్ క్లబ్ సభ్యులు బోడ ప్రతాప్ రెడ్డి, బుర్ర అంజయ్య గౌడ్,బద్దం రమణ రెడ్డి, ఇనుకొండ లక్ష్మణ్,బుర్ర కోటేష్ గౌడ్ పాల్గొన్నారు.

# చెత్త సేకరణపై నిర్లక్ష్యం తగదు

## కమిషనర్కు బిఆర్ఎస్ శ్రేణుల వినతి



**నేటిసాక్షి, రాయికల్ :** రాయికల్ పట్టణంలో చెత్త సేకరణను నిలిపివేయడంతో వార్డులు కంపు కొడుతున్నాయని తక్షణం చెత్త సేకరణ చేపట్టాలని బిఆర్ఎస్పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు గురువారం రాయికల్ మున్సిపల్ కమిషనర్మనోహర్కు వినతిపత్రం అందజేసారు. బిఆర్ఎస్ హాయంలో పట్టణ ప్రగతి కార్యక్రమంలో ఆరు ఆటోలు, ఒక ట్రాక్టర్ ద్వారా చెత్త సేకరణ చేపట్టామని వివరించారు. ప్రస్తుతం ఏలాంటి ఆటోలు, ట్రాక్టర్లు అనుకున్న మేర తిప్పడం లేదని దాంతో వార్డులు చెత్తతో కంపుకొడుతున్నాయని తక్షణం ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని చెత్త సేకరణ చేపట్టాలని వినతి పత్రంలో కోరారు. రానున్న వానకాలం దృష్ట్యా పచ్చదనం, పరిశుభ్రతకు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎలిగేటి అనిల్, కార్యదర్శి మహేష్గౌడ్, సత్యనారాయణ, తాజా మాజీ కౌన్సిలర్లు తురగ శ్రీధర్రెడ్డి, కన్నాక మహేంధర్ తదితరులు పాల్గొన్నారు.

# క్షయ నివారణకు కృషి చేయాలి



**నేటిసాక్షి, రాయికల్ :** క్షయ వ్యాధి నివారణకు టీబి చాంపియన్లు కృషి చేయాలని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ అన్నారు. రాయికల్ మేరు సంఘ భవనం లో గురువారం టీబి చాంపీయన్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల్లో క్షయ వ్యాధి నివారణకు అవగాహన కార్యక్రమం నిర్వహించాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి సతీష్ కుమార్ హెచ్ఇఓ సాగర్ రావ్, సూపర్ వైజర్ లు శ్రీనివాస్, ఉమారాణి, స్టేట్ లీడ్ పురుషోత్తం, డిస్ట్రిక్ట్ లీడ్ రవి, అనిల్, మెట్ పల్లి టీబీ ఎస్టిఎస్ ఆంజనేయులు, ఎఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..



# ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజులను నియంత్రించాలి

## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**నేటి సాక్షి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి :**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు ఫీజులలో రాయితీ ఇవ్వాలి అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.కార్పొరేట్ స్కూళ్లలో చదువుతున్న పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థుల ఫీజులలో 50% వరకు రాయితీ ఇవ్వాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి విద్యాసంస్థల యాజమాన్యాలను కోరారు. ఆయన అన్ని స్కూల్ మరియు కాలేజ్ ల్లో స్వయంగా తిరిగారు.కార్పొరేట్ స్కూళ్లలో చదువుకుంటున్న ఫీజులలో రాయితీ ఇచ్చేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గం పరిధిలో కార్మిక, పేద, మధ్యతరగతి కుటుంబాలు అధికంగా ఉంటాయన్న విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు ఫీజులలో రాయితీ ఇచ్చేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పేరుకే సర్కార్ హాస్టల్.? పైన పటారం లోన లొటారం

## నారాయణపేట పి వై ఎల్ జిల్లా ఉపాధ్యక్షులు సిద్దు

**నేటి సాక్షి, నారాయణపేట,జూన్ 19 :** పైన కనిపిస్తున్న దృశ్యం నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలోని ఎస్సీ బాయ్స్ హాస్టల్ లో . ప్రభుత్వలు హాస్టల్లో బడులను అభివృద్ధి చేశాం బాగున్నాయని అంగు ఆర్భాటాలు ఉన్నాయని స్కూల్ హెడ్మాస్టర్ నుండి జిల్లా కలెక్టర్ వరకు ఎమ్మెల్యే నుండి ముఖ్యమంత్రి వరకు





ప్రభుత్వ హాస్టల్లో గురించి మాట్లాడుతుంటారు. నిజంగా అవి ఆ విధంగా ఉన్నాయా అంటే ఆచరణలో చూస్తే మాత్రం శూన్యం ఏమీ ఉండవు. పేపర్ ప్రకటనలు వీడియోలు వాటిలో నిజం ఉండదు. ఉదాహరణకు పైన కనిపిస్తున్న ధన్వాడ కేంద్రంలోని ఎస్సి బాయ్స్ హాస్టల్. పెచ్చులుడుతునా గోడలు కనీసం బాత్రూంలకు డోర్లు లేకపోవడం దానితో మరుగుదొడ్ల వాసన విద్యార్థులకు రావడంతో అనారోగ్యాలకు గురి కావడం ఇవన్నీ ఒక మండల కేంద్రంలోని హాస్టల్లో ఈ రకమైన పరిస్థితి ఉంటే జిల్లాలే మిగతా హాస్టల్లో ఏ రకంగా పరిస్థితుల్లో అర్థం చేసుకోవచ్చు. ఇవన్నీ అక్కడున్న ప్రిన్సిపాల్ కి గాని ఎంఈఓ గానీ డీఈఓ కు గాని జిల్లా కలెక్టర్కు ఇవన్నీ కంటికి కనబడవా. ఒకవేళ కనిపిస్తున్న కనిపించినట్టుగా నటిస్తున్నారా? విద్యార్థుల భవిష్యత్తు వీరి కంటికి కనిపించడం లేదా? హాస్టల్లో ఉండే పేద విద్యార్థులు అంటే వీరికి చిన్న చూపు? కాబట్టి ఇవన్నీ కనిపించవా అంటే వాస్తవంగా ఇవన్నీ అందరికీ తెలుసు అయినా జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు ఏం చేస్తున్నట్టు ఎవరికి ప్రజాసేవ చేస్తున్నట్టు? కాబట్టి ఇప్పటికైనా జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు . పేద విద్యార్థులు చదివే ధన్వాడ హాస్టల్ లను బాగు చేయాలని డిమాండ్ చేస్తున్నాము.ప్రగతిశీల యువజన సంఘం జిల్లా ( పి వై ఎల్) ఉపాధ్యక్షులు సిద్దులిలిలేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

# పోలీస్ సిబ్బంది కుటుంబాలకి అండగా ఉంటాం

## జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపిఎస్

**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి జూన్ 19 :** ఇటీవల గుండెపోటుతో మరణించిన కానిస్టేబుల్ మడవి ఆనంద్ కుమార్ కుటుంబ సభ్యులకు 8,00,000 విలువ చేసే భద్రత చెక్ అందజేత ఎల్లవేళలు పోలీస్ కుటుంబాలకు అండగా నిలుస్తాం జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపిఎస్. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న సిర్పూర్ యూ కు చెందిన మడవి ఆనంద్ కుమార్ (2012 పోలీస్ బ్యాచ్) తేది 04.11.2024 న గుండెపోటుతో మరణించగా ఆయన సతీమణి గంగామణి కి భద్రత ఎక్స్గ్రేషియా 8,00,000/- రూపాయల చెక్కు ను ఈ రోజు జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపిఎస్., జిల్లా పోలీస్ కార్యాలయం లో వారికి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా మరణించిన కానిస్టేబుల్ గారి కుటుంబ ప్రస్తుత స్థితిగతులను ఎస్పీ అడిగి తెలుసుకోవడంతో జరిగింది. వారి కుటుంబానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రభుత్వపరంగా అందాల్సిన ఇతర బెనిఫిట్లను తక్షణమే అందజేసేవిదంగా



చూస్తామని వారి కుటుంబానికి భరోసా ఇచ్చారు. పోలీస్ సిబ్బంది కుటుంబాల సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చడం తో పాటు వారి కుటుంబాలకి అండగా ఉంటామని ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్, జిల్లా పోలీస్ సంఘం అధ్యక్షులు విజయ శంకర్ రెడ్డి, ఆర్.ఐ అడ్మిన్ పెద్దన్న, జిల్లా పోలీసు కార్యాలయ ఎ.ఓ శ్రీనివాస్, ఎ సూపరిండెంట్ ఖలీల్ లు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యం పారిశుధ్యం వర్షాకాలం ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్


## జిహెచ్ఎంసి కమిషనర్ ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ లో నిర్వహించిన జిహెచ్ఎంసి శానిటేషన్ సిబ్బంది

**నేటి సాక్షి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి జూన్ 19 :** జిహెచ్ఎంసి కమిషనర్ ఆదేశాల మేరకు రాబోవు వర్షాకాలం యందు ప్రజారోగ్యము పారిశుద్ధ్య విషయమై ఎదురయ్యే సమస్యలను దృష్టిలో ఉంచుకొని జిహెచ్ఎంసి అన్ని సర్కిల్ ల యందు ముందస్తు వర్షాకాల ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ చేపట్టాలని ఆదేశించినందున, అందులో భాగంగా గురువారం ఉప్పల్ సర్కిల్ ఉప్పల్ డివిజన్ యందు వెంకటేశ్వర స్వామి కమాన్ రోడ్డు కార్యక్రమాన్ని కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఇందులో భాగంగా ఇందిరా నగర్ విజయపురి కాలనీ సాయిరాం కాలనీ శేష సాయి నగర్ మల్లికార్జున నగర్ చర్చ్ కాలనీ మొదలగు కాలనీల యందు శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించి కాలనీల రోడ్లను ఖాళీ ప్రదేశాలను శుభ్రం చేసి ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేసి చెత్తను ఎత్తివేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పల్ సర్కిల్ పారిశుద్ధ్య విభాగం డి ఈ చందన చౌహాన్ ఎస్ ఎఫ్ ఏ లు జవాన్లు పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు .ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కార్పోరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు వారి ఇంటి నుండి వ్యాపార స్థలాల నుండి వెలువడే చెత్తాచెదారాన్ని ఎక్కడపడితే అక్కడ పడ వేయకుండా జిహెచ్ఎంసి స్వచ్ఛ ఆటో వారికి అందించాలని ఎక్కడపడితే అక్కడ పడవేయడం వలన వర్షాకాలంలో నాళాలు మోరీలు



చెత్తతో నిండిపోవడం వలన వర్షం నీరు కాలనీలలో నిలిచిపోయి దుర్వాసన ప్రాణాంతకమైన అంటువ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున ప్రజలందరూ ఈ సూచనలను పాటించాలని ఇంటి ప్రాంగణంలో చుట్టుపక్కల నీరు నిరువకుండా అందువల్ల దోమలు అభివృద్ధి చెందకుండా మన వంతు బాధ్యతగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ పెద్దలు, రజిత పరమేశ్వర్ రెడ్డి జిహెచ్ఎంసి చేపట్టిన ఈ స్పెషల్ డ్రైవ్ కు కాలనీల నుండి వారి వంతు సహకారం అందించాలని తెలియజేశారు .

# జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల ఆకస్మిక తనిఖీ



**నేటి సాక్షి,నారాయణపేట, జూన్ 19 :**పేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో గురువారం జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ మరికల్ పాఠశాలను నారాయణపేట జిల్లా డి ఈ ఓ గోవిందరాజులు సందర్శించి 10 వ తరగతి విద్యార్థినిలను ఉపయోగం గురించి అడిగి తెలుసుకున్నారు. మరియు వారికీ ప్రతి 15 రోజులకు ఒక్కసారి రివ్వు చేసి వారియొక్క సామర్థ్యాలను వారి తల్లిదండ్రులకు తెలియజేయాలని ప్రధానోపాధ్యాయలకు సూచించారు, అదేవిధంగా పుస్తకాల, డ్రెస్ల ల డిస్ట్రిబ్యూషన్, గురించి విద్యార్థును అడిగి తెలుసుకున్నారు.

# జూరాల నుండి కోయిల్ సాగర్ కు సాగునీరు విడుదల

## పర్యవేక్షణ చేయని ఇరిగేషన్ అధికారులు .



**నేటి సాక్షి, నారాయణపేట, జూన్ 19 :** జూరాల ప్రాజెక్టు ద్వారా కోల్ సాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా తాగునీరు విడుదల చేశారు. జూరాల నుండి హెూల్ సాగర్ కు వెళ్లే కాల్వ పనులు ఇరిగేషన్ అధికారులు సక్రమంగా పరిశీలన చేసిన దాఖలాలు లేవని రైతులు ఆరోపిస్తున్నారు. ఇట్టి కాల్వలలో చెట్లు చెదారం కంప చెట్లు మొలిసి మొలసిన వాటిని తొలగించడంలో అధికారులు నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. తనైనా హెూల్సార్ ప్రాజెక్టు అధికారులు పర్యవేక్షణలో కాలువ పనులను పరిశీలించాలన్నారు. హెూల్ సాగర్ కి వెళ్లే కాల్వలో గడ్డి పిచ్చిముక్కలు కంప తొలగించే కార్యక్రమాలను చేపట్టాలని రైతులు అధికారులను కోరుతున్నారు.

# మరికల్ లో ఆశా కార్యకర్తల ఆధ్వర్యంలో ర్యాలీ



**నేటి సాక్షి,నారాయణపేట. జూన్ 19 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో గురువారం నిర్మూలనకు ప్రతి ఒక్కరు ఓఆర్ఎస్ ప్యాకెట్ను వాడాలంటూ ఆశా కార్యకర్తల ఆధ్వర్యంలో మరికల్ మండల కేంద్రంలో ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మరికల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ గోరువెచ్చని నీళ్లను ప్రతి ఒక్కరు తాగాలని అట్టి వాటర్ లో వారేజ్ ప్యాకెట్ను తప్పనిసరిగా వాడాలన్నారు. ఆశా కార్యకర్తల ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి అతిసారా వ్యాధిపై అవగాహన కల్పించడం జరుగుతుందని ఆయన వివరించాడు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరిమి, శ్రావణి, అర్చన, సూపర్వైజర్ ల్యాబ్ టెక్నీషియన్ అధికారులు మరియు హాస్పటల్ సిబ్బంది ఆశా కార్యకర్తలు ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కట్ట మైసమ్మ దేవాలయం నిర్మాణానికి విరాళం



**నేటి సాక్షి, నారాయణపేట, జూన్ 19 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో అమ్మవారి నూతన ఉన్న ప్రతిష్టాపన దేవాలయం నిర్మాణం కోసం మాజీ వైస్ ఎంపీపీ రూ, ఆర్థిక సహాయంగా విరాళాన్ని అందజేయడం జరిగింది. అదేవిధంగా ధన్వాడ మండల కేంద్రానికి చెందిన ప్రకాష్ రూ,1000 రూపాయలు విరాళంగా ఇవ్వడం జరిగింది. కట్ట మైసమ్మ దేవాలయం నిర్మాణ పనులు గ్రామస్తుల ఆధ్వర్యంలో చిరుగా కొనసాగుతున్నాయి.

# అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీ ఆవిష్కరణ

భారత్ ఇంగ్లండ్ మధ్య జరిగే టెస్ట్ క్రికెట్ సిరీస్ కు ఐసీసీ అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీగా నామకరణం చేసిన సంగతి తెలిసిందే. ఈ ప్రతిష్ఠాత్మక ట్రోఫీని జేమ్స్ ఆండర్సన్ , సచిన్ టెండూల్కర్‌లు ఆవిష్కరించారు. తమ పేరుతో ఇస్తున్న ట్రోఫీని చూసి ఇద్దరూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ ట్రోఫీకి కొత్త నామకరణం చేయాలని ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు మరియు భారత క్రికెట్ నియంత్రణ మండలి నిర్ణయించగా.. టెస్ట్ క్రికెట్ దిగ్గజాలు సచిన్ టెండూల్కర్(టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక పరుగులు - 15,921), జేమ్స్ అండర్సన్ (టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక వికెట్లు తీసిన పేసర్ - 704)ల సేవలను గౌరవిస్తూ వారిద్దరి పేర్లు కలిసి వచ్చేలా పెట్టారు.

గతంలో ఈ సిరీస్‌ను ఇంగ్లండ్‌లో 'పటౌడీ ట్రోఫీ', భారత్‌లో 'ఆంథోనీ డి మెల్లో ట్రోఫీ'గా పిలిచేవారు. అయితే జూన్ 14న ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ సందర్భంగా లార్డ్స్ క్రికెట్ గ్రౌండ్‌లో ఈ ట్రోఫీని ఆవిష్కరించాల్సి ఉన్నప్పటికీ అహ్మదాబాద్‌లో విమాన ప్రమాదం నేపథ్యంలో, నేటికి వాయిదా వేశారు. కాగా ఈ సిరీస్ జూన్ 20 నుంచి ఇంగ్లండ్‌లోని హెడింగ్లీ (లీడ్స్) వేదికగా ప్రారంభమవుతుంది.





## బెన్ స్టోక్స్ పునరాగమనం

### తొలి టెస్టుకు ఇంగ్లాండ్ జట్టు ప్రకటన

ఇండియాతో ఈనెల 20 నుంచి ప్రారంభం కానున్న తొలి టెస్టుకు ప్లేయింగ్ లెవన్ ను అనౌన్స్ చేసింది. మ్యాచ్ కు రెండు రోజులు ముందుగానే తుది జట్టును ప్రకటించి, ముందంజలో నిలిచింది. అందరి అంచనాలకు తగినట్లుగానే ఈ తుదిజట్టు ఉండటం విశేషం. ఇక రెగ్యులర్ కెప్టెన్ బెన్ స్టోక్స్ చాలా కాలం తర్వాత పునరాగమనం చేశాడు. అతను రావడంతో జట్టులో సమతూకం వచ్చింది. ఇక జట్టు విషయానికొస్తే ఓపెనర్లుగా విధ్వంసక ప్లేయర్లు జాక్ క్రాలీ, బెన్ డకెట్ ఆడతారు. వీరిద్దరూ ఇటీవల సూపర్ ఫామ్ లో ఉన్నారు. ఇటీవల జింబాబ్వేతో జరిగిన నాలుగు రోజుల టెస్టులో మంచి భాగస్వామ్యాలతో మ్యాచ్ ను మలుపు తిప్పారు. ముఖ్యంగా డకెట్.. అటు వైట్ బాల్ తో పాటు, ఇటు రెడ్ బాల్ తో నూ ఆకట్టుకుంటున్నాడు. క్రాలీ కూడా పెద్ద ఇన్నింగ్స్ ఆడతాడనే తన పేరును నిలబెట్టుకుంటున్నారు. వీరిద్దరూ ఓపెనింగ్ లో మంచి భాగస్వామ్యం అందించాలని టీమ్ మేనేజ్మెంట్ కోరుకొంటోంది. నెం.3లో ఒల్లీ పోప్, ఆ తర్వాత వరుసగా మాజీ కెప్టెన్ జో రూట్, హేరీ బ్రూక్, బెన్ స్టోక్స్, జామీ స్మిత్ బరిలోకి దిగుతారు. నిజానికి నెం.3లో ఆర్సీబీ స్టార్ జాకబ్ బెతెల్ కు అవకాశం కల్పించాలని భావించినా, అనుభవానికి పెద్ద పీట వేస్తూ, పోప్ ను ఆడిస్తున్నారు. ఇక నాలుగో నెంబర్లో దిగ్గజ ప్లేయర్ రూట్ ఆడుతున్నాడు. తను కూడా సూపర్ ఫామ్ లో ఉన్నాడు. గతనెలలో జింబాబ్వేపై మంచి ప్రదర్శన కనబర్చాడు. ఆ తర్వాత బ్రూక్ కూడా సత్తా చాటాలని భావిస్తున్నాడు. టెస్టులను కూడా టీ20 తరహాలో ఆడే బ్రూక్.. సొంతగడ్డపై తన పదును చూపించాలని భావిస్తున్నాడు. స్టోక్స్ తిరిగి రావడంతో అటు మిడిలార్డర్ బ్యాటర్ గానూ, ఇటు ఐదో బౌలర్ గానూ సేవలందించగలడు. తన రాక ఇంగ్లాండ్ కి ఎంతో పెద్ద ప్లస్ పాయింట్. ఆ తర్వాత జేమీ స్మిత్ ..వికెట్ కీపర్ బ్యాటర్ గా సేవలందించనున్నాడు. వైట్ బాల్ క్రికెట్లో డకెట్ తో కలిసి ఓపెనింగ్ చేసిన స్మిత్.. టెస్టుల్లో మాత్రం ఏడో స్థానంలో బరిలోకి దిగుతాడు. ఇక ఆల్ రౌండర్ క్రిస్ వోక్స్ అందుబాటులోకి రావడంతో బ్యాటింగ్ లో డెప్త్ పెరిగింది. గాయం కారణంగా డిసెంబర్ నుంచి ఆటకు దూరమైన వోక్స్ తిరిగి జట్టులోకి వచ్చాడు. పేసర్లుగా బైడెన్ కార్స్, జోష్ టంగ్ బరిలోకి దిగుతారు. ఇక ఏకైక స్పిన్నర్ గా షోయబ్ బషీర్ ఆడతాడు. గాయాలతో రెగ్యులర్ పేసర్లు జోఫ్రా ఆర్చర్, మార్క్ వుడ్ దూరం కావడం ఇంగ్లాండ్ కు కాస్త మైనస్ పాయింట్ అనడంలో ఎలాంటి సందేహం లేదు.

**భారత్ తో తొలి టెస్టుకు ఇంగ్లాండ్ ప్లేయింగ్ లెవన్:**

స్టోక్స్ (కెప్టెన్), డకెట్, క్రాలీ, పోప్, రూట్, బ్రూక్, స్మిత్, వోక్స్, టంగ్, కార్స్, బషీర్.

## నెట్స్‌లో గాయపడిన కరుణ్ నాయర్

### తొలి టెస్ట్‌కు దూరమయ్యే అవకాశాలు



ఇంగ్లండ్‌తో ఐదు టెస్ట్‌ల సిరీస్ ప్రారంభానికి ముందే టీమిండియాకు బిగ్ షాక్ తగిలింది. స్టార్ బ్యాటర్ కరుణ్ నాయర్ నెట్స్‌లో గాయపడినట్లు తెలుస్తోంది. నెట్స్‌లో ప్రాక్టీస్ చేస్తున్న సమయంలో ప్రసిధ్ కృష్ణ వేసిన బంతి కరుణ్ నాయర్‌కు బలంగా తాకినట్లు సమాచారం. దీంతో అతని పక్కటెముకలకు గాయమైందని వార్తలు వస్తున్నాయి. ఈ గాయం ధాటికి అతను ఇబ్బంది పడ్డాడని, ఆ తర్వాత మరోసారి బ్యాటింగ్ చేశాడని తెలుస్తోంది. అయితే గాయం తీవ్రత ఎక్కువైతే అతను తొలి టెస్ట్‌కు దూరమయ్యే అవకాశాలు ఉన్నాయి.ఇంగ్లండ్‌తో టెస్ట్ సిరీస్‌లో టీమిండియాకు కరుణ్ నాయర్ చాలా కీలకం. అతనికి కూడా ఈ సిరీస్ చాలా ముఖ్యం. 8 ఏళ్ల తర్వాత అతను మళ్లీ టీమిండియాలో చోటు దక్కించుకున్నాడు. కరుణ్ నాయర్ చివరిసారిగా 2017లో టెస్ట్ మ్యాచ్ ఆడాడు. ఈ మధ్య దేశవాళీ క్రికెట్‌లో నిలకడగా రాణించిన కరుణ్ నాయర్.. సెలెక్టర్ల దృష్టిని ఆకర్షించాడు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించడంతో టీమిండియా పిలుపును అందుకున్నాడు.కౌంటీ క్రికెట్ ఆడిన అనుభవం కూడా ఉండటంతో సెలెక్టర్లు అతనికి అవకాశం ఇచ్చారు. 2023, 2024 కౌంటీ ఛాంపియన్‌షిప్ సీజన్లలో నార్తంప్టన్ షైర్‌కు ప్రాతినిధ్యం వహించాడు. 10 మ్యాచ్‌ల్లో 736 పరుగులు చేశాడు. ఇందులో ఓ సెంచరీ కూడా ఉంది. రంజీ ట్రోఫీలో విదర్భ తరఫున 16 ఇన్నింగ్స్‌ల్లో 863 పరుగులు చేశాడు. ఇందులో నాలుగు సెంచరీలతో పాటు రెండు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. విజయ్ హజారే ట్రోఫీలో 8 ఇన్నింగ్స్‌ల్లో 779 పరుగులు చేశాడు.సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలోనూ 6 ఇన్నింగ్స్‌ల్లో 255 పరుగులు చేశాడు. ఈ ప్రదర్శనతో ఐపీఎల్ 2025 సీజన్‌లో కూడా అవకాశం అందుకున్న కరుణ్ నాయర్.. మెరుగైన ప్రదర్శన చేశాడు. ఇంగ్లండ్ పర్యటనలో భారత్-ఏ తరఫున ఇంగ్లండ్ లయన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో డబుల్ సెంచరీ సాధించి సూపర్ జోష్‌లో ఉన్నాడు. లీడ్స్ వేదికగా శుక్రవారం నుంచి ప్రారంభమయ్యే తొలి టెస్ట్‌తో ఈ సిరీస్‌కు తెరలేవనుంది. ఈ సిరీస్‌లో టీమిండియా మెరుగైన ప్రదర్శన చేయాలంటే.. కరుణ్ నాయర్ ఆడటం కీలకం. ఈ క్రమంలోనే అతని గాయం వార్తలు అభిమానులను ఆందోళనకు గురిచేస్తున్నాయి.

## శ్రీలంక- బంగ్లాదేశ్ మధ్య ఆసక్తిగా టెస్టు

శ్రీలంక, బంగ్లాదేశ్ మధ్య జరుగుతున్న టెస్టు మ్యాచ్ మూడో రోజు ముగిసే సరికి మొదటి ఇన్నింగ్స్‌లో లంకేయులు 127పరుగులు వెనకుబడి ఉంది. ఏంజెలో మాథ్యూస్ ఈ టెస్టు సిరీస్ తర్వాత రిటైర్ కాబోతున్నాడు. అందుకే శ్రీలంక టీం ఈ టెస్టు సిరీస్‌ను చాలా ఎమోషన్‌తో ఆడుతోంది. ఇవాళ శ్రీలంక తన మొదటి ఇన్నింగ్స్ ప్రారంభించిన కాసేపటికే బిగ్ షాక్ తగిలింది. లాహిరు ఉదర వికెట్‌ను కేవలం 41 పరుగుల వద్ద లంక కోల్పోయింది. పాతుం నిస్సంకకు దినేష్ చండీమల్ అండగా నిలబడ్డాడు. ఇద్దరు మంచి భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. కుదురుగా ఆడుతూ నిస్సంకా సెంచరీ చేస్తే దినేష్ హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. శ్రీలంక స్ట్రాంగ్ అవుతున్న క్రమంలోనే నయీం హాసన్ పెద్ద దెబ్బ తీశాడు. దినేష్‌ను బోల్తా కొట్టించాడు. 119 బంతులు ఎదుర్కొన్న దినేష్ 54 పరుగులు చేశాడు. అతని తర్వాత ఏంజెలో మాథ్యూస్ వచ్చి ఇన్నింగ్స్ చక్కదిద్దే ప్రయత్నం చేశాడు. ఓవైపు వికెట్లు పడుతున్నప్పటికీ నిస్సంకా మాత్రం వెనక్కి తగ్గలేదు. 150 పరుగులు చేశాడు. ఇలా నిస్సంక, మాథ్యూస్ మధ్య భారీ భాగస్వామ్యం నమోదు అవుతున్న క్రమంలో బంగ్లాదేశ్ మరో దెబ్బ తీసింది. 293 పరుగుల వద్ద మాథ్యూస్‌ను మొమినల్ హక్ బోల్తా కొట్టించాడు. దీంతో ఆఖరి టెస్టు మ్యాచ్ ఆడుతున్న మాథ్యూస్ భారీ ఇన్నింగ్స్ ఆడకుండానే పెవిలియన్ బాట పట్టాడు. తర్వాత నిస్సంకను కూడా హాసన్ మహ్మద్ బౌల్డ్ చేశాడు. ప్రస్తుతం క్రీజ్‌లో మెండీస్, ధనంజయ్ డి సెల్వా ఉన్నారు. శ్రీలంక మొదటి ఇన్నింగ్స్‌లో ఇంకా 127 పరుగుల వెనుకబడి ఉంది. బంగాదేశ్ తరఫున బౌలర్లు నహీద్ రానా మినహా మిగిలిన బౌలర్లు చెరో వికెట్ తీశారు. అంతకు ముందు బంగ్లాదేశ్ 9 వికెట్ల నష్టానికి 484 పరుగులతో మూడో రోజు ఇన్నింగ్స్ ప్రారంభించింది. హాసన్ మహ్మద్, నహిద్ రానా క్రీజ్‌లో ఉన్నారు. రెండ ఓవర్ల తర్వాత శ్రీలంక బౌరల్ ఫెర్నాండో రానాను అవుట్ చేయడంతో బంగ్లాదేశ్ మొదటి ఇన్నింగ్స్ ముగిసింది. మొత్తంగా 153 ఓవర్లు ఆడిన బంగ్లాదేశ్ 495 పరుగులు చేసింది. బంగ్లాదేశ్ బ్యాట్స్‌మెన్‌లో నజ్ముల్ హుసేన్, శాంటో ముష్ఫికర్ రహీమ్, లిట్టన్ దాస్ అద్భుతంగా రాణించడంతో ఫైటింగ్ స్కోర్‌ను శ్రీలంక ముందు ఉంచగలిగారు.నజ్ముల్ హుసేన్‌శాంటో 148 పరుగులు, ముష్ఫికర్ రహీమ్ 163 పరుగులు చేశాడు. లిట్టన్ దాస్ మరోసారి తన సెంచరీని మిస్ అయ్యాడు. 90 పరుగులు వద్ద అవుట్ అయ్యాడు. ఈ ముగ్గురు మినహా మిగతా బంగ్లా బ్యాట్స్‌మెన్ ఎవరూ రాణించలేదు. శ్రీలంక బౌలర్లో అసితా ఫెర్నాండో నాలుగు వికెట్లు తీసుకుంటే, మిలన్ రత్నాయకే, తరిందు రత్నాయకే చెరో మూడు వికెట్లు తీసుకున్నారు.




## గిల్‌క్రిస్ట్ వివాదాస్పద వ్యాఖ్యలు

### క్షమాపణలు చెప్పాలని సోషల్ మీడియాలో డిమాండ్

టీమిండియా యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌పై ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ ఆడమ్ గిల్‌క్రిస్ట్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశాడు. జైస్వాల్‌ను కుక్కతో పోల్చాడు. ఈ వ్యాఖ్యలపై భారత అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని జైస్వాల్‌కు బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని సోషల్ మీడియా వేదికగా డిమాండ్ చేస్తున్నారు. యశస్వి జైస్వాల్ ఆటతీరును కొనియాడుతూ గిల్‌క్రిస్ట్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఐదు టెస్ట్‌ల సిరీస్ కోసం ఇంగ్లండ్ పర్యటనకు టీమిండియా వెళ్లిన విషయం తెలిసిందే. శుక్రవారం నుంచి లీడ్స్ వేదికగా మొదలయ్యే తొలి టెస్ట్‌తో ఈ సిరీస్ ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌తో డబ్ల్యూటీసీ 2027 ఎడిషన్‌కు కూడా తెరలేవనుంది. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలకడంతో శుభ్‌మన్ గిల్ సారథ్యంలో టీమిండియా ఈ సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్‌ను ఉద్దేశించి మాట్లాడిన ఆడమ్ గిల్‌క్రిస్ట్.. యశస్వి జైస్వాల్‌పై ప్రశంసల జల్లు కురిపించాడు.ఇంగ్లండ్ పర్యటనలో టీమిండియాకు జైస్వాల్ కీలకంగా మారుతాడని, అతను టీమిండియా తదుపరి స్టార్ అని కొనియాడాడు. అయితే బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ సందర్భంగా మిచెల్ స్టార్క్‌తో జైస్వాకు జరిగిన మాటల యుద్ధాన్ని ప్రస్తావిస్తూ 'ప్రతీ కుక్కకూ ఓ రోజు వస్తుంది'అనే సామెతను ఉపయోగించాడు. ఆ రోజు స్టార్క్‌పై జైస్వాల్ పైచేయి సాధించి అద్భుతంగా ఆడాడని, అది అతని రోజని గిల్‌క్రిస్ట్ చెప్పుకొచ్చాడు.యశస్వి జైస్వాల్.. టీమిండియా తదుపరి సూపర్ స్టార్. విదేశాల్లో ఎలా ఆడాలో భారత ఆటగాళ్లకు చూపించాడు. ఓవర్‌సీస్ కండిషన్స్‌లో అతను ఇంకాస్త మెరుగైన ప్రదర్శన చేయాలి. క్రీజులో ఎక్కువ సమయం గడపాలి. ఓపికగా బ్యాటింగ్ చేయాలి. ఇంగ్లండ్ పర్యటనలో మెరుగ్గా రాణిస్తాడని ఆశిస్తున్నా. ఆస్ట్రేలియా పర్యటనలో స్టార్క్-జైస్వాల్ మధ్య నెలకొన్న వివాదం క్రికెట్ పరంగా మంచిదే. ఆటలో ఇలాంటి ఘటనలు సహజం. ప్రతీ కుక్కకూ ఒక రోజు వస్తుంది. ఆ రోజు జైస్వాల్‌ది. అందుకే ఆ రోజు స్టార్క్‌తో పాటు ఆసీస్‌పై అతను ఆధిపత్యం చెలాయించాడు. ఆ తర్వాతి మ్యాచ్‌ల్లో స్టార్క్ పుంజుకొని యశస్వి జైస్వాల్‌ను ఔట్ చేశాడు. భవిష్యత్తులో జైస్వాల్ మరింత మెరుగవుతాడు. అతని బ్యాటింగ్ మెరుపులే.. అతను ఎంత ప్రతిభావంతుడనే విషయాన్ని తెలియజేస్తాయి.'అని గిల్ క్రిస్ట్ చెప్పుకొచ్చాడు.జైస్వాల్‌పై గిల్ క్రిస్ట్ ప్రశంసల జల్లు కురిపించినా.. 'ప్రతి కుక్కకూ ఒక రోజు వస్తుంది'అనే ప్రతికూల సామెతను ఉపయోగించాడు. ఎందుకంటే ఈ సామెతను సాధారణంగా ఎవరికైనా ఒక్కసారి విజయం దక్కిందని, అది ఎప్పుడూ ఉండదని సూచించడానికి ఉపయోగిస్తారు. ఈ క్రమంలోనే గిల్‌క్రిస్ట్‌పై ఫ్యాన్స్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## సన్‌రైజర్స్ జట్టులో కీలక మార్పులు!



ఐపీఎల్ 2025 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్(ఎస్ఆర్‌హెచ్) తీవ్రంగా నిరాశపర్చింది. డిఫెండింగ్ రన్నరప్‌గా భారీ అంచనాలతో బరిలోకి దిగిన ఆరెంజ్ ఆర్మీ కనీసం ప్లే ఆఫ్స్ కూడా చేరకుండానే ఇంటిదారిపట్టింది. తమకే సాధ్యమైన విధ్వంసకర బ్యాటింగ్‌తో ఈ సీజన్‌ను ప్రారంభించిన సన్‌రైజర్స్.. అనూహ్యంగా వరుస పరాజయాలతో చతికిలపడింది. చివర్లో పుంజుకొని హ్యాట్రిక్ విజయంతో ఈ సీజన్‌ను ముగించింది. మొత్తం 14 మ్యాచ్‌ల్లో 6 గెలవడంతో పాటు ఓ మ్యాచ్ రద్దవ్వడంతో 13 పాయింట్స్ సొంతం చేసుకొని 6వ స్థానంతో సరిపెట్టుకుంది.మహమ్మద్ షమీ, నితీష్ కుమార్ రెడ్డి, ఇషాన్ కిషన్, ట్రావిస్ హెడ్, ప్యాట్ కమిన్స్, జీషన్ అన్సారీలు అంచనాలకు తగ్గట్లు ఆడలేకపోయారు. ముఖ్యంగా మహమ్మద్ షమీ, నితీష్ కుమార్ రెడ్డి వైఫల్యం సన్‌రైజర్స్ విజయవకాశాలను దెబ్బతీసింది. ఈ సీజన్ వైఫల్యం నేపథ్యంలో వచ్చే ఏడాదికి సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టులో కీలక మార్పులు చేసే అవకాశం ఉంది. జట్టు బలహీనతలను అధిగమించేందుకు భారంగా మారిన ఆటగాళ్లను వేలంలోకి వదిలేసే ఛాన్స్ ఉంది.స్పెషలిస్ట్ స్పిన్నర్ కోటాలో రూ. 2.40 కోట్లకు కొనుగోలు చేసిన ఆడమ్ జంపా ఆరంభంలోనే గాయంతో ఈ సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. అతని గైర్హాజరీ సన్‌రైజర్స్ విజయవకాశాలపై ప్రభావం చూపింది. అతను ఈ సీజన్‌లో 2 మ్యాచ్‌లు మాత్రమే ఆడి 2 వికెట్లు పడగొట్టాడు. ఓవర్‌సీస్ ప్లేయర్ అయిన జంపాను వదిలేసి ఐపీఎల్ 2026 మినీవేలంలో దేశవాళీ స్పిన్నర్‌ను సన్‌రైజర్స్ హైదరాబాద్ తీసుకునే అవకాశం ఉంది.మరో స్పెషలిస్ట్ స్పిన్నర్ రాహుల్ చాహర్ కూడా సన్‌రైజర్స్ హైదరాబాద్ కొంపముంచాడు. రూ. 3.20 కోట్లు పెట్టి కొనుగోలు చేసిన చాహర్ పేలవ ఫామ్‌తో తుది జట్టులో చోటే దక్కించుకోలేకపోయాడు. ఒకే ఒక్క మ్యాచ్ ఆడి ఒక్క ఓవర్ మాత్రమే బౌలింగ్ చేశాడు. అతని వైఫల్యం కూడా సన్‌రైజర్స్ హైదరాబాద్ అవకాశాలను దెబ్బతీసింది. రాహుల్ చాహర్‌ను కూడా ఆరెంజ్ ఆర్మీ వదులుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. అయితే ఐపీఎల్ 2026 మినీ వేలానికి ముందు రాహుల్ చాహర్ దేశవాళీ ప్రదర్శనపై ఈ నిర్ణయం ఆధారపడి ఉంటుంది. మూడో స్పెషలిస్ట్ స్పిన్నర్ జీషన్ అన్సారీ తన తొలి మ్యాచ్‌లోనే మూడు వికెట్లు తీసి ఆశలు రేకెత్తించాడు. కానీ ఆ తర్వాత ఆ జోరును కొనసాగించలేకపోయాడు. 10 మ్యాచ్‌ల్లో 9.84 ఎకానమీతో 6 వికెట్లు మాత్రమే తీసాడు. అతని వైఫల్యం కూడా సన్‌రైజర్స్ హైదరాబాద్ కొంపముంచింది. అయితే రూ. 40 లక్షలకే జీషన్ అన్సారీని కొనుగోలు చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్.. రిలీజ్ చేసే ముందు అతని ఫామ్‌ను పరిగణలోకి తీసుకునే ఛాన్స్ ఉంది.%జ%ఫినిషర్‌గా జట్టుకు ఉపయోగపడుతాడని భావించి రూ.3.20 కోట్లు పెట్టి కొనుగోలు చేసిన అభినవ్ మనోహర్ కూడా దారుణంగా విఫలమయ్యాడు. ఆరంభంలో వరుస మ్యాచ్‌ల్లో అవకాశం కల్పించినా అతను సద్వినియోగం చేసుకోలేకపోయాడు. 8 మ్యాచ్‌ల్లో 12.20 స్ట్రైకరేట్‌తో 61 పరుగులు చేశాడు. ఈ క్రమంలోనే అతన్ని వదిలేసి మరో భారత బ్యాటర్‌ను సన్‌రైజర్స్ హైదరాబాద్ తీసుకునే అవకాశం ఉంది. ఐపీఎల్ 2025 సీజన్ మెగా వేలంలో మహమ్మద్ షమీని రూ. 10 కోట్ల భారీ ధరకు సన్‌రైజర్స్ హైదరాబాద్ కొనుగోలు చేసింది. షమీ కోసం సుదీర్ఘ కాలంగా జట్టుకు ఆడిన భువనేశ్వర్ కుమార్‌ను కూడా వదులుకుంది. కానీ షమీ ఈ సీజన్‌లో తీవ్రంగా నిరాశపరిచాడు. 9 మ్యాచ్‌లు ఆడి 11.23 ఎకానమీతో 6 వికెట్లు మాత్రమే తీసాడు. వరుస అవకాశాలు ఇచ్చినా షమీ ప్రదర్శన మెరుగవ్వకపోవడంతో అతన్ని తుది జట్టు నుంచి తప్పించి బెంచ్‌కే పరిమితం చేశారు. షమీ లేని 5 మ్యాచ్‌ల్లో సన్‌రైజర్స్ మూడు విజయాలు నమోదు చేసింది. పైగా షమీ వయసు కూడా పైబడటంతో అతన్ని వదిలేసే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. ఫ్లాట్‌గా ఉండే ఉప్పల్ వికెట్‌పై షమీ ప్రభావం చూపలేకపోతున్నాడు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలు...






## నేరుగా ఓటీటీలోకి
# ఉప్పుకప్పురంబు

ఇండస్ట్రీలో కొన్ని కలయికలను అసలు ఎవరూ ఊహించలేం. అలాంటి కలయికల్లో ఒకటి సుహాస్, కీర్తి సురేష్. వీరిద్దరి కాంబోలో 'ఉప్పు కప్పురంబు' అనే సినిమా తేరకెక్కిన్న సంగతి తెలిసిందే అని. ఐవి శశి దర్శకత్వంలో ఈ సినిమాకు వసంత్ మరళీ కృష్ణ కథ అందించగా, ఎల్లనార్ ఫిల్మ్ ప్రై.లి బ్యానర్‌పై రాధికా లావు నిర్మిస్తున్నారు. 90ల బ్యాక్ డ్రాప్‌లో రూపొందిన ఈ సినిమాలో సెటైర్, కామెడీతో పాటూ ఓ సామాజిక సమస్య గురించి కూడా ప్రస్తావించినట్టు మేకర్స్ తెలిపారు. ఈ సినిమా ఆహ్లాదకరంగా, సెటైరికల్ గా ఉంటూనే ఆడియన్స్ ను ఎంతో ఆలోచింపచేసేదిగా ఉండనుందట.కాగా ఈ చిత్రం థియేటర్లలో కాకుండా నేరుగా ఓటీటీలో రిలీజ్ కానుంది. ఇప్పటికే ఓటీటీ రిలీజ్ డేట్‌ను కూడా అనౌన్స్ చేశారు మేకర్స్ .. 'ఉప్పు కప్పురంబు' సినిమా జులై 4 నుంచి ప్రపంచ వ్యాప్తంగా 240కు పైగా దేశాల్లో ప్రైమ్ వీడియోలో స్పెషల్ గా ప్రీమియర్ కానున్నట్టు తెలిపారు. తెలుగులో రిలీజ్ కానున్న ఈ సినిమా తమిళ, హిందీ, మలయాళ, కన్నడ భాషల్లో డబ్బింగ్ తో అందుబాటులోకి రానుంది. అయితే ఇప్పటికే టీజర్ ఆకట్టుకోగా.. తాజాగా ఈ మూవీ ట్రైలర్ కూడా రిలీజ్ చేశారు. కాగా ట్రైలర్ గనుక పరిశీలిస్తే.. ఊరి స్మశానంలో ఇంకా కేవలం నలుగురికి మాత్రమో చోటు ఉంటుంది. ఊరి పెద్దగా అధికారంలోకి వచ్చిన కీర్తి సురేష్ దాని ఎలా సాల్వ్ చేసింది? అనేది స్టోరి. కాగా విలేజ్ డ్రాప్ లో పూర్తి ఎంటర్ ట్రైనింగ్ మూవీ గా వస్తున్న ఈ మూవీలో కీర్తి లుక్ మొత్తం మార్చేసింది. చాలా రోజులకు బాబుమోహాన్ మంచి కం బ్యాక్ ఇచ్చినట్లు తెలుస్తోంది. సుహాస్ కూడా మంచి కామెడీ టైమింగ్ తో ఆకట్టుకున్నారు.

# 21న కన్నప్ప ప్రీ రిలీజ్ ఈవెంట్
## ప్రభాస్ వస్తాడా? అన్నదే ప్రశ్న

మంచు విష్ణు హీరోగా, ముకేశ్ కుమార్ సింగ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న పౌరాణిక చిత్రం 'కన్నప్ప'. జూన్ 27న విడుదల కాబోతున్న ఈ భారీ చిత్రంలో పలువురు స్టార్ అందరు భాగం అవుతున్నారు. కానీ ప్రేక్షకులను థియేటర్లకు రపించేది మాత్రం ప్రభాస్ ఒక్కరే అన్నది ఇండస్ట్రీలో స్పష్టంగా వినిపిస్తున్న మాట. ఈ విషయాన్ని విష్ణు కూడా బాగా తెలుసుకున్నారు. అందుకే సినిమా ట్రైలర్‌లో ప్రభాస్‌కి ఎక్కువ స్క్రీన్ స్పేస్ ఇచ్చేలా ప్లాన్ చేశారు. ఈ చిత్రంలో ప్రభాస్ పాత్ర సుమారు అరగంట పాటు ఉండనుందని, ఇది తన కెరీర్‌లో ప్రత్యేకంగా నిలిచే సినిమా అవుతుందని ప్రభాస్ కూడా ఇప్పటికే పలు సందర్భాల్లో చెప్పుకొచ్చారు. అయితే తాజాగా ఈ మూవీ ప్రీ-రిలీజ్ ఈవెంట్‌కు సంబంధించిన వార్త వైరల్ అవుతుంది. జూన్ 21న హైదరాబాద్‌లో సాయంత్రం 6 గంటలకు ఈ ప్రీ-రిలీజ్ వేడుక ఘనంగా జరగనుంది. ఇందులో నటించిన స్టార్ అందరితో పాటు మిగతా టీమ్ మొత్తం హాజరు కానుంది. కానీ ప్రభాస్ హాజరవుతాడా? అన్నది పెద్ద ప్రశ్నగా మారింది. ఇక ప్రభాస్ కూడా హాజరైతే ఈ ఈవెంట్‌కి మరింత జోష్ వస్తుందని అందరూ ఆశిస్తున్నారు. ఇప్పటికే మోహన్ బాబు వ్యక్తిగతంగా ఫోన్ చేసి ప్రభాస్‌ను ఆహ్వానించాడట. మరి చూదాం డార్లింగ్ వస్తారో రారో..




# కళ్లతోనే కవ్విస్తున్న కన్నడ భామ



కన్నడ భామ రుక్మిణి వసంత్ కళ్లతోనే కుర్రకారును కవ్విస్తున్నది. మొదటి సినిమాతోనే సూపర్ హిట్ అందుకున్న ఈ వయ్యారికి ఇప్పుడు సోషల్ మీడియా భారీ ఫాలోయింగ్ వచ్చేసింది. తెలుగుతోపాటు కన్నడలోనూ ఈ బ్యూటీకి వరుస ఆఫర్స్ క్యూ కట్టాయి. కన్నడలో శ్రీమురళీకి జోడిగా భఘీర చిత్రంలో నటించింది. ఈ సినిమా పర్లేదు అనిపించుకుంది.. అలాగే నిఖిల్ సరసన అప్పుడో ఇప్పుడో ఎప్పుడో చిత్రంలో నటించింది. ప్రస్తుతం కన్నడ, తెలుగులో మరిన్ని ఆఫర్స్ అందుకుంది. ఇటీవలే తమిళంలో విజయ్ సేతుపతి జోడిగా ఏస్ అనే సినిమాలో నటించింది. ఇక ఇప్పుడు ఎన్టీఆర్ నటిస్తున్న డ్రాగన్ సినిమాలోనూ ఛాన్స్ దక్కించుకుందని టాక్. ప్రశాంత్ నీల్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. సోషల్ మీడియాలో ఈ ముద్దుగుమ్మ చాలా యాక్టివ్ గా ఉంటుంది. తాజాగా రుక్మిణి తన ఇన్ స్టాలో షేర్ చేసిన ఫోటోస్ తెగ వైరలవుతున్నాయి. కవ్వించే కళ్లు.. నిషా చూపులతో చంపేస్తోంది ఈ చిన్నది. ప్రస్తుతం ఈ అమ్మడు ఫోటోలు చూసి ఫిదా అవుతున్నారు ఫ్యాన్స్.






## 8 వసంతాలతో లక్ పరీక్షించుకోనున్న
# కేరళ కుట్టి

మలయాళ ఇండస్ట్రీ నుండి ఎంతో మంది ముద్దుగుమ్మలు టాలీవుడ్‌లో తమ లక్ పరీక్షించుకునేందుకు వస్తుంటారు. అలా వచ్చిన మరో ముద్దుగుమ్మ అనంతిక సనిల్ కుమార్. 15 ఏళ్లకే యాక్టింగ్ కెరీర్‌లోకి అడుగుపెట్టింది ఈ కేరళ కుట్టీ. బేసికల్లీ క్లాసిక్ డ్యాన్సర్. యాక్టింగ్ పై ప్యాషన్‌తో నటనవైపు అడుగులేసిన అనంతిక రాజమండ్రి రోజ్ మిల్క్ చిత్రంతో టాలీవుడ్ తెరంగేట్రం చేసింది. మ్యాడ్‌లో నార్నే నితిన్‌కు జోడీగా నటించి బ్లాక్ బస్టర్ హిట్‌ను తన ఖాతాలో వేసుకుంది. కానీ ఆ ఆనందాన్ని మిగల్చేదు తమిళ ఇండస్ట్రీ. కోలీవుడ్‌లో నటించిన రెండు చిత్రాలు రైడ్, లాల్ సలామ్ బాక్సాఫీస్ దగ్గర బోల్తా పడ్డాయి. దీంతో కెరీర్ డైలామాలో పడిపోతున్న టైంలో వచ్చిందే 8 వసంతాలు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న 8 వసంతాలు మరికొన్ని గంటల్లో టాలీవుడ్ ప్రేక్షకులను పలకరించబోతోంది. పొయెటిక్, ఫీల్ గుడ్ మూవీగా తీసుకు వస్తున్న ఈ సినిమా కథ ఆమె చుట్టూనే తిరుగుతోంది. అయితే కుబేరకు పోటీగా రాబోతుంది. స్టార్ హీరోలకే థియేటర్లకు రావడం కష్టమౌతున్న ఈ టైంలో ఓ ఉమెన్ సెంట్రిక్ అండ్ లవ్ స్టోరీతో వస్తున్నసినిమా కోసం థియేటర్లకు వస్తారా అన్న డౌట్ వస్తోంది.

# పెద్ది సినిమా నుంచి మరో లుక్ విడుదల




రామ్ చరణ్ హీరోగా, జాన్వీ కపూర్ హీరోయిన్‌గా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న మోస్ట్ అవైటెడ్ చిత్రం 'పెద్ది'. ఇప్పటికే భారీ హైప్‌ను సెట్ చేసుకున్న ఈ ప్రాజెక్ట్ లో చాలామంది క్రేజీ స్టార్‌లు భాగమవుతున్నారు. వారిలో ఓటిటిలో సంచలనంగా నిలిచిన 'మిర్జాపూర్' సిరీస్ ఫేమ్.. మున్నా భయ్యా అంటేనే గుర్తుకు వచ్చే దివ్యేంద్ర శర్మ కూడా ఉన్నారు. ఈ సినిమాలో దివ్యేంద్ర శర్మ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఇటీవల విడుదలైన అతడి ఫస్ట్ లుక్ పోస్టర్ మంచి స్పందన రాబట్టింది. తాజాగా మేకర్స్ మున్నా భయ్యా పుట్టినరోజు సందర్భంగా మరో స్పెషల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో దివ్యేంద్ర క్రికెట్ బాల్ పట్టుకుని మాస్ లుక్‌లో పవర్‌ఫుల్ అవతారంలో కనిపిస్తున్నాడు. కాగా అతను ఈ సినిమాలో 'రామ్ బుజ్జి' అనే పాత్రలో కనిపించనున్నారని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఇప్పటికి ఈ పోస్టర్ సోషల్ మీడియాలో ట్రెండింగ్ అవుతుండగా ఫ్యాన్స్‌లో హైప్ పెంచేస్తోంది. ఈ భారీ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. వృద్ధి సినిమాస్ నిర్మాణం వహిస్తున్న ఈ సినిమా వచ్చే ఏడాది మార్చి 27న గ్రాండ్‌గా విడుదల కానుంది.

# నేడు కుబేర మూవీ విడుదల
## ఏపీలో టిక్కెట్ల పెంపునకు అనుమతి




నాగార్జున, ధనుష్, రష్మిక కీలక పాత్రల్లో నటించిన చిత్రం 'కుబేర' శేఖర్ కమ్ముల దర్శకుడు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ మూవీ జూన్ 20న తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల కానుంది. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్‌లో టికెట్ ధరల పెంపునకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. మల్టీప్లెక్స్, సింగిల్ స్క్రీన్ థియేటర్స్‌లో రూ.75 వరకూ పెంచుకునే వెసులుబాటు కల్పించింది. సినిమా విడుదలైన తేదీ నుంచి 10 రోజుల పాటు ఈ ధరలు అమల్లో ఉండనున్నాయి. మరోవైపు తెలంగాణలో మాత్రం టికెట్ ధరల విషయంలో ఎలాంటి మార్పు లేదు. ఈ విషయమై చిత్ర బృందం ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోలేదని సమాచారం. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని మల్టీప్లెక్స్, సింగిల్ స్క్రీన్ థియేటర్స్‌లో టికెట్ ధరలు యథాతథంగా ఉండనున్నాయి. ఇక 'కుబేర' మూవీ రన్‌టైమ్ అందరినీ ఆశ్చర్య పరుస్తోంది. సెన్సార్‌బోర్డు ఈ మూవీకి యూ/ఏ సర్టిఫికెట్ ఇచ్చింది. బోర్డు సూచనల మేరకు మార్పు చేర్పులు చేసిన తర్వాత 182 నిమిషాల 38 సెకన్ల నిడివితో 'కుబేర' థియేటర్స్‌లో విడుదల కానుంది. అంటే 3 గంటల 2 నిమిషాలకు పైనే మూవీ రన్‌టైమ్ ఉండటం గమనార్హం. ఇప్పటివరకూ అగ్ర కథానాయకులు, భారీ విజువల్ ఎఫెక్ట్స్ కలిగిన చిత్రాలు మాత్రమే 3 గంటలకు పైన ఉన్నాయి.


Printed, Published and Owned by **K. SUDHAKAR,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 8-4-25, 2-32/1, MUTHANNAPET, BEJJANKI , DACHARAM, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SUDHAKAR.** **RNI NO : TGTEL/25/A0100** Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



## పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ యూనిఫామ్ పంపిణీ




**నేటి సాక్షి మిర్యాలగూడ రూరల్ జూన్ 19:** వేములపల్లి మోడల్ స్కూల్ లో ఆరో తరగతి నుండి 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు గురువారం వేములపల్లి మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ చేతుల మీదుగా ఉచిత పాఠ్యపుస్తకాలు యూనిఫామ్ నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ భూక్య లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువు పట్ల అవగాహన కల్పిస్తూ ప్రభుత్వం అందిస్తున్న వసతులను వివరిస్తూ భవిష్యత్తు దిశా నిర్దేశం చేయడం జరిగింది కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ దీన సుజాత అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్లు

### ఎమ్మెల్సీ దండే విఠల్



**నేటి సాక్షి కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి జూన్ 19 :** కాగజ్ నగర్ మున్సిపల్ వార్డు నెంబర్ 26 లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి పేదవాడికి పక్క ఇండ్లు నిర్మించాలని సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పంపిణి పకడ్బందీగా అమలు చేస్తుంది అని ఆయన అన్నారు. ప్రజా ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేస్తున్నాం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల మున్సిపాలిటీ అభివృద్ధి సాధ్యం అని అన్నారు. వారి వెంట తాజా మాజీ చైర్మెన్లు మాజీ కౌన్సిలర్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## రాహుల్ గాంధీ అంటే 140 కోట్ల ప్రజలు నమ్మకం

### కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కందుల సమత ప్రకాష్



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం లో నవతరం కోరుతున్న నాయకత్వం,, 140 కోట్ల ప్రజల నమ్మకం,, సమైక్య భారత స్వాప్నికుడు.. రాహుల్ గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు..మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కందుల సమత ప్రకాష్ ఈరోజు మహేశ్వరం గ్రామం లో జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల రాహుల్ గాంధీ కి జన్మదిన సందర్భంగా స్కూల్లో చిన్న పిల్లలకు బుక్కులు పంపిణీ ఇవ్వడం జరిగినది ఈ యొక్క కార్యక్రమంలో మహేశ్వరం మండలం ఎస్టీసీఎల్ మాజీ రాజు నాయక్,పాండు నాయక్,మహేశ్వరం మండలం సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్,మరియు స్కూల్ హెడ్మాస్టర్ మరియు స్కూల్ టీచర్లుపాల్గొనడం జరిగింది

## నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ

### రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు నోటుబుక్లు, పెన్నుల పంపిణీ:రాజు గొల్లూరి



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లోకసభ ప్రతిపక్ష నేత భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా మహేశ్వరం మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజు గొల్లూరి ఆధ్వర్యంలో సుభాన్ పూర్ జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో కేక్ కట్ చేసి విద్యార్థులకు నోటుబుక్కులు,పెన్నులు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇమ్మడి ప్రవీణ్ పటేల్, కాంగ్రెస్ నాయకులు బొల్లు కుమార్, తిరుపతి రెడ్డి, రావుఫ్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఆవుల రమేష్, ఏర్పుల శ్రీశైలం, నర్రా శేఖర్, నాగేందర్ నాయక్, రవి నాయక్ భాస్కర్ నాయక్, రవీందర్ నాయక్, రాజు నాయక్, గుత్తి శ్రీను మరియు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేసిన స్నేహితులు

**నేటి సాక్షి, కొడిమ్యాల 19.జూన్ :** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నాచుపెల్లి గ్రామముకు చెందిన బొడ్డేలి ఆంజనేయులు. మమత. లకు. ముగ్గురు పిల్లలు ఉన్నారు. వారిలో పెద్ద కూతురు కృతిక (16)కు తల సేమియా అనే తీవ్రమైన రక్త లోపం ఉంది. ఈ వ్యాధి కారణంగా చిన్ననాటి నుంచి మందులు తీసుకోవాల్సి వస్తుంది. అలాగే ప్రతి 20 రోజులకు ఒకసారి హైదరాబాదులోని తలా సేమియా హాస్పిటల్ లో రక్తం ఎక్కించడం జరుగుతుంది. ఈ వ్యాధిని పూర్తిగా నయం చేయాలంటే B M T (బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంట్ ) చేయించాలి.దీనికి ఈమె తమ్ముడి బోన్ మ్యారో మ్యాచ్ అయింది. బెంగుళూరు లోని %దీ వీ జీ ఎ% ఆసుపత్రిలో ఈ చికిత్స చేయించాలి దీనికోసం 9.5 లక్షల రూపాయల ఖర్చు అవుతుందని డాక్టర్లు చెప్పడంతో నిరుపేద అయిన ఆంజనేయులు ఆర్థిక ఇబ్బందులు తెలుసుకొని తనతో చదువుకున్న చిన్ననాటి స్నేహితులు 1996-1997 పదవ తరగతి బ్యాచ్.మిత్రులు కలిసి చికిత్స నిమిత్తం తమ వంతు సహాయంగా 80000. రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఇంకా ఎవరైనా ఆర్థిక సహాయం చేస్తారని ఎదురు చూస్తున్న.



బొడ్డేలి ఆంజనేయులు Ac/ no 080410100181764 I F S C code. UBIN 0808041 Bank & branch.union bank kodimial Phon pye. Gpye no.7893757927 9908889280 6281920625 నా కూతురు మీద దయతలంచి ఆర్థిక సాయం చేయదలచుకునేవారు ఈ ఫోన్ నంబర్లకు సంప్రదించగలరని ప్రార్థన.

# తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర కీలకం

- **సమస్యల పరిష్కారంలో జాప్యం తగదు**
- **టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షు మామిడి సోమయ్య**

**నేటి సాక్షి-జనగామ:** తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో జర్నలిస్టులు నిర్వర్తించిన పాత్ర కీలకమని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో జర్నలిస్టులను ప్రభుత్వం విస్మరించడం సరైంది కాదని అన్నారు. సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం మరింత జాప్యం చేయడం తగదని, జర్నలిస్టుల దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. గురువారం జనగామలోని గాయత్రి గార్డెన్ లో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ద్వితీయ మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ...రాష్ట్రంలో మెజారిటీ జర్నలిస్టుల జీవన స్థితిగతులు దయనీయంగా మారుతున్నాయని, ముఖ్యంగా మండలస్థాయి విలేకరుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పదేళ్లు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా ద్రోహం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తుందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా.జర్నలిస్టుల సమస్యలను ఇంత వరకు పరిష్కరించలేదని ధ్వజమెత్తారు. ప్రభుత్వ జాప్యాన్ని నిరసిస్తూ త్వరలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామని ఆయన ప్రకటించారు. సమస్యలపై సమిష్టి పోరాటానికి జర్నలిస్టులు సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ పాలకుల పక్షం కాదని, ఈ సంఘం ఏ ఒక్క పత్రికకు,పార్టీకి అనుబంధం కాదని మామిడి సోమయ్య స్పష్టం చేశారు. రాష్ట్రంలో రెండు జర్నలిస్టు సంఘాలు పాలకుల పక్షాన నిలిచి జర్నలిస్టుల సమస్యలను విస్మరించాయని ఆయన విమర్శించారు. జర్నలిస్టులందరికీ ఉపయోగపడాల్సిన మీడియా అకాడమీని యూనియన్ సంస్థగా మార్చి తమ స్వప్రయోజనాల కోసం జేబు సంస్థగా వాడు కుంటున్నారని ఆయన ఆరోపించారు. చెట్టుపేరు చెప్పి కాయల మ్ముకున్నట్టు జర్నలిస్టుల పేరు చెప్పి అధికార పదవులు పొంది



పాలకులకు ఊడిగం చేస్తూ జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారని దుయ్యబట్టారు. అలాంటి జర్నలిస్టు సంఘాల పట్ల యావత్ జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. గత ప్రభుత్వం నుంచి ఈ ప్రభుత్వం వరకు జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వలేదని, చాలా ఏళ్ళుగా నడుస్తున్న అనేక చిన్న పత్రికలను ప్రభుత్వం గుర్తించకుండా అణచివేస్తున్నదని మామిడి సోమయ్య ఆందోళన వ్యక్తం చేశారు. అర్హత ఉన్న అన్ని చిన్న పత్రికలను ఎంపానల్మెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా కొత్త అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఇతర సంఘాల నుంచి పెద్దఎత్తున టీడబ్ల్యూజేఎఫ్ లో చేరుతున్నారని చెప్పారు. రాబోయే రెండు మూడు మాసాల్లో అన్ని జిల్లాల్లో ఫెడరేషన్ మహాసభలు పూర్తి చేసి పెద్ద ఎత్తున రాష్ట్ర మహాసభ నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) కార్యదర్శి పులిపలుపుల ఆనందం, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్ మాట్లాడుతూ, జనగామ జిల్లాలో ఫెడరేషన్ ను మరింత బలోపేతం చేయాలని కోరారు. టీడబ్ల్యూజేఎఫ్ సంఘం జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ, జర్నలిస్టులకు అండగా ఉంటుందని వారన్నారు. సన్నాహక కమిటీ కన్వీనర్ నరేష్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వల్లాల జగన్, కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, నేషనల్ కౌన్సిల్ మెంబర్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడితాడు బాపురావు, జనగామ జిల్లా కార్యదర్శి ఎనమల్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ జిల్లా సభ్యులకు రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య చేతుల మీదుగా గుర్తింపు కార్డులను అందజేశారు. టీడబ్ల్యూజేఎఫ్ జనగామ జిల్లా కార్యవర్గం ఎన్నిక. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) జనగామ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా నీలా నరేష్ బాబు (మెట్రో), ప్రధాన కార్యదర్శిగా చింతకింది కృష్ణమూర్తి (స్పాట్ వాయిస్), కోశాధికారిగా కూచన సుప్రీమ్ (టి ఛానల్ ), జిల్లా ఉపాధ్యక్షులుగా చింతల మధు కృష్ణ (మన సాక్షి గొంతుక), గంగరబోయిన జానకి రాములు(దిశ), నాసగోని శ్రీనివాస్(ప్రజాదర్బార్), కార్యవర్గ సభ్యులుగా జాజాల బాలయ్య (తెలుగు ప్రభ), భాగిర్తి నరేష్ (ప్రజాదర్బార్ )వేముల నరసింగం (జ్యోతి), రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా వల్లాల జగన్ (స్టైలైన్). ఎనమల్ల సత్యనారాయణ(జనం సాక్షి), నారబోయిన గోపాల్ (జనం సాక్షి), ఐఎఫ్ డబ్ల్యు జే జాతీయ కౌన్సిల్ సభ్యులుగా గూడూరు లెనిన్ (ప్రజాజ్యోతి) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# ఫోక్సో, ఎస్సీ, ఎస్టీ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేయాలి






- **రైతులను మోసం చేస్తూ నకిలీ విత్తనాలను విక్రయించే వారిపై ఉక్కు పాదం మోపాలి**
- **జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐ.పి.ఎస్**

**నేటి సాక్షి కొమురం భీమ్ ఆసిఫాబాద్. ప్రతినిధి జూన్ 19 :** పోలీసులు మీ కోసం కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించాలని పోలీస్ అధికారులకు సూచించిన ఎస్పీ నెలవారీ నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపిఎస్ ఈ రోజు జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపిఎస్ జిల్లా పోలీస్ కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ.... ప్రతీ కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. ఫోక్సో, ఎస్సీ, ఎస్టీ కేసులలో త్వరితగతిన ఇన్విస్టిగేషన్ పూర్తి చేయడంతో పాటు , బాధితులకు త్వరితగతిన కంపెన్సేషన్ (పరిహారం) వచ్చేలా చూడాలని అన్నారు. పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ గస్తీ నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు, మట్కా, జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి ప్రజలలో అవగాహన కల్పించి తమ తమ నివాస ప్రాంతాల్లో మరియు వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చేయాలని తెలిపారు. ప్రాపర్టీ కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు. వర్షాకాలంలో అధిక వర్షాలు సంభవించినపుడు లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసే విధంగా ముందస్తుగానే ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలను నడుపుతూ, ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారి గురించి నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి పట్టుబడిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి (బ్లాక్ స్పాట్స్) వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్ లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు. పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశంలో కాగజ్ నగర్ డిఎస్పి రామానుజం, డీసీఆర్బీ డిఎస్పీ విష్ణు మూర్తి , జిల్లాలోని సర్కిల్ ఇన్స్పెక్టర్స్,ఆర్.ఐ లు, సబ్ ఇన్స్పెక్టర్స్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం
20 జూన్ 2025


# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

## యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకారపు అరుణ్ బుక్స్ పెన్స్ పెన్సిల్స్ పంపిణి



**నేటి సాక్షి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిది జూన్ 19 :** ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాలతో ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా వెంకటేరెడ్డి నగర్ ప్రాథమిక పాఠశాల లో ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులూ ఆకారపు అరుణ్ పటేల్ 1000 నోట్ బుక్స్ పెన్స్ పెన్సిల్స్ మధ్యాహ్న భోజనం పంపిణీ చేయడం జరిగింది. అరుణ్ మాట్లాడుతూ గురువారం తెలంగాణలో గవర్నమెంట్ స్కూల్ 550 కొత్త స్కూల్స్ శంకుస్థాపన మ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేయడం జరిగింది. ఈ రాష్ట్రంలో ఉన్న ప్రతి పిల్లలు గవర్నమెంట్ స్కూల్లో చదువుకోవాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమానికి హబ్సిగూడ డివిజన్ అధ్యక్షులు విజయకుమార్ , ఉపేందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి ధర్మనాయక్, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్, హబ్సిగూడ డివిజన్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ వాసు నాయక్, శ్రీ రాముల వారి టెంపుల్ డైరెక్టర్ శ్రీనివాస్ చారీ, సంపత్, మల్లయ్య, ఇందిరమ్మ కమిటీ మెంబెర్ సురేష్, చైతన్య,హనుమాన్ టెంపుల్ డైరెక్టర్ రఘు,వెల్లి గుట్ట డైరెక్టర్ ప్యాట మురళి యూత్ కాంగ్రెస్ జంగీర్, ముస్తఫా, సీనియర్ నాయకులు మల్లునాయక్, భాను, భాస్కర్, సైదులు, ప్రకాష్, బొట్టు యాదగిరి, కంకయ్య, సోమయ్య, పాషా, చోట,అశోక్,అరుణ్ మహిళా నాయకురాలు లక్ష్మి,పావని, ధనలక్ష్మి, సంధ్య,మంజుల యాకమ్మ స్కూల్ ప్రిన్సిపాల్ మిచియల్ రెడ్డి పిల్లల తల్లితండ్రులు పాల్గొన్నారు.

# జెల్ పల్లిలో భార్య ఇద్దరు పిల్లలు అదృశ్యం

- జల్‌పల్లి ఎన్‌క్లేవ్ లో కుటుంబ కలహం..
- భార్యపై చేయి చేసుకున్న భర్త



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం లో ఘటన 19.06.2025 ఉదయం 10:00 గంటలకు, జాతవత్ వెంకటేష్ S/o రాంజీ, వయస్సు 32 సంవత్సరాలు, వృత్తి:డ్రైవర్, నిత్య ఎన్‌క్లేవ్, జల్‌పల్లి, రంగారెడ్డి జిల్లా పోలీస్‌స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. పోలీసుల వివరాలు ప్రకారం ఫిర్యాదుదారుడు తన భార్య మరియు ఇద్దరు పిల్లలతో కలిసి గత 6 సంవత్సరాలుగా జల్‌పల్లిలో నివసిస్తున్నాడు. 17.06.2025 సాయంత్రం సుమారు 7:00 గంటలకు, ఫిర్యాదుదారుడు మరియు అతని భార్య మధ్య వైవాహిక వివాదం ఏర్పడింది,దాంతో రాత్రి గొడవలో అతను ఆమెను కొట్టినట్లు పేర్కొన్నారు. అనంతరం, అతను పనికి వెళ్ళిపోయాడు. 18.06.2025 ఉదయం 06:00 గంటలకు విధుల నుండి తిరిగి ఇంటికి వచ్చేటప్పుడు, అతని భార్య పిల్లలతో కలిసి ఇంటి నుండి వెళ్లిపోయినట్లు గమనించగా, అప్పటి నుండి ఆమె తిరిగి రాలేదని పేర్కొన్నారు. చుట్టుపక్కల, బంధువుల వద్ద వెతికినా ఆమె ఎక్కడ కనిపించలేదని తెలిపారు. తప్పిపోయిన వారి వివరాలు ఈ విధంగా ఉన్నాయి:భార్య: ముఖం: ఓవల్,రంగు: ఫెయిర్, ఎత్తు: 5 అడుగులు 2 అంగుళాలు. ముదటి కుమారుడు సుశాంత్ :ముఖం: ఓవల్, రంగు: ఫెయిర్, ఎత్తు: 3 అడుగులు 8 అంగుళాలు. చిన్న కుమారుడు శ్రీశాంత్: ముఖం: ఓవల్, రంగు: ఫెయిర్, ఎత్తు: 3 అడుగులు. ఫిర్యాదుదారుడు, అవసరమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు.

# మన సంస్కృతి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యాసామగ్రి పంపిణీ

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న భాను ప్రకాష్ రెడ్డి



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) రామచంద్రపురం :** మనం చేస్తున్న మంచి పని శాశ్వతంగా నిలిచిపోతుందని మనం చేసే మంచి పనులే మనల్ని కాపాడుతుందని టిటిడి బోర్డు సభ్యులు భాను ప్రకాశ్ రెడ్డి అన్నారు. గురువారం రామచంద్రాపురం మండలంలో మన సంస్కృతి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యాసామాగ్రిని పంపిణీ చేశారు. తిరుపతి జిల్లా రామచంద్రాపురం కే కే వి పురం ఎంపీపీ పాఠశాలలో గురువారం మన సంస్కృతి సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యా సామాగ్రి అందజేసే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి పాల్గొని విద్యార్థులకు విద్యా సామాగ్రి అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో మంచి చేయాలని సంకల్పంతో మన సంస్కృతి సేవ ట్రస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.. విజయ్ కుమార్ యూఎస్ఏ సహాయ సహకారాలతో మనసంస్కృతి ట్రస్ట్ ఆధ్వర్యంలో గతంలో బాలికల హాస్టల్లో వేడినీళ్ల కోసం గీజర్, రెండు టీవీలు దాదాపు లక్ష రూపాయలు వేయంతో ఏర్పాటు చేశారని అలాగే ఈరోజు కూడా ఈ పాఠశాలలో పుస్తకాలు పంపిణీ చేస్తున్నారని , అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న మన సంస్కృతి వ్యవస్థాపకు కాయం హరినాథ్ రెడ్డిని కొనియాడారు. విద్యార్థులందరూ చక్కగా చదువుకుని చదువుకున్న పాఠశాలకు, జన్మనిచ్చిన తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకున్న రావాలని కోరారు. అనంతరం పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో మన సంస్కృతి ట్రస్ట్ సభ్యులు జయరాం, మునయ్య, చండీశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దేశం కోసం ప్రాణాలు అర్పించిన కుటుంబం గాంధీలదే



## కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీలో..దేశం కోసం ప్రాణాలు అర్పించిన కుటుంబం గాంధీలదేనని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి గుర్తు చేశారు. ఇందిరమ్మ, రాజీవ్ గాంధీల వారసుడు, భావిభారత ప్రధానమంత్రి రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.కేఎల్ఆర్ సూచన మేరకు కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో రక్తదానం చేశారు. తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి... కార్యకర్తలు సంబురాలు జరుపుకున్నారు. రాష్ట్రంలోనే కాదు... దేశంలోనూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే... ప్రతీ పేదవాడికి సంక్షేమ పథకాలు అందుతాయని కిచ్చెన్న అన్నారు.బీజేపీ హయాంలో కేవలం కార్పొరేట్ వ్యవస్థలే బాగుపడుతున్నాయని... బీదవాళ్లకు ఎలాంటి సహాయం, అభివృద్ధి ఫలాలు అందటం లేదని లక్ష్మారెడ్డి గుర్తు చేశారు.బీసీలకు 42శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ, కులగణన చేసి దేశానికే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి ఆదర్శంగా నిలిచారని కేఎల్ఆర్ అన్నారు. కాంగ్రెస్, రాహుల్ గాంధీతోనే దేశానికి సామాజిక న్యాయం అన్ని రంగాల్లో, అన్ని వర్గాలకు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని జైకాంగ్రెస్, జైరాహుల్, జైరేవంత్, జైకేఎల్ఆర్ అంటూ నినాదాలు చేశారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

## రక్తదానం చేసేందుకు భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :**రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గం సరూర్నగర్ డివిజన్ కొత్తపేట చౌరస్తాలోని ఎన్ఎస్ యుఐ నాయకులు రంజిత్ ఆధ్వర్యంలో భావి భారత ప్రధానమంత్రి, ఎంపీ, కాంగ్రెస్ అగ్రనేత శ్రీరాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా నిర్వహించిన రక్తదానం కార్యక్రమం పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి సభ్యులు దేప భాస్కర్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మండల కేంద్రంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**నేటి సాక్షి,గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్):** గన్నేరువరం మండల కేంద్రంలో బావి భారత ప్రధాని ఎంపీ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతరెడ్డి, జిల్లా కార్యదర్శి బొడ్డు సునీల్, గ్రామ శాఖ అధ్యక్షులు చింతల శ్రీధర్ రెడ్డి, మాతంగి అనిల్, రాపోల్ నవీన్, నల్ల చంద్ర రెడ్డి, చింతలపల్లి నరసింహారెడ్డి, దుడ్డు మల్లేశం, నక్క దామోదర్ , బద్దం సంపత్ రెడ్డి, తిరుపతి గౌడ్, న్యాత జీవన్, సంజీవ్ నాగయ్య, మామిడిపల్లి అంజయ్య, మల్లేశం గౌడ్, రంగన్న వేణి సతీష్ కయ్యం సంపత్ , అజయ్ కుమార్, మంగరాపు అనిల్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**నేటి సాక్షి, నారాయణపేట, జూన్ 19 :**కాంగ్రెస్ పార్టీ నాయకుడు పార్లమెంటు సభ్యుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలోని ఇంద్ర గాంధీ చౌరస్తాలో గురువారం మరికల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు హరీష్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మరికల్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నారాయణపేట జిల్లా నాయకులు సూర్య మోహన్, రెడ్డి గొల్ల కృష్ణయ్య, మండల అధ్యక్షులు బేలగొంది వీరన్న, సీమ గోపాల్, ఎల్ రాములు, రామకృష్ణారెడ్డి, గుప నర్సింలు, చెన్నయ్య, గోవర్ధన్ టైసన్ రఘు, పోలెమోని రాజు, గొల్ల రాజు, రామకృష్ణ, మహమ్మద్, ఆనంద్ కుమార్, తిరుమలయ్య అల్ల ప్రకాష్, బొంత మొగులయ్య, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్న రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి

## రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రివర్యులు ని సన్మానించిన గద్వాల ఎమ్మెల్యే



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** గురువారం జోగులాంబ గద్వాల జిల్లా లో శ్రీ బీచుపల్లి ఆంజనేయ స్వామి వారిని దర్శనానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గారు అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు గారు శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులను పొందడం జరిగింది రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ గారికి గద్వాల్ ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురవ హనుమంతు, మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, వినియోగదారులు ఫోరం మాజీ చైర్మన్ గట్టు తిమ్మప్ప జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి రమేష్ నాయుడు జి వేణుగోపాల, మాజీ జెడ్పిటిసి రాజశేఖర్ మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, నాయకులు ఉరుకుంద, నవీన్ రెడ్డి, వంట భాస్కర్, రామాంజనేయులు నాగేంద్ర యాదవ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...
11
శుక్రవారం
20 జూన్ 2025

# రైతు ప్రభుత్వంలో అన్నదాతలకు అన్యాయం జరగదు

## విపక్షాల రాజకీయ రాద్ధాంతాన్ని కర్షకులు నమ్మొద్దు- కెఎల్ఆర్



**నేటి సాక్షి ప్రతినిది,మహేశ్వరం(చిక్కిరి. శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం వ్యవసాయం చేసే ప్రతీ అన్నదాతకు రైతుభరోసా అందేలా కృషి చేస్తానని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. కందుకూరు, మహేశ్వరం మండలాలను అర్బన్ ప్రాంతాలుగా గుర్తించటం వల్ల భరోసా ఆగిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయమంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లి ప్రతీ రైతుకు భరోసా డబ్బులు అందేలా చూస్తానని లక్ష్మారెడ్డి అన్నారు. మహేశ్వరం మార్కెట్ కమిటీ సభ్యులు కిచ్చెన్న దృష్టికి తీసుకురావటంతో... వెంటనే సంబంధిత వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి సమస్యను తీసుకెళ్లారు కేఎల్ఆర్. అర్బన్ ప్రాంతంలో భూములున్న రైతులందరికీ ఇవ్వాలని కోరుతానని కిచ్చెన్న చెప్పారు. మహేశ్వరం మండలంలో 12వేల 978 ఎకరాలు, కందుకూర్ లో కొంత భూమి, బాలాపూర్ మండలంలో 3వేల ఎకరాలను అర్బన్ ప్రాంతంగా గుర్తించటం వల్ల భరోసా ఆగిందన్నారు. అర్బన్ ప్రాంతంలో సైతం సీజన్ బట్టి పంటలు, మామిడి, జామ, కూరగాయలు, పండ్ల తోటల రైతులకు ఇబ్బందు లు లేకుండా తప్పకుండా రైతు భరోసా, బీమా, సబ్సిడీలు అందేలా కృషి చేస్తానని కేఎల్ఆర్ అన్నదాతలకు భరోసా ఇచ్చారు. రైతు ప్రభుత్వంలో ఏ ఒక్క కర్షకుడికి అన్యాయం జరగదన్నారు. విపక్షాల రాజకీయ రాద్ధాంతాన్ని ఎవరూ పట్టించుకోవద్దని కిచ్చెన్న తెలిపారు.

# బెజ్జంకిలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**నేటి సాక్షి, బెజ్జంకి :** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత ఎంపీ రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని బెజ్జంకి మండల కేంద్రంలో మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఎంసి చెర్మెన్ పులి కృష్ణ మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత ఎంపీ రాహుల్ గాంధీనీ రాబోయే రోజుల్లో ప్రధానమంత్రి గా చూడాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారని అన్నారు. రాహుల్ గాంధీకి భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అయ్యే అవకాశాలు ఉన్నా, తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీ ఒక్క మాటతో అప్పటి ఆర్థిక శాఖ మంత్రి మన్మోహన్ సింగ్ ను ప్రధానమంత్రిని చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని, రాహుల్ గాంధీకి మండల కాంగ్రెస్ పార్టీ తరుపున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఏఎంసి వైస్ చైర్మన్ చిలువేరి శ్రీనివాస్ రెడ్డి, ఆలయ చైర్మన్ జెల్లా ప్రభాకర్, డైరెక్టర్ లు బండిపెల్లి రాజు, బోనాల మల్లేశం,రావుల నరసయ్య, లింగాల శ్రీనివాస్, జహంగీర్, గూడెల్లి శ్రీకాంత్, జేరిపోతుల మధు, బోనగాం రమేష్, కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు భరోసా నిధుల కోసం వినతి పత్రం

**నేటి సాక్షి : జిన్నారం :** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గంలోని రెండు మండలల్లోని రైతులకు భరోసాను రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేసింది. పటాన్చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా, దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఆయన వెంటనే స్పందించి జిల్లా కలెక్టర్ గారిని సమాచారం తెలుసుకొనగా బొల్లారం మున్సిపాలిటీనీ జిహెచ్ఎంసి పరిధిలో కలిపే ప్రయత్నం ఉండటం చేత ఈ రైతు భరోసా నిధులను నిలిపివేశారని తెలిపారు. మంత్రి దామోదర్ రాజనర్సింహా, గారి ఆదేశాలు జారీ చేస్తూ ఈ రెండు రోజుల్లో వెంటనే జిన్నారం, పటాన్చెరు, మండలాల్లో రైతులకు రైతుభరోసా నిధులు వారి ఖాతాల్లో జమ కావాలని జిల్లా కలెక్టర్ కి ఆదేశాలు జారీ చేశారు. రైతుభరోసా సమస్యపై వెంటనే స్పందించిన జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, పటాన్చెరువు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ గౌడ్, జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డే కృష్ణ, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.



# క్యూబా కాలనీవాసులకు భరోసా కల్పించిన ఎమ్మెల్యే



## క్యూబా కాలనీవాసులకు భరోసా కల్పించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని జల్పల్లి మునిసిపాలిటీ పరిధిలోని క్యూబా కాలనీలో ఎన్నేళ్లుగా నివసిస్తూ తాము నిర్మించుకున్న ఇళ్లపై భయాందోళనలో ఉన్న నివాసితులకు బిమాజీమంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి బి అండగా నిలిచారు. ఇటీవల హైడ్రా అధికారులు కొందరు కాలనీవాసులకు ఇచ్చిన నోటీసులపై స్పందించిన ఆమె, స్వయంగా క్యూబా కాలనికి వెళ్లి పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా కాలనీవాసుల ఆందోళనను సమీక్షించిన ఎమ్మెల్యే "ఇవాళ కష్టపడి ఒక్కొక్క రూపాయి కూడబెట్టి నిర్మించుకున్న ఇళ్లు వీరికి జీవనాధారంగా మారాయి. వీళ్లు అక్రమంగా భూమిని ఆక్రమించినవారు కారు. రెక్కాడితే డొక్కాడే జీవితం గడిపే సామాన్య ప్రజల ఇళ్లు కూల్చేయడం అన్యాయం. ఈ చర్యలు మానుకోవాలి" అని హైడ్రా చర్యలను ఖండించారు. తదనంతరం ఎమ్మార్వోతో నేరుగా ఫోన్లో మాట్లాడిన ఆమె, కాలనీవాసులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టంగా ఆదేశించారు. ప్రజలు గుండె నొప్పితో నివసించకుండా భరోసాతో ఉండేలా చూడటం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. ఇకపై స్థానికుల అభివృద్ధి కి కట్టుబడి పని చేస్తామని ఆమె భరోసా ఇచ్చారు. అనంతరం జల్పల్లి మునిసిపాలిటీ 28వ డివిజన్లో నూతనంగా నిర్మించిన సిసి రోడ్ పనులను కూడా ఆమె పరిశీలించి, పనుల నాణ్యతపై అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# పలు పాఠశాలలను సందర్శించిన విద్యాశాఖ అధికారి



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** గురువారం కేటి దొడ్డి మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు మండల పరిధిలోని పాతపాలెం నందిన్నె కేటి దొడ్డి పాఠశాలలను గురువారం సందర్శించి తరగతి గది పరిశీలన బడిబాటకు సంబంధించిన వివరాలు కొత్త అడ్మిషన్ వివరాలు ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు అలాగే విద్యార్థులకు యూనిఫామ్స్ అందజేసి ఆయా పాఠశాలలకు విద్యార్థులకు యూనిఫామ్స్ ఇబ్బంది లేకుండా పంపిణీ చేయాలని ఆదేశించారు అదే విధంగా అనంతరం ఆయా పాఠశాలలో మధ్యాహ్న భోజనం ను పరిశీలించారు ప్రతి తరగతి గోడ పైన మధ్యాహ్నం భోజనం మెనూ కార్డ్ అతికించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో నందిన్నె ప్రధానోపాధ్యాయులు విజయభాస్కర్ మురళి సి ఆర్ పి శివరాజ్ పాల్గొన్నారు....

# మెట్ పల్లిలో వాహనాల తనిఖీ



**నేటి సాక్షి, మెట్ పల్లి :** పట్టణంలో గురువారం జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఆదేశాలతో స్థానిక సిఐ అనిల్ ఆధ్వర్యంలో పోలీస్ లు పలు కూడలాల్లో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా నూట పదహారు ద్విచక్ర వాహనాలను అదుపులో తీసుకోని జర్మాన విధించారు. ఈ కార్యక్రమం లో మెట్ పల్లి, మల్లాపూర్ ఎస్ ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ



**నేటి సాక్షి, కొడిమ్యాల జూన్ 19 :** కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామంలోని ప్రభుత్వ మండల పరిషత్ ప్రైమరీ పాఠశాలలోనీ విద్యార్థులకు అనంతరం (నాచుపల్లి)నవాబ్ పేట మండల పరిషత్ ప్రైమరీ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు గురువారం కొండగట్టు గిరిప్రదక్షిణ. హనుమాన్ సేవా సమితి సభ్యులు, చెన్న దేవేందర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండగట్టు గిరి ప్రదర్శన వ్యవస్థాపకులు సురేష్ ఆత్మారాం మహారాజ్ సూచనల మేరకు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరి ప్రదక్షిణ హనుమాన్ సేవా సమితి సభ్యులు చెన్న దేవేందర్ కంచర్ల గంగాచారి కొండూరు ప్రవీణ్ బాలే గణేష్ పైడిపల్లి సతీష్ రావు, అబ్బిడి శ్రీనివాస్ రెడ్డి ,నాచుపల్లి మండల పరిషత్ ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాంపల్లి రాజేశం ఉపాధ్యాయులు సుధీర్ నవాబ్ పేట మండల పరిషత్ ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవి ఉపాధ్యాయులు సిహెచ్ రామక్రిష్ణరెడ్డి ఉపాధ్యాయురాలు లావణ్య తదితరులు పాల్గొన్నారు.

మహేశ్వరం గడ్డపై రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు

# మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు బంగారుగళ్ల లాజర్



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవుల యాదయ్య, మహేశ్వరం దేవాలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య, మాజీ ఎంపీపీ అధ్య నాయక్, మహేశ్వరం మండలం మాజీ ఎస్టీసీఎల్ రాజు నాయక్ , పాండు నాయక్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుభాష్, మహేశ్వరం మండలం ఎస్సిసిఎల్ ఉపాధ్యాయులు వోతుల నారాయణ,అర్చన నాయక్ , లోకేశ్వర్ రెడ్డి, మదిలాపురం పాండు ,మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగినది

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం
20 జూన్ 2025


# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ప్రొసీడింగ్ పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే , జిల్లా కలెక్టర్



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :**గురువారం గద్వాల నియోజకవర్గం లో గట్టు మండల కేంద్రము లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గా ప్రభుత్వం అమలు చేసిన ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయిన వారికి అర్హులైన ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ గారు హాజరయ్యారు. ఎమ్మెల్యే గారు, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాలను అందించడం జరిగింది. ఎమ్మెల్యే కి జిల్లా కలెక్టర్ కి, గ్రామ మాజీ ఎంపీపీ, పిఎసిఎస్ ఛైర్మన్ నాయకులు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు.

**ఎమ్మెల్యే మాట్లాడుతూ....**

గతంలో ఈ ప్రాంతంలోని ప్రజలు వలసలుగా వెళ్లేవారు కానీ నేను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి మీ ప్రాంతంలోని ప్రజల అభివృద్ధి కొరకు కృషి చేయడం జరిగింది ఈ ప్రభుత్వాలు వచ్చిన ప్రభుత్వం తో వప్పించి ప్రభుత్వం నుండి నిధులను తీసుకొచ్చి ఈ ప్రాంత అభివృద్ధి కొరకు సాయి శక్తుల చేయడం జరిగినది తెలిపారు. ఇప్పుడిప్పుడే గట్టు మండలం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుంది. అదేవిధంగా విద్యార్థులు కూడా ఉపాధ్యాయుల పోలీసులుగా ఉద్యోగాలను సాధించడం జరిగింది మరి కొంతమంది విద్యార్థులు మెడికల్ కాలేజీలో సీటును పొంది వైద్య రంగంలో కూడా రాణించడం జరుగుతుంది. ఇదే విధంగా భవిష్యత్తులో గట్టు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల ప్రకారం ఆరు గ్యారెంటీ లో భాగంగా ఇప్పటికే రెండు గ్యారెంటీ లను పూర్తి చేయడం జరిగింది. మహిళా ఫ్రీ, 500 రూపాయల సబ్సిడీ గ్యాస్ సిలిండర్ల, 200 యూనిట్ల ఉచిత కరెంటు, రైతులకు రైతు రుణమాఫీ రైతు బంధు, రేషన్ కార్డులు, సన్న బియ్యం అందించడం జరుగుతుంది ఎన్నో ఏళ్లుగా పేద ప్రజలు సొంత ఇంటి లేక కూలి గుడిసెలో నివసిస్తున్న వారికి ప్రభుత్వము ఐదు లక్షల రూపాయలు ఖర్చుపెట్టి ఇందిరమ్మ ఇల్లు ద్వారా ప్రతి నిరుపేద కుటుంబానికి 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లును కట్టించి ప్రతి ఒక్క పేద ప్రజల సొంతింటి కలను ఇందిరమ్మ ఇల్లు తోనే సాధ్యమవుతుందని తెలిపారు.గద్వాల నియోజకవర్గ లో మొదటి విడతగా 3500 ఇండ్లు మంజూరు కావడం జరిగింది . ఇందులో గట్టు మండలానికి 780 ఇండ్లను కేటాయించడంతో ఇల్లు లేని పేద ప్రజలకు సొంతింటి కల నెరవేర్చు కోడానికి ఇందిరమ్మ ఇళ్లు పథకంలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఐదు లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవడానికి ప్రభుత్వము కృషి చేయడం జరుగుతుంది. ప్రతి ఒక్కరికి వచ్చే విధంగా ప్రభుత్వం అన్ని విధాలుగా సాయ శక్తుల కృషి చేయడం జరుగుతుంది అని పేర్కొన్నారు.ఎవరు కూడా ఆందోళన పడాల్సిన అవసరం లేదు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందని తెలిపారు. గద్వాల నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రజల సంక్షేమం కోసం నేను ప్రభుత్వంలో భాగస్వామ్యం కావడం జరిగింది. నన్ను ఆశీర్వదించి గెలిపించిన ప్రజలందరి కొరకు అభివృద్ధి కొరకు గద్వాల నియోజకవర్గ అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి గారితో కలిసి ప్రభుత్వంలో భాగస్వాములు కావాలని జరిగిందని తెలిపారు.

**జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.....**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తెలంగాణ రాష్ట్రంలో కూలి గుడిసె లేకుండా చేయాలని ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్లలో ప్రతి నియోజకవర్గానికి 3500 మంజూరు చేయడం జరిగింది. ప్రతి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లలో ఐదు లక్షల రూపాయల ప్రభుత్వం అందజేయడం జరుగుతుందని తెలిపారు గద్వాల నియోజకవర్గంలోని గట్టు మండలం ఇందిరమ్మ ఇల్లు ద్వారా మంజూరైన వారు త్వరగా ఇంటి నిర్మాణము పనులను ప్రారంభించాలి మంజూరైన పత్రములోని ప్రతి ఒక్క విషయంలో తెలపడం జరుగుతుంది కాబట్టి 45 రోజులోపు ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించాలి ప్రారంభించిన వారికి ప్రభుత్వం విడుదలవారీగా డబ్బులను వారి ఖాతాలో జమ చేయడం జరుగుతుంది అదేవిధంగా రానివారికి కూడా ప్రభుత్వం త్వరలోనే రెండో విడతలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం కొరకు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. గట్టు మండలం గతంలో ఆసియా ఖండంలోని వెనుకబడిన ప్రాంతంగా పిలువబడేది కానీ ఇప్పుడు ఎమ్మెల్యే సహకారంతో గట్టు మండలం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుంది అదేవిధంగా విద్య వైద్యరంగంలో కూడా మండలం అభివృద్ధి చెందుతుంది. ప్రతి ఒక తల్లిదండ్రులు తమ పిల్లలను చదివించాలి బాల్య వివాహాలకు అరికట్టాలి చదువుకోవడం వల్ల జ్ఞానం పెరుగుతుంది భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఎదగడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కురువ హనుమంతు, రాష్ట్ర మాజీ ఛైర్మన్ గట్టు తిమ్మప్ప, మాజీ జడ్పీ ఛైర్మన్ బండారి భాస్కర్ జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు మాజీ ఎంపీపీ విజయ్, జెడ్పిటిసి రాజశేఖర్, PACS ఛైర్మన్ వెంకటేష్, జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి రమేష్ నాయుడు, వ్యవసాయ మార్కెట్ యార్డ్ , PACS డైరెక్టర్ బజారి, మహేశ్వర్ రెడ్డి, నాయకులు రామకృష్ణ రెడ్డి, రామాంజనేయులు, గద్వాల తిమ్మప్ప, ఉరుకుందు, హనుమంత్ రెడ్డి జగదీశ్వర్ రెడ్డి, ఆనంద్ గౌడు, ఆలీ , సిధిరామప్ప , చిన్న రాయుడు, షెడ్రిక్, ప్రవీణ్ కుమార్, మేస్త్రి తిమ్మప్ప, రంగస్వామి , సూర్య గౌడ్, నరేందర్ రెడ్డి, సురేష్, శ్రీనివాస్ రెడ్డి, వీరేష్, రామకృష్ణ నాయుడు సంతోష్, మధుసూదన్ రెడ్డి, తిమ్మప్ప సిద్దు, గోవిందు ఆనంద్, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి వాకిటి శ్రీహరి కి ఘనంగా స్వాగతం

## నర్వ మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజలు



**నేటిసాక్షి, నారాయణపేట,జూన్ 19 :** తెలంగాణ రాష్ట్ర మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత మక్తల్ నియోజకవర్గం నర్వ మండలానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక పాడి పరిశ్రమ అభివృద్ధి మత్స్య క్రీడలు మరియు యువజనుల శాఖ మంత్రివర్యులు గౌ" శ్రీ డా" వాకిటి శ్రీహరి గారికి ఘనంగా డప్పు వాయిద్యాలతో స్వాగతం పలికిన నర్వ మండల కాంగ్రెస్ శ్రేణులు నర్వ మండల కేంద్రంలోని స్థానిక ఆంజనేయ స్వామి, రామాలయం గుల్లో మొదట పూజలు నిర్వహించి అనంతరం ర్యాలీగా బయలుదేరి వాల్మీకి మహర్షి గారికి, జాతిపిత మహాత్మా గాంధీ గారికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి చాకలి ఐలమ్మ గార్ల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన గౌరవ మంత్రివర్యులు అనంతరం ర్యాలీగా బయలుదేరి మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోనర్వ మండలనికి చెందిన 152 మందికి ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ పత్రాలను, 11 మంది కి కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన గౌరవ మంత్రివర్యులు నేను ఈరోజు ఇక్కడ మీ ముందు నిలబడి మాట్లాడుతున్న అంటే నన్ను ఎమ్మెల్యేగా గెలిపించేటందుకు పనిచేసిన ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు నాయకులకు నా హృదయ పూర్వక ధన్యవాదాలు నేను మంత్రిగా మీ ముందు నిలబడ్డాను అంటే అది మీ పుణ్యమే అని ఈ సందర్భంగా గౌరవ మంత్రి అన్నారు. ఇట్టి కార్యక్రమం లో నారాయణపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ గారు, జెడ్పిసిఓ గారు, నర్వ మండల ఎంపీడీవో ఎమ్మార్వో, పలు శాఖల అధికారులు మరియు నర్వ, మరికల్ మండలాల్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రెడ్‌బుక్ రాజ్యాంగం వద్దు-అంబేద్కర్ రాజ్యాంగమే ముద్దు

- చెవిరెడ్డిని మానసికంగా దెబ్బతీయడానికి ప్రభుత్వం కుట్రలు
- చంద్రగిరి క్లాక్ టవర్ వద్ద నిరసన వ్యక్తం చేసిన పార్టీ శ్రేణులు
- నిరసనలో పాల్గొన్న చెవిరెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ




**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని.. అంభేద్కర్ రాజ్యాంగం అమలు కావడం లేదని చంద్రగిరిలో వైఎస్ఆర్‌సీపీ నేతలు కార్యకర్తలు రోడ్డెక్కారు. చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అరెస్టును వ్యతిరేఖిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. చెవిరెడ్డిని వెంటనే విడుదల చేయాలి.. చెవిరెడ్డిపై కూటమి ప్రభుత్వం కుట్రలు.. సిగ్గో..సిగ్గు.. చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి.. జైజగన్.. అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ నేతలు మాట్లాడుతూ ప్రభుత్వం అప్రజాస్వామికంగా చెవిరెడ్డిని అరెస్టు చేయించి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందన్నారు. చెవిరెడ్డిని మానసికంగా దెబ్బతీయడానికి ఇలాంటి చర్యలకు పాల్పడుతోందని, ఆయన ఈ కేసులకు భయపడే వ్యక్తి కాదన్న విషయం పోలీసులు, ప్రభుత్వ పెద్దలు గుర్తుపెట్టుకోవాలని హెచ్చరించారు. జైలుకు వెళుతున్నామని తెలిసినా చెవిరెడ్డి సిట్ అధికారులపై మీడియా ముందు ఆరోపణలు చేయడంతో ఆయన కుమారునిపై కేసు పెట్టి నోరుమూయించే ప్రయత్నం చేశారన్నారు. అయినా సరే సిట్ అధికారులు చేసిన తప్పులను బయటపెట్టిన చెవిరెడ్డి చివర వరకు పోరాటం సాగించారన్నారు. చివరకు విమానాశ్రయంలో అరెస్టు చేసి విజయవాడకు తీసుకువెళ్లి జైలుకు తరలిస్తున్నా సరే చెవిరెడ్డి సిట్ అధికారుల అరాచకాలు, అక్రమాలను మీడియా ముందు పెట్టారన్నారు. చెవిరెడ్డిని ఎవ్వరు ఏమీ చేయలేరని, ఆయన జైలు నుంచి వచ్చేంత వరకు ఆ కుటుంబానికి తాము అండగా నిలబడతామన్నారు. చంద్రగిరిలో చెవిరెడ్డి కుటుంబం వుంటే పట్టు కోల్పోతామన్న భయంతోనే వారిని అరెస్టు చేస్తున్నారని ఆరోపించారు. ఈ నిరసన కార్యక్రమంకు వైఎస్ఆర్‌సీపీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

**ఏం తప్పు చేశాం.. ప్రజలకు మంచి చేయడమా..?**

'మేం ఏం తప్పు చేశాం.. ప్రజలకు మంచి చేయడమా...? ఎందుకు మమ్మల్ని టార్గెట్ చేశారు.. ఇంత అధర్మంగా పరిపాలన చేస్తారనుకోలేదు.. ధర్మం తప్పి చంద్రబాబు పాలన చేస్తున్నారు. అధికారంలోకి రాగానే మమ్మల్ని టార్గెట్ చేశారు.. ఒక ఆడబిడ్డ రోడ్డుపైకి వచ్చి మీడియా ముందు మాట్లాడుతోందంటే ఆ కుటుంబం ఎంతలా బాధింపబడిందో అర్థం చేసుకోవాలి. ప్రజలకు మంచి చేయడం తప్ప తప్పులు చేయడం మాకు తెలియదు. అయినా సరే అరెస్టు చేశారు. మేము అధికారంలో వున్నపుడు ఈ చంద్రగిరి నియోజకవర్గంలో ఒక్కరిని కూడా అరెస్టు చేసి జైలుకు పంపలేదు.. అయినా సరే వేధిస్తున్నారు.. భరిస్తాం.. ఎవ్వరు ఏం చేశారు అన్నది ప్రజలు గుర్తిస్తారు.' అంటూ చెవిరెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ వెల్లడించారు. చంద్రగిరి క్లాక్‌టవర్ వద్ద నిర్వహించిన నిరసనలో పాల్గొన్న ఆమె ముందుగా అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించి ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం చచ్చిపోయిందని కొంత సమయం మౌనం పాటించారు. అనంతరం నిరసనలో పాల్గొని మీడియాతో మాట్లాడుతూ పైవ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## శ్రీ చైతన్య పురుషుల పొదుపు సమితి ఉపాధ్యక్షులుగా రమేష్



**నేటి సాక్షి, బెజ్జంకి:** సిద్దిపేటలోని శ్రీ చైతన్య పురుషుల పొదుపు సమితి ఉపాధ్యక్షులుగా బెజ్జంకి మండల కేంద్రానికి చెందిన పురుషుల పొదుపు సంఘం అధ్యక్షుడు బొనగం రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఈ శ్రీ చైతన్య పురుషుల పొదుపు సమితి ఉపాధ్యక్షుడిగా నన్ను ఎంపిక చేసిన సిద్దిపేట అర్బన్, రూరల్ ప్రాంతాల్లోని పొదుపు సంఘాల అధ్యక్షులు, పాలకవర్గ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. అతని ఎన్నికను పురస్కరించు కొని గ్రామస్థులు, స్నేహితులు, సంఘ సభ్యులు అభినందనలు తెలియజేశారు.

## మార్కెట్ కమిటీ పాలకవర్గ సమావేశం



**నేటి సాక్షి, బెజ్జంకి:** బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో ఛైర్మన్ పులి కృష్ణ ఆధ్వర్యంలో మార్కెట్ పాలకవర్గ సమావేశం గురువారం జరిగింది. మార్కెట్ పరిధిలోని అభివృద్ధి కార్యక్రమాలు, సమస్యలు, భవిష్యత్తు ప్రణాళికలపై సభ్యులు సుదీర్ఘంగా చర్చించారు.ఈ సమావేశంలో వైస్ ఛైర్మన్ శ్రీనివాస రెడ్డి, డైరెక్టర్లు పులి సంతోష్, బోనాల మల్లేశం, పుల్ల పోచయ్య, మచ్చ కుమార్, బండిపల్లి రాజు, నల్ల చంద్రా రెడ్డి, మాతంగి అనిల్, నర్సయ్య, చాడ సత్తి రెడ్డి పాల్గొన్నారు. అనంతరం బెజ్జంకి మండలం గాగిల్లాపూర్ గ్రామంలో నిర్వహించిన భూభారతి కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ పులి కృష్ణ పాల్గొన్నారు.

## జువ్వాడి ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**నేటి సాక్షి, మెట్ పల్లి :**పట్టణంలోని జువ్వాడి నర్సింగరావు స్వగృహం జువ్వాడి భవన్ లో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత అఖిల భారత కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ జన్మదిన వేడుకలను కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు జరిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ ఇలాంటి పుట్టిన రోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతుణ్ణి వేడుకుంటున్నట్లు తెలిపారు. అలాగే రాబోయే రోజుల్లో మరిన్నీ ఉన్నత పదవులను అదిరోయించాలని కోరుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, జిల్లా సేవల అధ్యక్షులు నాయిని సురేష్, మాజీ జెడ్పిటిసి సభ్యులు ఆకుల లింగారెడ్డి, కొమ్ముల రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్, మాజీ కోఆప్షన్ సభ్యులు పన్నాల మాధవరెడ్డి, అన్నమయ్య నరేష్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్, ఏం సి డైరెక్టర్ పల్లి శేఖర్ గౌడ్ తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి రైతుకు భూదార్ కార్డు

### అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్




**నేటి సాక్షి, బెజ్జంకి:** ధరణి పోర్టల్ లో గతంలో జరిగిన తప్పులను ఇప్పుడు భూభారతి పోర్టల్ ద్వారా సులభంగా పరిష్కరించుకోవచ్చు అని సిద్దిపేట అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్ అన్నారు. బెజ్జంకి మండలం గాగిల్లాపూర్ గ్రామంలో తహసీల్దార్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరుగుతున్న భూభారతి రెవెన్యూ సదస్సును ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడు తూ రైతులకు మేలు చేయటానికే ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిం దన్నారు. భూములకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న ఈ చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందన్నారు. కేవలం బాధ్యతతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. భవిష్యత్తు లో ప్రతి రైతుకు ఆధార్ లాగే "భూధార్ కార్డు" అందించనున్నట్లు వెల్లడించారు. దీని ద్వారా భూమిపై పూర్తిస్థాయి వివరాలు, లావాదేవీలు మరింత పారదర్శకంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ తహసిల్దార్ గోపాల్, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్థులు, రైతులు పాల్గొన్నారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




## గుడుంబా తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

**ఆటో సీజ్ చేసిన ఎక్సైజ్ అధికారులు**



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** పరకాల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఆత్మకూరు మండలం కటాక్షపూర్ వద్ద రూట్ వాచ్ నిర్వహిస్తున్న క్రమంలో నందిగామ రేలకుంట నుండి ఆత్మకూరు మండలం లోనికి ఆటో లో గుడుంబా రవాణా చేస్తున్న భూక్యా సుజాత, భూక్యా జగన్ అనే ఇద్దరిని అరెస్ట్ చేసి ఆటో, (15) లీటర్ల గుడుంబా స్వాధీనం జరిగిందని ఎక్సైజ్ ఎస్ఐ సులోచన తెలిపారు. ఈ రూట్ వాచ్ లో కాన్స్టేబుల్స్ శ్రీనివాస్, విజయ్ కుమార్, దిలీప్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని పలు ప్రభుత్వ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ గురువారం పరిశీలించారు. ఇటీవల హనుమకొండ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన స్నేహ శబరీష్ జిల్లా కలెక్టరేట్ లోని పరిపాలన విభాగం, డీ, ఇ సెక్షన్లతో పాటు ఎలక్షన్ సెల్, మినీ కాన్ఫరెన్స్ హాల్, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్, చైల్డ్ కేర్ సెంటర్, రికార్డు రూమ్, ఎన్ఐసి, వీడియో కాన్ఫరెన్స్ హాల్ ను జిల్లా కలెక్టర్ సందర్శించి అధికారులను కలెక్టర్ పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వైవి గణేష్, కలెక్టరేట్ ఏవో గౌరీ శంకర్, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు




**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** ఏఐసీసీ అగ్ర నేత, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ 55వ జన్మదిన వేడుకలు టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బందెల రాజ భద్రయ్య ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా రాజభద్రయ్య బర్త్ డే కేక్ కట్ చేసి, స్వీట్లు పంచారు. అనంతరం రాజ భద్రయ్య మాట్లాడుతూ భారత దేశంలో అలుముక్కు చీకట్లను చీల్చుకుంటూ ఉదయిస్తున్న సూర్యుడు, భావి భారత ప్రధాని, కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టే లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తాళ్ళ రమేష్ గౌడ్, రావుల రాంబాబు, బొక్క దామోదర్, తాళ్లపెల్లి రమేష్, బన్నీ, ప్రసాద్, దేవేందర్, వడ్డే కుమార స్వామి, ఉసిల్ల నర్సిగరావు, కొండల్ రెడ్డి, కిరణ్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## నెంబర్ ప్లేట్స్ సరిగా లేని వాహనాలను సీజ్

**గొల్లపల్లి ఎస్సైచిర్ర సతీష్**



**నేటి సాక్షి - జగిత్యాల జిల్లా స్టాఫర్ ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు గురువారం రోజున గొల్లపల్లి ఎస్ఐ చిర్ర సతీష్ నెంబర్ ప్లేట్స్ సరిగా లేని వాహనాలను నెంబర్ ప్లేట్ లేని వాహనాలను గుర్తించి, వాటిని సీజ్ చేసి సరైన నెంబర్ ప్లేట్లను బిగించిన తర్వాత వాహనాలను విడిచి పెట్టడం జరిగింది ఈ సందర్భంగా గొల్లపల్లి ఎస్సై మాట్లాడుతూ.అసాంఘిక శక్తులను ,అనుమానిత వ్యక్తులను కట్టడి చేసేందుకు నేరాల అదుపు చేయడానికి తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని ,ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ఇలాంటి ముందస్తు తనిఖీలు నిర్వహిస్తూ ప్రజల్లో భద్రత భావాన్ని కల్పించడమే పోలీసుల లక్షమని తెలిపారు. మండలంలో ఎవరైనా అనుమానస్పదంగా తిరుగుతూ వుంటే వెంటనే పోలీసుల కు ఫోన్ చేయాలని లేదా డయల్ 100 కాల్ కు ఫోన్ చేసినాచో వెంటనే చర్యలు చేపడతాం అన్నారు. తనిఖీలు నిర్వహించడం వలన నేరాల రేటు తగ్గుముఖం ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చని ఎస్సై చిర్ర సతీష్ తెలిపారు

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మేనిఫెస్టో హామీలపై ప్రజలు నిలదీయాలి

**ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బిఆర్ఎస్ పార్టీ మెజారిటీ స్థానాలు గెలుస్తుంది- మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి**




**నేటి సాక్షి,నెక్కొండ, జూన్ 19:** కాంగ్రెస్ ప్రభుత్వంలో 18 నెలలుగా అభివృద్ధి నిలిచిపోయింది. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మేనిఫెస్టో 6 గ్యారంటీలు 420 హామీలపై ప్రజలు నిలదీయాలి. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బిఆర్ఎస్ పార్టీ మెజార్టీ స్థానాలు సాధిస్తుంది బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా నెక్కొండ మండల కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం మండల కేంద్రంలో గురువారం నాడు నిర్వహించినారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి . ఈ సందర్భంగా మాట్లాడుతూ. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులను వేధిస్తున్నారు పోలీసులను అడ్డుపెట్టుకొని బిఆర్ఎస్ పార్టీ ప్రధాన నాయకుల పైన అక్రమ కేసులు,



రౌడీ షీట్లు బనాయిస్తున్నారు. నెక్కొండ మండలంలోని పోలీస్ స్టేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు సెటిల్మెంట్ అడ్డాగా మారింది. నెక్కొండ మండలంలో అభివృద్ధి కన్నా అక్రమార్జన కోసమే కాంగ్రెస్ నాయకత్వం పని చేస్తుంది. కాంగ్రెస్ పార్టీ నాయకులకు వత్తాసు పలుకుతున్న అధికారులను వదిలిపెట్టం. పోలీసుల అక్రమాలపైనా, వేధింపులపైన ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తాం నేను శాసనసభ్యునిగా నెక్కొండ మండలంలోని ప్రధాన వాగుల పైన కోట్లాది రూపాయల నిధులతో బ్రిడ్జిలను చెక్ డ్యాములు,బీటీ రోడ్లను మంజూరు చేసాను. బ్రిడ్జిలను బీటీ రోడ్లను చెక్ డ్యాములను సిసి రోడ్లను కమిషన్ల కోసం కాంగ్రెస్ నాయకులు అమ్ముకుంటున్నారు. నెక్కొండ మండలాన్ని అత్యధిక నిధులతో అభివృద్ధి చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీదే. గతంలో గెలిచిన శాసనసభ్యులు, ప్రభుత్వాల కన్నా అత్యధిక నిధులు నెక్కొండకు నేనే తీసుకువచ్చాను. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ నెక్కొండ మండలంలో మెజార్టీ స్థానాలలో గెలుస్తుంది. ఎన్నికలు ఎప్పుడు వచ్చిన నెక్కొండ మండల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలి. అసెంబ్లీ ఎన్నికలకు ముందు స్థానిక సంస్థల ఎన్నికలలో ఓట్ల కోసమే రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు. రైతు భరోసాను ఎన్నికల భరోసాగా మార్చారు రుణమాఫీ పూర్తిగా జరగలేదు. ప్రతి మహిళకు, వృద్ధులకు, రైతులకు బాకీ పడ్డ డబ్బులు చెల్లించిన తరువాతనే కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓటు అడగాలి. కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ ఉద్యమంలో, అభివృద్ధిలో నెక్కొండ మండలం ముందు వరుసలో నిలిచింది. గెలిచిన ఎమ్మెల్యేకు నెక్కొండ మండల, గ్రామాల ,తండాల అభివృద్ధి పైన విజన్ లేదు తండాలకు మంజూరైన బీటీ రోడ్లను, సీసీ రోడ్లను మహిళా సంఘాల భవనాలను, కమ్యూనిటీ హాల్స్ ను, సెంట్రల్ లైటింగ్ పనులను రద్దు చేశారు. బిఆర్ఎస్ పార్టీ , కేసిఆర్ నాయకత్వంలో నర్సంపేట నియోజకవర్గం నెక్కొండ మండలంలో గ్రామాలలో తండాలలో జరిగిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలి. రైతుల కోసం నర్సంపేట నియోజకవర్గనికి ప్రత్యేకంగా నేను తీసుకొచ్చిన వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని కొనసాగించలేనీ దద్దమ్మలు కాంగ్రెస్ నాయకులు. నియోజకవర్గంలో రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించినా. అమలు కానీ హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసింది ,రేవంత్ సర్కార్ పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది. నెక్కొండ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అంకిత భావంతో పనిచేస్తున్నారు వారికి నా అభినందనలు, కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు అనంతరం. మెడికల్ కళాశాల స్థల దాత దొడ్డ మోహన్ రావు మృతి పట్ల మౌనం పాటించి నివాలు లర్పించిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు, పిఎసిఎస్ చైర్మన్, మాజీ ఎంపీపీ మాజీ జెడ్పిటిసి, క్లస్టర్ బాధ్యులు, మండల పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు సర్పంచ్లు , ఎంపీటీసీ లు, సొసైటీ డైరెక్టర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు అనుబంధ సంఘాల అధ్యక్షులు, మహిళా, యూత్ కమిటీ బాధ్యులు, సోషల్ మీడియా ఇన్చార్జిలు, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విధుల్లో రాణించాలంటే వృత్తి నైపుణ్యం సాధించాలి




**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** పోలీస్ అధికారులు అప్పగించిన పనుల్లో రాణించాలంటే వృత్తిలో నైపుణ్యం సాధించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు తెలిపారు. యూనిట్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ పోటీలను వరంగల్ పోలీస్ కమిషనర్ గురువారం ప్రారంభించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ రేట్ పరిధిలో వరంగల్ కమిషనరేట్ చెందిన సెంట్రల్, ఈస్ట్, వెస్ట్ జోన్లతో పాటు ఇతర పోలీస్ విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొంటున్న డ్యూటీ మీట్ పోటీలను వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయం లో రెండు రోజుల పాటు నిర్వహించబడుతాయి. ఈ డ్యూటీ మీట్ లో పోలీస్ అధికారులు నిరంతరం నిర్వహించే విధులకు సంబంధించి అధికారులు, సిబ్బందికి డ్యూటీ మీట్ ద్వారా తమ ప్రతిభ కనబర్చడం జరుగుతుంది. ఇందులో భాగంగా కంప్యూటర్, ఫోరెన్సిక్ సైన్స్, ఫింగర్ ప్రింట్స్, హ్యాండ్లింగ్, ప్యాకింగ్ లిఫ్టింగ్, బాంబ్ డిస్పోజల్, డాగ్ స్క్వాడ్, ఫోటో మరియు వీడియో గ్రఫీ విభాగాల్లో పోటీలను నిర్వహించబడుతాయి. ఈ పోటీల్లో విభాగాల వారిగా రాణించిన వారిని జోనల్ స్థాయిలో నిర్వహించబడే పోలీస్ డ్యూటీ మీట్ ఎంపిక చేయడం జరుగుతుంది. ఈ ఏడాది రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ పోటీలకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో నిర్వహింబడుతుంది. ఈ పోటీలను ప్రారంభించిన పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ అధికారులు వృత్తి నైపుణ్యం సాధించడం ద్వారా, నేరస్థులను త్వరిత గతిన గుర్తించడంతో పాటు, ప్రజలకు సత్వరమే న్యాయం అందించగలమని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమములో డీసీపీలు షేక్ సలీమా, అంకిత్ కుమార్, రాజమహేంద్ర నాయక్ అదనపు డిసిపి రవి, సురేష్ కుమార్, ప్రభాకర్ రావు, బోనాల కిషన్ తో పాటు, జోనల్‌కు చెందిన ఏసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐలతో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలలో 'కొండా' హాట్ కామెంట్స్

- ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి
- వైరల్ గా మారిన కొండా మురళి కామెంట్స్
- బయటపడ్డ కాంగ్రెస్ నేతల వర్గ పోరు

**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** నగరంలోని పోచమ్మ మైదాన్ జంక్షన్ లో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు తూర్పు నియోజకవర్గ ముఖ్య నేతల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి రాహుల్ గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని కార్యకర్తలకు స్వయంగా భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి మాట్లాడుతూ భారత్ జోడో న్యాయ యాత్ర ద్వారా అన్ని వర్గాల సమస్యలను తెలుసుకుని తెలంగాణలో కులగనణ ద్వారా అన్ని వర్గాలకు న్యాయం చేశారని కొండా మురళి తెలిపారు. దేశంలోని సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తూ ప్రజల పక్షాన నిలబడుతున్న ఏకైక నాయకుడు రాహుల్ గాంధీ అని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి తెలిపారు. రాహుల్ గాంధీ నేతృత్వం లో దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చేలా ప్రతి కార్యకర్త పని చేయాలని తెలిపారు. తదుపరి కొండ మురళి చేసిన వ్యాఖ్యలు వైరల్ గా మారాయి. ఎమ్మెల్యేలు రేవూరి, కడియం పై పరోక్షంగా హెచ్చరించారు. అలాగే ఇటీ వల నగరంలో కొండా మురళి పర్యటనల సందర్భంలో వరంగల్ పోలీసులు తనకు ఎస్కార్ట్ గా వ్యవ హరించారన్న కారణంతో



వరంగల్ సిపి పోలీసులను వివరణ కోరారు. దీనిపై కొండ మురళి కామెంట్ చేస్తూ తన ఎస్కార్ట్ వ్యవహారంపై దృష్టి పెట్టకుండా ముందు మీ డిపార్ట్మెంట్ కోవర్టుల పనిపట్టండి అని సిపికి అడ్వైస్ చేశారు. అలాగే కనుబొమ్మలు లేని నాయకుడు టిడిపి ని భ్రష్టు పట్టించి చంద్రబాబును ఓడించి, కెసిఆర్ కు వెన్నుపోటు పొడిచి కాంగ్రెస్ లో నాటి ఎన్కౌంటర్ స్పెషలిస్ట్ తిష్టవేశాడని అన్నారు. 75 ఏళ్ల దరిద్రుడు, ముసలోడు పరకాల ఎమ్మెల్యే అయ్యాడాని రేవూరి ప్రకాష్ రెడ్డి పై కామెంట్ చేశారు. ఎన్నికలకు ముందు మా వద్దకు వచ్చి ఆ నేత మా కాళ్లు పట్టుకొని ఈసారి సీటు నాకు వదిలిపెట్టమనీ బ్రతిమిలాడాడని అన్నారు. బయట పార్టీ నుంచి వచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరిన మీకు ఇజ్జత్ ఉంటే మీ పదవికి రాజీనామా చేసి మళ్లీ గెలవాలని కొండా మురళి బహిరంగ సవాల్ చేశారు. ఈ కామెంట్లతో కాంగ్రెస్ పార్టీలో అంతర్గతంగా ఉన్న విభేదాలు బహిర్గతమయ్యాయి. మంత్రి కొండా సురేఖకు జిల్లా ఎమ్మెల్యేలు సహకరించడం లేదనే వాదనకు ఈ కామెంట్లు బలం చేకూర్చాయి. ఈ వాఖ్యలపై ఆ నేతలు ఎలా స్పందిస్తారో, ఈ వివాదం ఎటు దారితీస్తుందో వేచి చూడాలి.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..

శుక్రవారం
20 జూన్ 2025




# ప్రజల భాగస్వామ్యంతో క్షయ రహిత జిల్లాగా మారుద్దాం

## జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు

**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వరంగల్, టీబీ అలర్ట్ ఇండియా ఆధ్వర్యంలో పిల్లల్లో క్షయ వ్యాధి నివారణ గురించి అవగాహన శిక్షణ కార్యక్రమం నగరంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబ శివరావు అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బీ సాంబ శివరావు మాట్లాడుతూ డివిజన్, మండల స్థాయిల్లో పిల్లల్లో క్షయను గుర్తించడంపై అవగాహన మరియు చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లా ఆస్పత్రులు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ప్రైవేట్ సంస్థలు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో క్షయ రహిత జిల్లాగా మార్చుదాం అన్నారు. క్షయ వ్యాధి ఒక అంటువ్యాధి దీని యొక్క ప్రివలెన్స్ రేట్ రోజు రోజుకు అధికమవుతున్నది. కాబట్టి ప్రజలంతా క్షయ వ్యాధి లక్షణాలు ఉన్నట్లయితే వెంటనే వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సహాయంతో పరీక్షలు నిర్వహించుకోని తగిన చికిత్సలు తీసుకోవాలని కోరినారు.



పెద్దలకు వ్యాధి లక్షణాలు ఉన్నట్లయితే త్వరగా గుర్తిస్తాము కానీ చిన్న పిల్లలలో వ్యాధి లక్షణాలను గుర్తించడంలో కొంత ఆలస్యం జరగడం వలన చాలామంది పిల్లలు క్షయ వ్యాధితో మరణిస్తున్నారని తెలిపినారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ప్రకాష్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ కొమురయ్య, క్షయ వ్యాధి నియంత్రణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఆచార్య, జిల్లా విద్యాశాఖదికారి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి, ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ అర్చన, డాక్టర్ విజయ్ కుమార్ , మెడికల్ ఆఫీసర్లు, సీడీపీవో లు, క్షయ నియంత్రణ సిబ్బంది, డిప్యూటీ డెమో, ఆర్ బి ఎస్ కే సిబ్బంది, ఆశా నోడల్ పర్సన్స్, టీబీ అలర్ట్ ఇండియా స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ బాలసుబ్రహ్మణ్యం, స్టేట్ టెక్నికల్ మేనేజర్ హెప్సిభా, డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ గుండె సురేందర్ , సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం బేషరతుగా క్షమాపణ చెప్పాలి- మాజీ ఎమ్మెల్యే

- రైతు భరోసా కాదు.. ఎన్నికల భరోసా
- వేక్కిలి మాటలు బంద్ చెయ్
- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** గోదావరి బనకచర్ల లింకు ప్రాజెక్టు వల్ల ఉమ్మడి వరంగల్ జిల్లా ఎడారిగా మారనుందని, రేవంత్ రెడ్డి వెకిలి మాటలను ఖండిస్తున్నామని, గోదావరి కృష్ణా జలాల గురించి తెలియనివాడు, తెలంగాణ నీటి వనరులను ఎలా కాపాడుతాడని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. హనుమకొండ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చిన్న పగుళ్ల సాకు చూపి కాళేశ్వరం కూలిపోయిందన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పూరితంగానే కాలేశ్వరాన్ని పండబెట్టి, రైతుల పొలాలను ఎండగొట్టిందన్నారు. నాట్లకు నాట్లకు మధ్య కేసీఆర్ రైతుబంధు ఇస్తే, రేవంత్ రెడ్డి మాత్రం ఓట్లకు ఓట్లకు మధ్య రైతుబంధు ఇస్తూ ఓట్ల రాజకీయం చేస్తున్నారన్నారు. రేవంత్ రెడ్డి వేసే డబ్బులు రైతు భరోసా కాదు ఎన్నికల భరోసా అని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలు ఇచ్చిన ప్రకారంగా ఇప్పటివరకు రైతులకు ప్రతి ఎకరాకు 25000 బకాయి పడ్డదని, ఆ నగదు రైతుల ఖాతాలో వేస్తేనే కాంగ్రెస్ పార్టీకి రైతుల పట్ల చిత్త శుద్ధితో ఉన్నట్టు అని అన్నారు. రైతులు చైతన్యవంతులు, తెలివిగలవారు, కాంగ్రెస్ ఎన్నికలప్పుడే రైతుబంధు వేస్తుందని అర్థం చేసుకున్నారన్నారు. సీఎం రేవంత్ కు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి తెలంగాణకు హక్కుగా రావాల్సిన నీటి వనరులపై కనీసం అవగాహన లేదన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు నీరందించే దేవాదుల ప్రాజెక్టు ఏ బేసిన్ లో ఉందో కూడా రేవంత్ రెడ్డికి అవగాహన లేదన్నారు. ఉమ్మడి వరంగల్, కరీంనగర్, ఖమ్మం జిల్లాలను ఎడారిగా మార్చే బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణాన్ని బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. ఉమ్మడి



వరంగల్ జిల్లా తాగు, సాగునీటి అవసరాల కోసం కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించుకున్న, అభివృద్ధి పరుచుకున్న పాకాల, గణపురం, లక్నవరం రిజర్వాయర్లపై ఏపీ ప్రభుత్వం కేంద్రానికి ఫిర్యాదు చేయడానికి తప్పు పడుతున్నామన్నారు. కాంగ్రెస్ నాయకులకు తెలంగాణ ప్రజల హక్కుగా రావలసిన నీటి వనరులను కాపాడే చిత్తశుద్ధి లేదన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు అన్యాయం జరుగుతున్న కాంగ్రెస్ పార్టీ స్థానిక మంత్రులు సీతక్క, సురేఖలు, ఎమ్మెల్యేలు, కనీసం నోరు మెదపడం లేదన్నారు. కుట్ర పూరితంగా కాళేశ్వరంలో నీటిని నిల్వ చేయక పోవడం వల్ల ఎస్ ఆర్ ఎస్ పీ లోని డీబీఎం 38 కాల్వ పూర్తిగా ఎండిపోయి రైతుల పొలాలు ఎండి పోయాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మార్చి నాటికే నీళ్ళు ఇవ్వలేమని చేతులెత్తేశారు. అదే కేసీఆర్ హయాంలో ఎర్రటి ఎండలు, మే నెలలో సైతం నీటిని విడుదల చేసిన ఘనత దక్కిందాన్నారు. తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలు తెలంగాణ ప్రజల అవసరాలు తెలియని రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజల ప్రయోజనాలను ఎలా కాపాడుతాడని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి గురువు చంద్రబాబు నాయుడు నీటి దోపిడీకి గోదావరి బనకచర్ల కడుతుంటే రేవంత్ రెడ్డి ఎలా అడ్డుకుంటాడు. రేవంత్ రెడ్డి వారి గురువు చంద్రబాబు నాయుడు ప్రయోజనాల కోసం పని చేస్తున్నాదన్నారు. రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి కి గోదావరి కృష్ణా జిల్లాలపై కనీస అవగాహన లేకుండా.. పరిపాలన సాగిస్తున్నందుకు తెలంగాణ ప్రజల హక్కులను కోల్పోయేలా చేస్తున్నందుకు వారు ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. కార్యక్రమంలో రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, మాజీ కార్పొరేటర్లు ఉడుతల సారంగపాణి, జోరిక రమేష్, నాయకులు తాళ్లపెల్లి జనార్దన్ గౌడ్, నార్లగిరి రమేష్, పులి రజనీకాంత్, బండి రజనీ కుమార్, శోభన్ కుమార్, నయీముద్దీన్, సల్వాజి రవీందర్రావు, జానకి రాములు, అఫ్జల్, రామ్మూర్తి, (పెద్ది) మూటిక రాజు, రాజ్ కుమార్, శరత్ చంద్ర, వీరస్వామి, రాకేష్,శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

# కిట్స్ అసోసియేట్ ప్రొఫెసర్ ముచ్చర్ల నరసింహారావు కి డాక్టరేట్

**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** వరంగల్ లోని కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్ (కిట్స్‌డబ్ల్యూ) లోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ (ఈఈఈ) విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న ముచ్చర్ల నరసింహారావు కు పంజాబ్ రాష్ట్ర జలంధర్ యొక్క ఫగ్వారాలోని లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్శిటీ (యల్ పి యు –పంజాబ్ ) పీహెచ్‌డీ డిగ్రీని ప్రదానం చేసినది అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి తెలిపారు. గురువారం విడుదల చేసిన ప్రెస్ నోట్‌లో, కిట్స్ వరంగల్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి మాట్లాడుతూ, ఎం నరసింహారావు తన పిహెచ్‌డి థీసిస్‌ను "ఫాల్ట్ టాలరెంట్ మల్టీలెవల్ ఇన్వర్టర్స్ ఫర్ సోలార్ వాటర్ పంపింగ్ అప్లికేషన్స్ " అనే తన పిహెచ్‌డి థీసిస్‌ను సమర్పించారని హైలైట్ చేశారు. ఆయన యల్ పి యూనివర్సిటీ లోని స్కూల్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, అసోసియేట్ ప్రొఫెసర్, డాక్టర్ ఎన్. కార్తీక్ మరియు కిట్స్ వరంగల్ లోని ఈఈఈ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్, డాక్టర్ ఎ మధుకర్ రావుల సంయుక్త పర్యవేక్షణలో తన పరిశోధన విజయ వంతంగా పూర్తి చేశారు అని తెలిపారు. "భవిష్యత్ తరాల అవసరాలను తీర్చడానికి ఈ మల్టీలెవల్ ఇన్వర్టర్లు నమ్మకమైన సౌర నీటి పంపింగ్ వ్యవస్థలకు కీలకమైనవి. ప్రస్తుత పరిశోధన భాగం ఫాల్ట్ టాలరెంట్ లతో కూడా నిరంతర ఆపరేషన్‌ను నిర్ధారించడం ద్వారా బలమైన పరిష్కారంపై దృష్టి సారించింది. ఈ ఇన్వర్టర్లు సాంకేతిక లోపాల ప్రభావాన్ని తగ్గించడానికి రూపొందించబడ్డాయి. ఇది ఆధునిక వ్యవస్థ కార్యాచరణను నిర్వహించడానికి మరియు డౌన్ సమయాన్ని తగ్గించడానికి అనుమతిస్తుంది అని ప్రిన్సిపాల్ కొనసాగించారు, "ప్రసిద్ధ జాతీయ మరియు అంతర్జాతీయ పత్రికలలో సాంకేతిక పరిశోధన పత్రాలను కూడా ప్రచురించారు" అని సగర్వంగా తెలుపుతూ ముగించారు. ఈ సందర్భంగా కిట్స్ కళాశాల యాజమాన్యం, ఫార్మర్ రాజ్య సభ ఎం.పి.కిట్స్ వరంగల్ చైర్మన్, కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు, కోశాధికారి పి. నారాయణ రెడ్డి అండ్ హుస్నాబాద్ ఎమ్మెల్యే, కిట్స్ అదనపు కార్యదర్శి వొడితల సతీష్ కుమార్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి ఫాల్ట్ టాలరెంట్ మల్టీలెవల్ ఇన్వర్టర్స్ ప్రస్తుత పరిశోధన రంగంలో మరింత అన్వయించ దగిన సమాజానికి అవసరమైన పరిశోధనలు చేసినందుకు ఎం నరసింహారావు నీ శు భాకాంక్షలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో కిట్స్ వరంగల్, రిజిస్ట్రార్, ప్రొఫెసర్ ఎం. కోమల్ రెడ్డి, డీన్ అకడమిక్ అఫైర్స్, ప్రొఫెసర్ , అసోసియేట్ ప్రొఫెసర్, ఈఈఈ హెడ్, డా. జి. రాజేందర్, అందరూ డీన్లు, అన్ని హెడ్స్, అధ్యాపకులు, సిబ్బంది మరియు కెమిస్ట్రీ అసోసియేట్



ప్రొఫెసర్ పి. ఆర్.ఓ. డాక్టర్ డి. ప్రభాకరా చారి, లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్శిటీ ద్వారా పిహెచ్‌డి నీ పొందడం పట్ల ఆయనను అభినందించి శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు పంచుకున్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ కార్యక్రమం

**నేటి సాక్షి - జగిత్యాల జిల్లా స్టాఫర్ ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఎటువంటి అవాంచకాలు జరగకుండా రేవంత్ రెడ్డి సర్కార్ నిరుపేదలకు అందిస్తున్న 6 వందల స్క్వేర్ ఫీట్లు లోపు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం జరిగింది ఇందుకుగాను లబ్ధిదారులు ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు సంతోషం వ్యక్తం చేస్తూ జోరుగా నిర్మాణం చేపడుతున్నారు ముగ్గు పోసిన నాటినుండి బేస్మెంట్ కట్టే వరకు ఒక లక్ష రూపాయలు లబ్ధిదారుని ఖాతాలో జమ చేయడం జరుగుతుందని అనంతరం మళ్లీ గోడల దశలో లక్ష రూపాయలు అనంతరం స్లాబ్ దశలో రెండు లక్షలు ప్లాస్టర్ కు లక్ష రూపాయలు జమ చేయడం జరుగు తుందని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే చెప్పడం జరిగింది తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశానుసారం గొల్లపల్లి మండలంలోని గుంజపడుగు గ్రామంలో గురువారం రోజున ముగ్గు



పోయడం జరిగింది గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో ఏ ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వలేదని మరి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 19 నెలలోనే నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి ఆదుకున్నదని సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో గుంజపడుగు గ్రామ సెక్రెటరీ ప్రణవి మరియు కాంగ్రెస్ నాయకులు పస్పాం నారాయణ హరికిరణ్ వెంకట్ రెడ్డి రంగు బుమయ్య మారం కుమార్ పురాణం లక్ష్మి గోపి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

## సరైన నంబర్ ప్లేట్ లేని వాహనాలు సీజ్



**నేటి సాక్షి - జగిత్యాల జిల్లా స్టాఫర్ ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ధర్మపురి పోలీస్ సిబ్బంది తో కలసి ధర్మపురి లోని కమలాపూర్ చౌరస్తా లో నెంబర్ ప్లేట్స్ సరిగా లేని వాహనాల గురించి స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 11 వాహనాలను సీజ్ చేసి జరిమానా విధించటం జరిగింది.సీజ్ చేసిన వాహనాలకు సరైన నెంబర్ ప్లేట్లను బిగించిన తర్వాత వాహనాలను విడిచి పెట్టడం జరిగింది ఈ సందర్భంగా ఉదయ్ కుమార్ ధర్మపురి ఎస్సై మాట్లాడుతూ. అసాంఘిక శక్తులను ,అనుమానిత వ్యక్తులను కట్టడి చేసేందుకు , నేరాల అదుపు చేయడానికి తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని , ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ఇలాంటి ముందస్తు తనిఖీలు నిర్వహిస్తూ ప్రజల్లో భద్రత భావాన్ని కల్పించడమే పోలీసుల లక్షమని తెలిపారు. మండలంలో ఎవరైనా అనుమానస్పదంగా తిరుగుతూ వుంటే వెంటనే పోలీసుల కు ఫోన్ చేయాలని లేదా డయల్ 100 కాల్ కు ఫోన్ చేసినాచో వెంటనే చర్యలు చేపడతాం అన్నారు. తనిఖీలు నిర్వహించడం వలన నేరాల రేటు తగ్గుముఖం ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చని తెలిపినారు.

## ఘనంగా రాహుల్ గాంధీ గారి జన్మదిన వేడుకలు



**నేటి సాక్షి - జగిత్యాల జిల్లా స్టాఫర్ ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం లోని వ్యవసాయ మార్కెట్ యార్డులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత జాతీయ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు లోక్ సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బీమా సంతోష్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నేరెళ్ల మహేష్ మాజి సర్పంచ్ లు చిర్ర గంగధర్ సరసాని తిరుపతి రెడ్డి పురం శెట్టి వెంకటేష్ మాజి ఉపసర్పంచ్ కొండ వెంకటేష్ గౌడ్ మాజి ఎంపీటీసీ సభ్యులు లక్ష్మణ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాపల్లి గంగన్న రాజారావు కొండ్ర గంగారెడ్డి దాసరి తిరుపతి అవునూరి శ్రీధర్ ఒరగంటి తిరుపతి మార్కెట్ డైరెక్టర్ జలంధర్ సుద్దాల శేఖర్ ఆకుల సుమన్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు గౌతమ్ ప్రధాన కార్యదర్శి ఓర్సు విజయ్ నల్ల విక్రమ్ రెడ్డి సీనియర్ యూత్ కాంగ్రెస్ నాయకులు ఆవుల ప్రవీణ్ యాదవ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మరియు తదితరులు పాల్గొన్నారు.

## వనజాక్షి భౌతిక కాయానికి నివాళులు అర్పించిన తెలుగు యువత అధ్యక్షులు కిషన్ చందు



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** గంగాధర నెల్లూరు నియోజకవర్గం వెదు–రుకుప్పం మండలం ఇనాం కొత్తూరు పంచాయతి, దామర కుప్పం గ్రామానికి చెందిన వనజాక్షి భౌతిక కాయానికి నివాళులు అర్పించి, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు గురుసాల కిషన్ చంద్‌లి, ఇనాం కొత్తూరు సర్పంచ్ మోహన్ రెడ్డి, చెంగలరాయలు, యోగేశ్వర్, మురళి రెడ్డి,లోకేష్ లు పాల్గొన్నారు

## బ్రిలియంట్ వరల్డ్ పాఠశాలను ప్రారంభించిన ఎంఇఓ బాలు నాయక్



**నేటి సాక్షి :** బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ జగన్–స్వాతి సింగపురం సారధ్యంలో పట్టణంలోని రెడ్డికాలనిలో నూతనంగా ఏర్పాటు చేసిన బ్రిలియంట్ వరల్డ్ పాఠశాలను గురువారం మండల విద్యాధికారి బాలు నాయక్, పాఠశాల ప్రిన్సిపాల్ పుట్టల శ్రీనివాస్ తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ బాలు నాయక్ మాట్లాడుతూ, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ తరగతి గదుల్లోనే పురుడుపోసుకుంటుందని అన్నారు. ప్రభుత్వ నిభంధనల మేరకు ఫీజులు నిర్ణయించాలని, అధిక ఫీజులు వసూలు చేయొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకౌంట్స్ అధికారి ప్రభాకర్ రావు, టీచర్స్, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలు...

15

శుక్రవారం
20 జూన్ 2025


## కలెక్టర్ వెంకటేష్ దోత్ వినతి



**నేటి సాక్షి కొమరం భీమ్ ఆసిఫాబాద్ ప్రతినిధి జూన్ 19 :** కాగజ్నగర్ పట్టణంలో ఒకటో వార్డులో ఇందిరమ్మ ఇల్లు అవకతలో జరిగినట్టు సరైన ఎంపిక జరగలేదని స్థానిక మున్సిపల్ కమిషనర్ కి అదే వార్డ్ కు చెందిన తెలంగాణ ఉద్యమకారుడు తాజ్ బాబా ప్రశ్నించడం జరిగింది కమిషనర్ సరైన సమాధానం చెప్పకుండా దాటవేయడం జరిగింది అదే విషయంపై స్థానిక సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల కు కంప్లైంట్ చేయడం జరిగింది . ఈరోజు కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ వెంకటేష్ దోత్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది మరియు మున్సిపల్ కమిషనర్ పై తగిన చర్యలు తీసుకోవాలని తాజ్ బాబా మరియు కాలనీవాసులు కోరుతున్నారు

## జిల్లా కలెక్టర్ ని కలిసిన కోరుట్ల ఎమ్మెల్యే



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :**జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ ని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ గురువారం కలిసి నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న డిఎంఎఫ్టి నిధుల మంజూరి చేయాలని, ఇటీవల కోరుట్లలో వినాయక విగ్రహాల తయారీ కేంద్రం దగ్గర విగ్రహాల తరలింపులో విద్యుత్ షాక్ తో మృతి చెందిన అల్వాల వినోద్ నిరుపేద కుటుంబం కావున వినోద్ భార్య శైలజ కి ఏదైనా ఉద్యోగం ఇప్పించాలని,మద్దెల చెరువు లో గుర్రపు టెక్క తొలగించాలని,కోరుట్ల మరియు మెట్ పల్లి లోని లైబ్రరీలలో పుస్తకాలు మరియు విద్యార్థులు చదువుకునేందుకు అనుగుణంగా ఉండే కుర్చీలు ఇతర సామగ్రిని అందించాలని కోరారు

## 20 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసిన వెల్గటూర్ ఎస్సై

**నేటి సాక్షి - జగిత్యాల జిల్లా స్టాఫర్ ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** వెల్గటూర్ మండలం జగదేవపేట గ్రామంలో దారంగుల మల్లేష్ తండ్రి మల్లయ్య వడ్డెర కులం అనునతడు అక్రమంగా గుడుంబా అమ్ముతుండగా పోలీసు వారు అతన్ని పట్టుకుని, అతని దగ్గర నుంచి 20 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయనైనది. ఎవరైనా గుడుంబా అమ్మడం గాని, రవాణా చేయడం గాని మరియు తయారు చేయడం గానీ చేసినట్లయితే వారి పైన కఠిన చర్యలు తీసుకోనబడును. అని ఎస్ ఐ ఉమ సాగర్ తెలిపారు

## భాదిత కుటుంబాలకు కొప్పుల పరామర్శ



**నేటి సాక్షి, ఎండపల్లి:** మండలంలో గురువారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పర్యటించి పలు భాదిత కుటుంబాలకు ఓదార్పు అందించారు. ముందుగా ముంజంపల్లి గ్రామానికి చెందిన భారాస పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పందిల్ల రాజిరెడ్డి ప్రమాదవశాత్తు గాయపడగా నేరుగా అతడిని కలిసి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని తర్వాత అదే గ్రామంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త బొమ్మగాని తిరుపతి ఇటీవలే ప్రమాదవశాత్తు విధ్యుత్ షాక్ తో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా కొప్పుల మాట్లడుతూ కార్యకర్త అపదలో అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమాల్లో వారి వెంట బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సింహచలం జగన్, మాజీ ఎంపీటీసీ గాజుల మల్లేశం, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వాళ్ళ రాంరెడ్డి, పందిల్ల రాజేందర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, రాయమల్లు, భైరంరెడ్డి, ముంజం మొగిలి, తిరుమల్, కనుకయ్య, సతీష్, కొమ్ము సంజీవ్, యువ నేత ఆరెల్లి బాబా రాజ్ తదితరులు ఉన్నారు.

# మిర్యాలగూడలో భవిత కేంద్రం అద్భుతం

### భవిత కేంద్రాన్ని ప్రారంభించిన : కలెక్టర్ ఇలా త్రిపాఠి, సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన భవిత కేంద్రాన్ని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ తో కలిసి నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రత్యేక అవసరాలు ఉన్న చిన్నారులకు భవిత కేంద్రం ఎంతో ఉపయోగ పడుతుందని అన్నారు. సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, జిల్లా విద్యాధికారి భిక్షపతి, మండల విద్యాధికారి బాలు నాయక్ మరియు స్థానిక ఎంపీడీఓ, మరియు ఆర్టిస్ట్ లక్ష్మణ్ ను భవిత కేంద్రం అద్భుతంగా ఉందని ప్రత్యేకంగా అభినందించారు.



అనంతరం ప్రత్యేక అవసరాలు ఉన్న చిన్నారులకు ప్రభుత్వం నుంచి పెన్షన్ అందే విధంగా ప్రతి పాదనలు పంపుతామని అన్నారు. ప్రస్తుతం ఈ భవిత కేంద్రంలో 18 మంది చిన్నారులు అడ్మిషన్లు పొందినట్టు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక అవసరాలు ఉన్న చిన్నారులకు ఇబ్బందులు కలగకుండా, ఇటువంటి భవిత కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని, మిర్యాలగూడ భవిత కేంద్రం ఎంతో కృషి, పట్టుదలతో చాలా తొందరగా నిర్మాణం పూర్తి చేశారని, భవిత కేంద్రాన్ని అద్భుతంగా తీర్చిదిద్దినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఫిట్నెస్ లేని పాఠశాల బస్సులను సీజ్ చేయండి

### ప్రైవేటు పాఠశాలల బస్సులను తనిఖీ చేయండి : ఆర్టిఓ కి వినతిపత్రం అందజేత



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పట్టణంలోని ప్రైవేటు పాఠశాలలు నిర్వహిస్తున్న విద్యార్థుల స్కూల్ బస్సుల ఫిట్నెస్ తనిఖీలు నిర్వహించాలని ఆర్టిఓ కు గురువారం బిసి, ఎస్సీ, ఎస్టి సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్ మాట్లాడుతూ, మిర్యాలగూడలో కొన్ని స్కూల్ బస్సులు ఫిట్నెస్ కి అనుకూలంగా లేవని, అలాగే కాలం చెల్లిపోయిన బస్సులను వినియోగిస్తూ పిల్లల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఆరోపించారు. అలాంటి బస్సులను తక్షణమే సీజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. స్కూల్ బస్ ఫీజ్ పేరిట విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుండి, వేలకు వేల రూపాయలు వసూలు చేస్తూ, ఫిట్నెస్ లేని బస్సులను వినియోగిస్తున్నారని, ఆయన అన్నారు అలాగే బస్సు నడిపే డ్రైవర్లకు 60 సంవత్సరాలు పైబడిన వారిని డ్రైవర్లుగా కొనసాగించోద్దని వారు అన్నారు. అలాగే మద్యం తాగి బస్సులు నడిపే వారిపై అలాగే యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో. మాల మహానాడు జాతీయ నాయకులను తాళ్లపల్లి సురేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు, పరంగి సురేష్, లంబాడి హక్కుల పోరాట సమితి, జిల్లా నాయకులు రవి నాయక్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు గాదగోని మహేష్ గౌడ్, లక్ష్మణ్, రాము తదితరులు పాల్గొన్నారు.

# తడి పొడి చెత్తపై అవగాహనా తో మెలగాలి



**నేటి సాక్షి, మెట్ పల్లి రూరల్ :** పట్టణ ప్రజలు తడి పొడి చెత్తపై అవగాహనా కలిగి ఉండాలని మున్సిపల్ కమిషనర్ మోహన్ అన్నారు. గురువారం వంద రోజుల ప్రణాళికలో భాగంగా కమిషనర్ పట్టణంలోని ప్రభుత్వ కార్యలయాలు, పాఠశాలల ప్రహరీ గోడలపై వాల్ పెయింటింగ్ చేయటాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రహరీ గోడలకు వాల్ పెయింటింగ్స్ వేయడం జరుగుతుంది. ఈ వాల్ పెయింటింగ్స్ పట్టణవాసులకు స్వచ్ఛత, పచ్చదనం, సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధము, తడి చెత్త పొడి చెత్త హానికరమైన చెత్త వంటి అంశాలపై అవగాహన కల్పించేలా ప్రహరీ గోడలపై రాయడం జరుగుతుందని దీనిని ప్రజలు అవగాహన చేసుకుని ఆచరించాలని కోరారు. “మార్పు – అభివృద్ధికి మలుపు” ప్రణాళికలో భాగంగా చేపడుతున్న ప్రతీ పని పట్టణం పురోగతికి దోహదపడుతుందని ఆయన పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ వెంకటలక్ష్మి, ఏ ఈ తిరుపతి, దిలీప్,ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, టీఎంసీ సోమిడీ శివ,ముజీబ్,ఎండి నిజాం,అశోక్ నరేష్, నరసయ్య లు పాల్గొన్నారు.

# సుడా చైర్మన్ తో కలిసి వీధిదీపాలు ప్రారంభించిన ఎమ్మెల్యే

- సుడా నిదులతో గ్రామాలకు మహర్ధశ
- గుండ్లపల్లి క్రాస్ రోడ్డులో వెలుగులు



**నేటి సాక్షి, గన్నేరువరం, ( బుర్ర అంజయ్య గౌడ్) :** గన్నేరువరం మండలం లోని గుండ్లపల్లి క్రాస్ రోడ్డులో సుడా నిధుల 35.లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన వీధి దీపాలను సుడా చైర్మన్ తో కలిసి మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ బుధవారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ సుడా పరిధిలోని గ్రామాలకు మహర్ధశ పట్టనున్నదన్నారు. సుడా నిదులతో మానకొండూర్ నియోజకవర్గానికి చెందిన పలు గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. అడిగిన వెంటనే పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తున్నారంటూ సుడా చైర్మన్ ను ఆయన కొనియాడారు. శాతవాహన పట్టణాభివృద్ధి సంస్థ (సుడా) చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ సుడా పరిధిలోని గ్రామాలకు అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. ఇప్పటికే పలు అభివృద్ధి పనులు నిధులు కేటాయించామని, ఇక ముందుకు నిధులు మంజూరు చేసి అభివృద్ధికి పాటుపడతామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గన్నేరువరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, పార్టీ నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, వంగల సత్తిరెడ్డి, ముల్కల మల్లేశం, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, మోరపల్లి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.